ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,SRIKAKULAM
4-7-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 154, పేజీలు : 12 వెల : 6.50

అజిత్ వర్గం ఎన్సీపి అధ్యక్షుడుగా సునీల్ తత్కారే 5లో

పెళ్లికాని వారికి పింఛన్: హార్యానాలో కొత్తపథకం

# సత్వరమే అత్యవసర చికిత్సలు

### కొత్త '108' వాహనాలను ప్రారంభించిన సిఎం జగన్
### గ్రామీణ వైద్యసేవలు మరింత విస్తృతం
### ఆరోగ్యశ్రీ కింద చికిత్సలు పెంపు



సోమవారం అత్యవసర వైద్యసేవల నూతన 108 అంబులెన్స్‌లను ప్రారంభిస్తున్న సీఎం జగన్

**విజయవాడ,జులై3 ప్రభాతవార్తప్రతినిధి:**వైద్యఆరోగ్యరంగంలో ప్రభుత్వం తీసుకుని వచ్చిన సంస్కరణల ఫలితాలు ప్రజలకు అత్యంత దగ్గరగా వెళ్తున్నాయని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. కీలకంగా అత్యవసర సమయాల్లో ప్రాథమిక వైద్యసేవలు అందించడంతో పాటుగా ప్రమాదంలో ఉన్నవారిని 108 సర్వీసులు ఎంతో ఉపకరిస్తున్నాయన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల కోసం ఏర్పాటు చేసిన 108 సర్వీసులను తమ ప్రభుత్వం అత్యంత ఉపయుక్తంగా మార్చిందన్నారు. 108 అంబులెన్స్ మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక వైద్య పరికరాలున్న వాహనాలను అదనంగా వినియోగంలోకి తీసుకుని వచ్చింది. సీఎం వైఎస్ జగన్ కొత్తగా అదనంగా అందుబాటు లోకి వచ్చిన 108 అత్యావసర వైద్యసేవలందించే 146 వాహనాలను పరిశీలించారు. వైద్యపరికరాలు సౌకర్యాలు సరిగా ఉన్నది లేనిది పరిశీలించారు.అనంతరం ఆయన ఈ వాహనాలను తన కార్యాలయానికి సమీపం నుంచి సోమవారం జెండా ఊపి ప్రారంభించారు.సీఎం జగన్ కొత్తగా ప్రారంభించిన వాహనాల కోసం ప్రభుత్వం రూ.34.79 కోట్లు వ్యయం చేసింది.ఏపీలో 108 సేవల కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.188.56 కోట్లు వెచ్చిస్తుంది.2020లో ఏపీ ప్రభుత్వం రూ.96.50కోట్లుతో 412 అంబులెన్స్‌లు అందుబాటులోకి తీసుకుని వచ్చింది.అప్పటికి ఉన్న వారికి రిపేర్లు చేయించింది. తద్వారా వాటి సంఖ్య 748కి పెరిగింది.2022లో అక్టోబరులో గిరిజన ప్రాంతాల కోసం మరో 20 అంబులెన్స్‌లను ఏపీ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చింది. తద్వారా మొత్తం అంబులెన్స్‌ల సంఖ్య 768కి పెరిగింది. ఇప్పుడు కొత్తవాటితో కలిపి ఈ సంఖ్య 914కి చేరనుంది.ఫలితంగా రా ష్ట్రంలో ప్రతి 74,609 మందికి అంబులెన్స్ సేవలు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. నూతన అంబులెన్స్ సర్వీసులను ప్రారంభించిన అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ కొత్తగాఅందుబాటులోకి తీసుకుని వచ్చిన అంబులెన్స్ వలన గ్రామీణ వైద్యసేవలు విస్తృతమవుతాయన్నారు. రాష్ట్రంలో 10 అంబులెన్స్‌లతోపాటు 104 సంచార వైద్యశాలల సంఖ్యను విస్తృతం చేస్తున్నామన్నారు.నాడు,నేడు కార్యక్రమం కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బోధనాస్పత్రుల వరకు అభివృద్ధి చేపట్టామన్నారు.దాదాపు 13వేల గ్రామీణ/పట్టణ ప్రాంత క్లినిక్‌లు ≫2

# తాడిపత్రి సిఐ ఆత్మహత్య

### పోలీసు శాఖలో అలజడిరేపిన ఘటన
### తక్షణమే వచ్చిన ఎమ్మెల్యే, ఎస్పీ



సిఐ ఆనందరావు(ఫైల్)

**తాడిపత్రి,జులై3,ప్రభాతవార్త:** కానిస్టేబుల్ నుంచి ఎస్పైల వరకు అందరినీ ఏం మిస్టర్ అంటూ అభిమానంగా పిలిచే తాడిపత్రి పట్టణ సిఐ పిలుపు సోమవారం శాశ్వతంగా దూరమైంది. గత 10 నెలలుగా ఇక్కడ సీఐగా విధులు నిర్వహిస్తున్న ఆనందరావు ఆదివారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడటం జిల్లా పోలీసువర్గాల్లో అలజడి రేపింది. రాత్రి విధులు పూర్తి చేసుకొని ఇంటికి వచ్చిన ఆయన అర్ధరాత్రిపడక గదిలోకి వెళ్లి తలుపులు మూసుకొని పైకప్పు ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ సంఘటనకు ముందు ఆయన భార్యతో గొడవ ≫2

# పేదలకు తీరిన సొంతింటికల

### సకల సదుపాయాలతో టిడ్కో ఇళ్లు పంపిణీ
### రిజిస్ట్రేషన్ల ఖర్చు లబ్ధిదారులకు లేకుండా ప్రభుత్వానిదే భారం: మంత్రి ఆదిమూలపు సురేష్



సోమవారం యలమంచిలి మున్సిపాలిటీలో టిడ్కో గృహాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న మంత్రి సురేష్

**విశాఖపట్నం, జులై 3, ప్రభాతవార్త:** పట్టణ పేదలకు సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని మున్సిపల్‌శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. అనకాపల్లిజిల్లా యలమంచిలి మున్సిపాలిటీలో నిర్మించిన టిడ్కో వాణిజ్య సముదాయం ఇళ్లు ≫2

# అద్దంకి వాసి అమెరికాలో మృతి



పొట్టి రాజేష్ కుమార్ (ఫైల్)

**అద్దంకి, జులై3,ప్రభాతవార్త:** అద్దంకికి చెందిన పొట్టి రాజేష్ కుమార్ (42) ప్రమాదవ శాత్తు అమెరికాలో జరిగిన సంఘటనలో మృతిచెందారు. అందిన వివరాల ప్రకారం బాపట్లజిల్లా అద్దంకి పట్టణంలోని అభ్యుదయనగర్‌లో నివసించే పొట్టి రాజేష్ కుమార్ ఉద్యోగ రీత్యా సుమారు 10 నెలలు క్రితం కంపెనీ తరుపున అమెరికాలో ఉద్యోగంకొరకు కుటుంబంతో వెళ్ళారు. ఫ్లోరిడా రాష్ట్రంలో నివాసముంటున్నారు. అయితే రాజేష్ కుటుంబసభ్యు ≫2

# విజయవాడ, చెన్నై మధ్య కొత్త వందేభారత్



**విజయవాడ,జులై3,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో మరో వందేభారత్ ట్రైన్ అందుబాటులోకి రానుంది. విజయవాడ-చెన్నయిల మధ్య ఈ నెల 7నుంచి రాకపోకలు ఆరంభమవుతాయి. ప్రధాని నరేంద్ర మోడీ అదేరోజున ఈ ట్రైన్‌తో పాటువైదు వందేభారత్ రైళ్ళను వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారు. విజయవాడ డివిజన్ రైల్వే అధికారులు ఆ మేరకు సమాచారాన్ని మీడియాకు అం ≫2



E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: NORTH ANDHRA: VARUN: (SIRIPURAM) CALL: 8912599999, (GAJUWAKA) CALL: 8912599999, (MURALINAGAR) CALL: 8912599999, (SRIKAKULAM) CALL: 8912599999, (RAJAHMUNDRY) CALL: 9985444777. S.B. MOTORS: (RAJAHMUNDRY) CALL: 0883-2442410. SATTI BABU: (KAKINADA) CALL: 0883-2442410. JAYABHERI: (KRANTHI NAGAR) CALL: 7093915512, (VIZIANAGARAM) CALL: 8912505000. E-OUTLETS: VARUN: (PENDURTHY) CALL: 8912599999, (RAJAM) CALL: 8912599999. JAYABHERI: (NARSIPATNAM) CALL: 8912505000, (ANAKAPALLE) CALL: 8912505000, (MADHURWADA) CALL: 8912505000. SATTI BABU: (TUNI) CALL: 0883-2442410. S. B. MOTORS: (AMALAPURAM) CALL: 0883- 2442410.

*Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Images are for illustration purpose only. Colors shown may vary from actual body colors due to printing on paper. Terms and conditions apply. The black shade glass on the vehicle is due to lighting effect. Creative visualization. *As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989.



నూతన 108 అంబులెన్సులు

# సత్వరమే అత్యవసర చికిత్సలు

>> అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. ఈ విలేజ్/అర్బన్ క్లినిక్ ప్రతి ఇంటికి కూతవేటు దూరంలో ఉంటాయన్నారు. అవసరమైన అన్ని వైద్యపరీక్షలు జరుగుతాయన్నారు. 24గంటలు పాటు పనిచేసే ఈ క్లినిక్‌లో అత్యవసర మందులు అందుబాటులో ఉంటాయన్నారు. అత్యవసర సమయంల్లో సైతం ముందస్తు ప్రాథమిక వైద్యం లభించడమే కాకుండా ఇవి రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయన్నారు. సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు(పిహెచ్‌సి) వైద్యులు నిరంతరం వీటిని పర్యవేక్షిస్తారన్నారు. ఆరోగ్యశ్రీలో మరింత సులువుగా వైద్యసేవలు పొందడం గురించి ఎక్కడికక్కడ సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్సల సంఖ్యను గణనీయంగా పెంచామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో జీఎంపీ, డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలున్న మందులు ఇస్తున్నామన్నారు. భారీ మార్పులను ఆశించి, దానికి అనుగుణంగా లక్ష్యాలు పెట్టుకున్నామన్నారు. అందుకే విద్య, వైద్య సహా కీలకరంగాలను అత్యంత సీరియస్‌గా తీసుకుంటున్నామన్నారు. అనుభవం సమర్థత ఉన్న అధికారులకు ఆయా శాఖలను అప్పగించామన్నారు. ఒక ముఖ్యమంత్రిగా తాను లక్ష్యాలను నిర్దేశిస్తున్నానన్నారు. వీటిని సీరియస్‌గా తీసుకుని ఆ లక్ష్యాలను అందుకునేందుకు యుద్ధంలా అధికారులు పనిచేయాలన్నారు. శాఖాధిపతులు వారి కింద పనిచేస్తున్న సిబ్బంది లక్ష్యాలను సవాళ్లుగా స్వీకరించాలన్నారు. ఆశించిన మార్పుల సాధనకు లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులతో పాటు సిబ్బంది సీరియస్‌గా పనిచేయాలన్నారు. ఆస్పత్రుల్లో నాడు, నేడు కార్యక్రమం కింద మనం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి కావాలన్నారు. రూ. 16000కోట్లుతో చేపట్టిన ఈ పనులన్నీ వేగవంతంగా ముందుకు సాగాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 16 వైద్యకళాశాలలకూను 8 కళాశాలలకు భూసేకరణ పూర్తయిందని అధికారులు సీఎం జగన్‌కు ఈ సమావేశంలో వివరించారు. ఆరు చోట్ల వైద్యకళాశాలల నిర్మాణం జోరుగా జరుగుతున్నట్లు అధికారుల సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్మోహనరెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో విలేజ్ క్లినిక్కులన్నీ నిర్మాణం పూర్తి చేసుకుని అందుబాటులోకి రావాలన్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్కుల వైపు చూడగానే ఇది ఆస్పత్రి అనే భావన కలగాలన్నారు. ఈ క్లినిక్కులకు అవసరమైన నిధులన్నింటిని వెంటనే విడుదల చేయాలన్నారు. గతంలో ప్రభుత్వాస్పత్రుల్లో మందులు తీసుకోవాలంటే భయంగా ఉండేదని సీఎం జగన్ అన్నారు. అవి నాసిరకంగా ఉండేవన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీకార్డులను క్యూఆర్ కోడ్‌తో అందిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. అందులో ఆ వ్యక్తికి సంబంధించిన అన్ని రిపోర్టులు ఉంటాయన్నారు. కావాల్సి ఆస్పత్రులు వారి రిపోర్టులను ప్రత్యేకంగా తీసుకోవాల్సిన పనిలేదన్నారు. రాష్ట్రంలో 1.42కోట్ల కుటుంబాలకు ఈ కార్డులు ఇస్తున్నామన్నారు. నాడు, నేడు పరిధిలో ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులను నడపాలన్నారు. దేశ చరిత్రలోనే ఒక విప్లవాత్మకమైన పథకంగా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చామని ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. జాతీయ స్థాయిలోనే ఎంతో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ మంచి ఫలితాలను ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖా మంత్రి విడదల రజని, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి కెవి ఉషాచరణ్, రహదారుల, భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రామలింగేశ్వరరావు(రాజా), ఎంపీ నందిగాం, సురేష్, వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఠా తిరుమల కృష్ణబాబు పలువురు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచమంతటికి ఆదర్శనీయం

## డల్లాస్‌లో జరుగుతున్న 'నాటా' తెలుగు మహాసభల సందర్భంగా సీఎం జగన్ సందేశం

### ప్రవాసాంధ్రులు రాష్ట్రాభివృద్ధికి సహకరించాలి

విజయవాడ, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచమంతటికి ఆదర్శనీయమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అమెరికాలోని డల్లాస్‌లో జరుగుతున్న 'నాటా' తెలుగు మహాసభలను ఉద్దేశించి సీఎం జగన్ కీలక సందేశాన్ని పంపించారు. ఈ సందేశాన్ని మహాసభల్లో అక్కడి తెలుగు ప్రజలకు వేదికపై ప్రదర్శించారు. వేరే దేశంలో ఉన్నా మిమ్మల్ని చూసి గర్వపడుతున్నాను. ఇంత మంది తెలుగువారు, గొప్పదైన సంస్కృతి, సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ చక్కటి ఐక్యమత్యాన్ని చాటటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మిమ్మల్ని అందరికి తలుచుకుంటేనే ఎంతో గర్వంగా ఉందన్నారు. అక్కడ పెద్ద, పెద్ద కంపెనీల్లో సీఈవోలుగా ఐటీ నిపుణులుగా, నాసా వంటి సంస్థల్లో కూడా సైంటిస్టులుగాను, అనేక విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లుగా, అమెరికా ప్రభుత్వంలో ఉద్యోగులుగా, వ్యాపారవేత్తలుగా, మంచి డాక్టర్లుగా రాణిస్తున్న తీరుకు మిమ్మల్ని చూసి మేమంతా ఇక్కడ గర్వపడుతున్నాం. మీలో అనేక మంది మూలాలు, మన గ్రామాల్లోనే కాకుండా మన మట్టిలో ఉన్నాయన్నారు. మీలో అనేకమంది పేద, మధ్యతరగతి కుటుంబాల్లో నుండి వచ్చినా, అక్కడి వెళ్లి ఇలా రాణించడానికి, మీ కలోరకృతని కమిటిమెంట్, ఫోకస్ ఈ రెండు మిమ్మల్ని ఆ గద్ద మీద నిలబెట్టాయి. నిజంగా మిమ్మల్ని చూసినపుడు స్ఫూర్తి మాలో ప్రతి ఒక్కరికి వస్తుందన్నారు. ఆటువంటి కమిట్‌మెంట్, ఫోకస్ మన రాష్ట్రంలోని మన పిల్లల్లో ఎంతగానో ఉండటం నేను నా కలగా చూసాను. ఆకాశమే హద్దుగా ఆకాశాన్ని దాటి వెళ్లాన్న కోరికతో ఉన్నవారు ఎదగాలంటే, అందుకు వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించాలన్న తపనతో ఈ నాలుగు సంవత్సరాలు కాలంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు తరువాత అనుహ్యంగా మన రాష్ట్రానికి రూ. 13లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయన్నారు. అమెరికాలోను మన తెలుగువారు సాధిస్తున్న ప్రగతి ప్రశంసనీయమన్నారు. రాష్ట్రానికి మీ సహకారాన్ని అందించాలన్నారు.

# ప్రక్షాళన ఊసేలేని కేబినెట్ భేటీ

## నాలుగు గంటలపైగా సమావేశం, కీలకమంత్రిత్వశాఖల ప్రగతినివేదికలు

న్యూఢిల్లీ, జూలై 3: కేంద్రకేబినెట్‌లో ప్రక్షాళన ఉంటుందని, నేతలను కొందరిని ఢిల్లీకి రావాలని పిలుపులు పంపించడం అప్పై ప్రధానిమోదీ అధ్యక్షతన జరిగిన పూర్తిస్థాయి కేబినెట్ సమావేశం అత్యంత ఉత్కంఠను రేకెత్తిస్తూ కొనసాగినప్పటికీ మంత్రివర్గ ప్రక్షాళన అంశం ఎంతమాత్రం ప్రస్తావనకు రాలేదు. సరికదా సమావేశం వివరాలు కూడా బయటకు పొక్కలేదు. రాజధానిలోని ప్రగతిమైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్‌సెంటర్‌లో ఈ సమావేశం జరిగింది. సుమారు నాలుగు గంటలపాటు జరిగిన ఈ సమావేశంలో వివిధకీలక శాఖల మంత్రులు తమతమ శాఖలవారిగా ప్రగతినివేదికలను వినిపించారు. విభిన్నమైన పాలసీలకు సంబంధించిన అంశాలపై మంత్రులనుంచి అభిప్రాయాలను సేకరించినట్లు తెలుస్తోంది. అలాగే సెప్టెంబరులో జరిగే జి20 సమావేశాలను విజయవంతంచేయడం, ఈనెల 20వ తేదీనుంచి ప్రారంభం అవుతున్న పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో ప్రవేశపెడుతున్న బిల్లులు, వాటిపై మంత్రులు తీసుకోవాల్సిన కార్యాచరణ వంటివి చర్చించారని తెలుస్తోంది. సమావేశం తర్వాత ఫలవంతమైన అర్థవంతమైన చర్చాసమావేశంజరిగిందని ప్రధానిమోదీ సమావేశ ఫోటోలతోపాటు ట్వీట్‌చేసారు. గడచిన వారం రోజులుగా కేంద్ర కేబినెట్‌లో పూర్తిస్థాయి ప్రక్షాళన ఉంటుందని, మహారాష్ట్ర తిరుగుబాటుతో డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్, ఎన్సీపీనుంచి వచ్చిన సీనియర్‌నాయకుడు మాజీ మంత్రి ప్రఫుల్‌పటేల్‌లకు కేంద్రమంత్రిపదవులు ఉంటాయని అందరూ పెద్ద ఎత్తున అంచనాలువేసారు. అలాగే ఎన్సీపీలో శరద్‌పవార్ వర్గానికి అత్యంత విధేయుడుగా ఉన్న సునీల్ తత్కారేకుకూడా కేంద్రంలో బెర్త్ లభిస్తుందని భారీ ఎత్తున అంచనాలువేసారు. కానీ ప్రధానిమోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమగ్ర సమావేశంలో ఈ అంశాలేమీ ప్రస్తావనకు వచ్చింది లేనిదీ కూడా తెలియదు. మరోపక్క పార్టీ సీనియర్ నేతలనుసైతం ఢిల్లీకి రావాలని పిలుపు ఇవ్వడంతో పార్టీపరంగా కూడా కొన్ని రాష్ట్రాల్లో మర్పులుచేర్పులు ఉంటాయని భావించారు. సోమవారం అర్థరాత్రివరకూ ఎలాంటిసమాచారం బయటకు రాకుండా బిజెపి హైకమాండ్ జాగ్రత్తలు తీసుకున్నట్లు సమాచారం.



సోమవారం బెంగళూరు విమానాశ్రయంలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలుకుతున్న కర్ణాటక సిఎం సిద్దరామయ్య

# అద్దంకి వాసి అమెరికాలో మృతి

>> లతో కలిసి జాక్సన్ విట్లర్ బీచ్‌కి వెళ్ళారు. బీచ్ లో తను ఇరువురు పిల్లలు ఆడుకుంటూ శ్రీరామ్, సాత్విక్‌లు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయే పరిస్థితిని గమనించిన రాజేష్, బీచ్ సిబ్బంది పాపను కాపాడారు. కుమారుడుని కాపాడేందుకు రాజేష్ తీవ్రంగా ప్రయత్నించి కుమారుడుని కాపాడి తాను నీటిలో మునిగి పోయారు. ఈ ప్రమాదంలో రాజేష్ మృతి చెందారు. కుమారుడుకు మాత్రం వైద్యసేవలు అందటంతో ఆయన ప్రమాదం నుండి బయట పడ్డారు. ఈ సమాచారం తెలియడంతో అద్దంకిలో నివాసముంటున్న వారి కుటుంబ సభ్యులు, బంధువులు, తీవ్రదుఃఖ సాగరంలో మునిగి పోయారు. అద్దంకి శాసనసభ్యులు ఈ సమాచారాన్ని తెలుసుకుని వారి కుటుంబసభ్యులను పరామర్శించి రాజేష్ మృత దేహానికి స్వదేశానికి తీసుకోచ్చేందుకు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడుతో మాట్లాడగా ఆయన కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖమంత్రి జయశంకర్‌కు లేఖ రాయడం, ఫోన్‌లో సంప్రదించడం జరిగిందని గొట్టిపాటి రవికుమార్ కుటుంబ సభ్యులకు తెలియజేసారు. అభ్యుదయ నగర్‌లో నివాసముంటున్న కుటుంబసభ్యులను సోమవారం అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ స్వయంగా వారి గృహానికి వెళ్లి పరామర్శించారు. మృత దేహాన్ని త్వరితగతిన స్వదేశానికి తెప్పించేందుకు తానా ప్రతినిధులతో కూడా మాట్లాడినట్లు గొట్టిపాటి రవికుమార్ కుటుంబసభ్యులకు వివరించారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యే వెంట తెలగుదేశం నాయకులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, మాగులూరి గోపి, అత్తులూరి రమేష్, చుండూరి మురళీ సుధాకర్, చిన్ని హనుమా, భోజనపల్లి సత్యనారాయణ తదితరులు వున్నారు.

# పేదలకు తీరిన సొంతింటికల

>> పంపిణీ కార్యక్రమాన్ని వేలాదిమంది లబ్ధిదారులు పార్టీ కార్యకర్తలు డ్వాక్రా మహిళలు సమక్షంలో అట్టహాసంగా నిర్వహించారు. మంత్రి సురేష్‌తో పాటు ఏపీ టిడ్కో ఛైర్మన్ ప్రసన్నకుమార్, స్థానిక ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు. ఛైర్ పర్సన్ రమాకుమారి తదితర నేతల సమక్షంలో మంత్రి టిడ్కోకి ఇళ్ల సముదాయం వద్ద నీటి శుద్ధి ప్లాంటును ప్రారంభించారు. అనంతరం గంటన్నర పోటు వర్షం అంతరాయం కలిగించడంతో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు తరలించారు. క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు తాళాలను అప్పగించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజలకు సొంత ఇల్లు ఉండాలని ముఖ్యమంత్రి మహోన్నత ఆశయంతో ముందడుగు వేసి ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చారన్నారు. అన్ని మౌలిక వసతులతో సకల సదుపాయాలను కల్పించి టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. విప్లవాత్మకమైన మార్పుతో టిడ్కో ఇళ్ళను ఆధునికరించి లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. పేదలైన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్‌ల భారం కూడా పడకూడదని సదుద్దేశంతో ప్రభుత్వమే రిజిస్ట్రేషన్‌లో ఖర్చు పెట్టుకుని లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వం అర్హులైన వారందరికీ పంపిణీ చేస్తున్న ఇళ్ల పంపిణీలో ప్రతిపక్షం ఓర్వలేక విమర్శలు చేస్తున్నారన్నారు. ప్రజా రంజక పాలనతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి పాలనా తీరును కొనియాడారు. అనంతరం టిడ్కో ఛైర్మన్ ప్రసన్న కుమార్. ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు గురించి కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి. గవర కార్పొరేషన్ ఛైర్మన్, అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్. ఛైర్ పర్సన్‌రమాకుమారి. జగన్నాథం, డిసిసిబి మాజీ ఛైర్మన్ సుకుమార వర్మ తదితరులంతా పాల్గొన్నారు.

# కొత్త వందేభారత్

>> దించారు. ఇప్పటికే వందేభారత్ ట్రైన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లు సంబంధిత అధికారులు నిమగ్నమయ్యారు. అయితే ఈ రైలు పూర్తిస్థాయి రాకపోకలు ఈ నెల 8వ తేదీ నుంచి జరుగు తాయని అధికారులు తెలిపారు. ప్రాథమిక సమా చారాన్ని అనుసరించి విజయవాడ నుంచి గూడురు, కాట్పాడి మీదుగా చెన్నయి వెళ్ళి, తిరిగి అదే మార్గంలో వస్తుంది. అయితే ఈ ట్రైన్ రేణిగుం టపై ఆగుతుందా? లేదా అనే అంశంపై స్పష్టత రావాల్సి వుంది. విజయవాడ-తిరుపతి మధ్య రాక పోకలు సాగించే రద్దీని దృష్టిలో ఉంచుకుని వందేభారత్‌ను రేణిగుంట మీదు నడపాలని రైల్వే శాఖ ఉన్నతాధికారులకు ప్రయాణికులు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. విజయవాడ నుంచి చెన్నయి నగరాల మధ్య ఏయే స్టేషన్లలో స్టాపేజీ ఉంటుంది. రాకపోకల షెడ్యూల్, టిక్కె ట్ ధరలు తదితరాలు ఒకటి, రెండు రోజుల్లో రైల్వే అధికారులు ప్రకటించనున్నారు.

# తాడిపత్రి సిఐ ఆత్మహత్య

>> పడినట్లు కూడా వాదనలు వినిపిస్తున్నాయి. ఆయన ఉరివేసుకున్న విషయం తెలిసిన కుటుంబ సభ్యులు మృతదేహాన్ని కిందికి దించి తెల్లవారు జామున 3 గంటలకు పోలీసులకు సమాచారమందించారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ గంగయ్య హుటాహుటిన సీఐ ఇంటికి చేరుకొని సంఘటన జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగితెలుసుకున్నారు. సమాచారమందుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు, వైకాపా రాష్ట్రకార్యదర్శి రమేష్‌రెడ్డి తదితరులు సీఐ మృతదేహాన్ని సందర్శించి, వివాదరహితుడిగా పేరొందిన మంచి అధికారిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐ మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం పోలీసులు ఆసుపత్రికి తరలించారు.

**విషాదం నింపిన సీఐ ఆత్మహత్య:** చిత్తూరు జిల్లాకు చెందిన సీఐ ఆనందరావు 1996 బ్యాచ్‌కు చెందిన ఎస్సైగా పోలీసు శాఖలో ప్రవేశించారు. ఎస్సీ సామాజికవర్గానికి చెందిన ఆయన తిరుపతి, పులివెందుల, వేముల ఎస్సైగా, రైల్వే కోడూరు సీఐగా విధులు నిర్వహించి మంచిపేరు తెచ్చుకున్నారు. 10 నెలల కిందట తాడిపత్రి పట్టణ సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయన నంద్యాల రోడ్డులో నివాసం ఉంటున్నారు. కడప జిల్లాకు చెందిన ఏఆర్ ఎస్సై కూతురును ఆయన వివాహం చేసుకున్నారు. సీఐకి ఇద్దరు కూతుర్లు కాగా ఒకరు ఏవియేషన్, మరొకరు బీటెక్ విద్యను అభ్యసిస్తున్నారు. తమ తండ్రి బలవన్మరణానికి పని ఒత్తిడే కారణమని, గత మూడు నెలలుగా తాడిపత్రిలో విధులు నిర్వహించడం చాలా కష్టంగా ఉందని చెప్పేవారని పెద్దకూతురు భవ్య మీడియాతో పేర్కొనడం గమనార్హం.

**ఒత్తిళ్లు అవాస్తవం: ఎస్పీ శ్రీనివాసరావు:** తాడిపత్రి పట్టణ సీఐ ఆనందరావు మృతికి రాజకీయ, పనిఒత్తిళ్లు ఉన్నాయనడం అవాస్తవమని, కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలే కారణమని తమ ప్రాథమిక విచారణలో తేలినట్లు ఎస్పీ శ్రీనివాసరావు మీడియాతో తెలిపారు. శవపరీక్ష అనంతరం ఆసుపత్రి ఆవరణంలోనే ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు, పోలీసు అధికారులు మృతదేహం వద్ద గౌరవ వందనం సమర్పించి, పోలీసు లాంఛనాలతో ఘనంగా నివాళులు అర్పించారు. పూర్వ సీఐ, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ హాజరై మాట్లాడుతూ పోలీసు శిక్షణ సమయంలో తాము ఒకే బ్యాచ్‌గా ఉన్నామని, సీఐ ఆనందరావు మృతి పోలీసు వ్యవస్థను తీవ్రంగా కలచివేసిందని ప్రగాఢ సంతాపం ప్రకటించారు. సీఐ తండ్రి కొడుకు మృతదేహంపై పడి 'నీవు నాకు వేయాల్సిన దండ.. నేను నీకు వేయాల్సిన పరిస్థితి దాపురించిందని'కన్నీటి పర్యంతమయ్యారు.

**:రాజకీయ రంగు పులుముకున్న సిఐ ఆత్మహత్య:** పని ఒత్తిడి తాళలేక సీఐ ఆనందరావు ఆత్మహత్య చేసుకున్నాడనే వాదనలు వినపడిన నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష నాయకుల విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ విషయం పూర్తిగా రాజకీయ రంగు పులుముకుంది. సీఐ ఆత్మహత్య విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకొని మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ఒత్తిళ్లకు నేనే చావాల్సిందని, పాపం సీఐ ఆనందరావు బలయ్యాడని, తాడిపత్రిలో పోలీసులకు రాజకీయ ఒత్తిళ్ల ఎక్కువయ్యాయని విమర్శించారు. నేను చెప్పింది తప్పుకాదని, వైకాపా నాయకుడు ఫయాజ్‌బాషా ఒక కేసు విషయంలో డీఎస్పీ ఆఫీసుకు రెండు సార్లు వెళ్లి సీఐ, ఎస్సైలను పిలిపించుకుంది వాస్తవం కాదా అని ఆయన ఆరోపించారు.

**శవరాజకీయాలు మానుకోవాలి: ఎమ్మెల్యే పెద్దారెడ్డి:** తాడిపత్రి పట్టణ సీఐ ఆనందరావు మృతి చాలా బాధాకరమని, ఆయన మృతికి రాజకీయ ఒత్తిళ్లే కారణమని ఆరోపిస్తున్న మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఏదో ఒకటి మాట్లాడి ప్రజలను మభ్యపెట్టడమే జేసీ దినచర్య అని, సీఐ మృతిపై తాము కూడా విచారణ కోరుతున్నామన్నారు. మీలాగా అధికారులను బెదిరించే సంస్కృతి నాది కాదని, రాజకీయ మనుగడ కోసం ఇతరుల మృతిని అడ్డం పెట్టుకొని రాజకీయం చేయొద్దని ఎమ్మెల్యే హితవు పలికారు.



సిఐ ఆనందరావు మృతికి నివాళులర్పిస్తున్న పోలీసు అధికారులు

## వారం - వర్జ్యం

**4-7-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆరుద్ర
పాడ్యమి మ.03-16; పూర్వాషాఢ ఉ.10-17
వర్జ్యం సా.05-47 ల 07-17
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. శ్రమ అధికం.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలు. ప్రశాంతత కరువవుతుంది.

**మిథునం:** సామాన్య ధన లాభం. వృథా ప్రయాణాలు చేస్తారు.

**కర్కాటకం:** ఉద్యోగులకు బాగుంటుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**సింహం:** క్రయ-విక్రయాలు లాభదాయకం. వివాదాలకు దూరంగా వుంటే మంచిది.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. సామాన్య ధన లాభం.

**తుల:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. శుభ వార్తలు వింటారు. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వృత్తి వ్యాపారులకు యథాతథం.

**ధనుస్సు:** వాహన యోగం. కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతారు.

**మకరం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. వ్యాపారులకు లాభం.

**కుంభం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు ఆశాజనకం.

**మీనం:** ఖర్చులు అధికం. రుణాలు తీరుస్తారు. కుటుంబ సౌఖ్యం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్


SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:03/07/23

DAY - SINGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 279979
2nd Prize Rs.7000/- 76674
3rd Prize Rs.3500/-
04440 18476 26455 42247 48005
60322 60378 80298 86414 87789
4th Prize Rs.200/-
0250 0806 3822 5047 5077 5976 8201
8571 9277 9931
5th Prize Rs.100/-
0730 1012 1579 3794 4572 5102 6004
6098 8809 9660
6th Prize Rs.50/-
0029 1618 4176 5629 6478 7832 9008
0092 1640 4340 5635 6849 7995 9018
0267 1877 4350 5695 6998 8054 9236
0558 2170 4441 5740 7021 8065 9411
0617 2184 4583 5771 7244 8093 9716
0640 2389 4611 5849 7366 8149 9769
0728 2502 4801 5888 7374 8506 9774
0786 2637 4819 5921 7377 8612 9862
0842 2702 4911 5964 7380 8644 9924
0862 3280 5045 6000 7494 8652 9972
0896 3419 5065 6117 7552 8732
0902 3770 5308 6121 7668 8753
1152 3788 5374 6126 7683 8781
1484 3877 5467 6130 7715 8861
1535 4095 5623 6391 7780 8896

DAY - KUIL SERIES Dr No:194
1st Prize Rs.100000/- 652539
2nd Prize Rs.7000/- 13827
3rd Prize Rs.3500/-
11126 14625 35973 45106 46540
67285 77660 84906 85347 91170
4th Prize Rs.200/-
1120 1185 2326 2489 5300 6650 7956
8111 8452 8924
5th Prize Rs.100/-
0785 2050 3065 6229 6238 6368 7588
7857 9260 9836
6th Prize Rs.50/-
0106 1663 3142 4684 5936 7390 9027
0151 1750 3220 4723 5965 7463 9121
0153 1870 3254 4865 5970 7577 9170
0171 2081 3407 4909 6008 7718 9316
0201 2264 3454 5008 6131 7734 9507
0216 2275 3509 5097 6395 7772 9691
0422 2282 3512 5212 6403 8113 9698
0451 2303 3520 5217 6666 8257 9714
0647 2316 3567 5277 6680 8326 9776
0697 2430 3767 5312 6708 8346 9801
0854 2529 3793 5516 6833 8351
1174 2648 3803 5543 6855 8371
1373 2797 3960 5625 6862 8408
1377 2962 4089 5642 6880 8641
1410 3044 4176 5770 7263 8850

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:03/07/23

DAY - ROSA SERIES Dr No:194
1st Prize Rs.100000/- 879285
2nd Prize Rs.7000/- 25313
3rd Prize Rs.3500/-
05806 11976 23512 33417 35961
49353 56895 76646 82348 89930
4th Prize Rs.200/-
1036 1980 2792 3025 3162 5508 8786
8832 8887 9771
5th Prize Rs.100/-
0329 0459 2627 2767 4063 7484 7634
7713 8542 8587
6th Prize Rs.50/-
0087 1779 2922 4897 6266 7137 9026
0370 1908 2969 5050 6284 7343 9035
0487 1993 3034 5524 6329 7365 9139
0563 2014 3043 5660 6386 7371 9268
0575 2105 3215 5668 6428 7563 9316
0920 2106 3340 5733 6444 7570 9381
0974 2190 3352 5754 6454 8023 9510
1114 2209 3537 5830 6457 8074 9671
1141 2227 3701 6014 6484 8190 9843
1201 2230 3842 6015 6505 8209 9945
1207 2278 3892 6078 6520 8465
1239 2369 4268 6085 6769 8594
1292 2503 4298 6104 6783 8723
1658 2684 4468 6165 6968 8768
1707 2787 4672 6190 7087 8942

DAY - DEAR SERIES Dr No:194
1st Prize Rs.100000/- 669634
2nd Prize Rs.7000/- 75723
3rd Prize Rs.3500/-
09916 19631 28115 52246 62159
67019 70023 80149 87613 96456
4th Prize Rs.200/-
0247 0723 2952 3496 3757 5366 6016
7529 9227 9341
5th Prize Rs.100/-
0253 0684 1311 3389 4140 4170 4681
5246 7867 9056
6th Prize Rs.50/-
0060 1874 3399 5136 6183 7863 9456
0080 2012 3432 5221 6186 8158 9513
0189 2100 3471 5237 6252 8196 9569
0205 2163 3666 5268 6262 8330 9761
0209 2196 3774 5287 6407 8396 9772
0250 2484 3777 5349 6561 8543 9773
0574 2492 4410 5360 6589 8624 9802
0583 2543 4493 5423 6677 8666 9865
0790 2621 4524 5459 6937 8668 9931
0833 2739 4637 5487 6987 9028 9938
1160 2763 4710 5696 7381 9179
1185 2843 4719 5822 7444 9239
1262 2999 4862 5927 7546 9288
1283 3085 4957 6132 7665 9294
1580 3372 5095 6152 7745 9362

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:03/07/23

DAY - THANGAM SERIES Dr No:194
1st Prize Rs.100000/- 486646
2nd Prize Rs.7000/- 24786
3rd Prize Rs.3500/-
03259 14753 19990 25369 49874
59123 71188 82448 84759 89929
4th Prize Rs.200/-
1749 3392 3429 3786 3842 7368 7558
7931 8964 9352
5th Prize Rs.100/-
0197 2129 2799 3257 3323 6172 7812
8032 8531 9956
6th Prize Rs.50/-
0032 1652 2704 4641 6188 8007 9191
0082 1709 2735 4727 6268 8017 9284
0115 1725 2778 4919 6554 8110 9340
0258 1781 2780 5131 6701 8129 9441
0360 1949 2883 5240 6880 8134 9656
0398 2029 3083 5293 7075 8179 9660
0427 2076 3526 5394 7091 8220 9713
0506 2173 3895 5437 7168 8267 9737
0628 2279 3988 5464 7212 8362 9764
0693 2292 4010 5556 7288 8433 9835
0738 2437 4124 5747 7438 8636
1039 2438 4357 5845 7614 8711
1051 2484 4369 6020 7848 8716
1238 2615 4615 6087 7895 8902
1408 2618 4617 6117 7905 9116

DAY - VAIRAM SERIES Dr No:53
1st Prize Rs.50000/- 373562
2nd Prize Rs.7000/- 19362
3rd Prize Rs.3500/-
13205 17662 18469 37064 45965
48033 52936 76246 93110 96852
4th Prize Rs.200/-
0834 1869 1954 2363 3058 5504 5831
7056 7103 9615
5th Prize Rs.100/-
0330 2360 4257 4630 5121 5522 5672
6279 7097 8097
6th Prize Rs.50/-
0253 1957 2867 5056 6481 7388 9431
0401 1964 2968 5106 6496 7421 9485
0457 1992 3009 5157 6501 7474 9665
0803 1998 3337 5168 6555 7558 9714
0821 2021 3648 5320 6573 7621 9727
0842 2034 3677 5459 6719 7708 9734
0892 2122 3702 5912 6728 8265 9844
0981 2138 3956 5913 6892 8355 9942
1186 2160 4028 5935 6962 8389 9960
1238 2207 4224 5982 6983 8861 9968
1245 2257 4302 5991 7021 8876
1289 2300 4663 6033 7076 8906
1295 2465 4719 6058 7137 9006
1357 2528 4786 6197 7207 9167
1492 2546 4962 6446 7304 9322

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:03/07/23

DAY - NALLANERAM SERIES Dr No:194
1st Prize Rs.50000/- 229476
2nd Prize Rs.7000/- 12225
3rd Prize Rs.3500/-
09837 18863 20306 36648 39747
61310 65896 66925 72919 75473
4th Prize Rs.200/-
0313 2564 3601 4473 5772 6177 6929
7170 8466 9683
5th Prize Rs.100/-
2229 2293 2524 3194 3482 5792 6015
6838 9008 9977
6th Prize Rs.50/-
0110 2039 3049 4311 6103 7559 9120
0143 2128 3120 4771 6168 7808 9351
0217 2154 3138 4773 6508 7906 9478
0331 2167 3326 4975 6686 8056 9554
0799 2255 3357 5150 6765 8075 9607
0949 2267 3430 5277 6785 8085 9610
1015 2438 3481 5326 6790 8257 9684
1043 2602 3513 5341 6806 8280 9706
1119 2608 3618 5400 6827 8411 9943
1736 2621 3738 5453 6835 8424 9994
1778 2627 3775 5494 7016 8438
1842 2665 3856 5531 7028 8644
1854 2719 3926 5609 7051 8698
1887 2897 4061 5710 7124 8712
1957 3013 4189 5853 7251 8897

DAY - MANI SERIES Dr No:53
1st Prize Rs.50000/- 581707
2nd Prize Rs.7000/- 17038
3rd Prize Rs.3500/-
00613 02216 03486 06334 06736
39504 56740 57528 58763 72676
4th Prize Rs.200/-
0082 0276 0843 1182 2187 2779 3637
5709 6369 8805
5th Prize Rs.100/-
0149 2182 3448 3613 4745 5788 6153
6270 8293 9551
6th Prize Rs.50/-
0023 1212 2773 3542 5119 7302 9180
0217 1286 3032 3567 5131 7334 9228
0258 1393 3045 3597 5312 7695 9256
0340 1424 3224 3601 5475 7712 9295
0409 1582 3231 3863 5553 7886 9323
0537 1656 3247 4065 5847 8070 9486
0546 1747 3281 4073 5890 8231 9530
0553 1868 3288 4119 6028 8294 9574
0659 2060 3346 4376 6345 8329 9609
0823 2226 3348 4426 6436 8577 9725
0851 2367 3354 4618 6763 8623
0928 2530 3399 4714 6893 8721
0964 2571 3417 4761 6897 8874
1003 2740 3469 5040 7177 8935
1198 2743 3498 5051 7182 9103

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:03/07/23

DAY - KUMARAN SERIES Dr No:194
1st Prize Rs.50000/- 448207
2nd Prize Rs.7000/- 32781
3rd Prize Rs.3500/-
16293 24952 40533 48661 60858
62039 66122 82045 85168 94087
4th Prize Rs.200/-
2248 3364 3457 3590 4427 6121 7104
8466 8629 8652
5th Prize Rs.100/-
0377 0764 1380 2631 3061 3255 3409
4097 9059 9888
6th Prize Rs.50/-
0030 1958 2865 4220 5906 7047 8255
0092 1996 2894 4420 5916 7090 8432
0416 2071 2919 4543 5924 7127 8484
0526 2127 2989 4662 5934 7133 8685
0685 2141 3023 4972 5942 7270 8772
0717 2160 3118 5089 6189 7309 9015
0731 2181 3234 5237 6283 7402 9489
0739 2182 3338 5355 6433 7493 9577
0878 2321 3473 5679 6483 7508 9818
1040 2502 3495 5694 6542 7557 9909
1041 2518 3812 5718 6638 7672
1196 2577 3945 5733 6715 7706
1325 2615 3949 5785 6790 7935
1847 2824 3978 5849 6963 8094
1948 2859 4078 5852 7023 8216

DAY - VISHNU SERIES Dr No:194
1st Prize Rs.50000/- 246968
2nd Prize Rs.7000/- 35237
3rd Prize Rs.3500/-
04631 26719 31076 35795 39987
41341 51190 60958 71991 97813
4th Prize Rs.200/-
0778 1178 1638 2915 2999 4580 4999
5011 7402 8485
5th Prize Rs.100/-
0008 0042 0945 1551 1559 2358 5209
5926 6638 7906
6th Prize Rs.50/-
0182 1865 3200 4181 5487 7191 8653
0246 1893 3227 4218 5716 7659 8833
0372 1947 3249 4456 5725 7770 8983
0399 1985 3397 4460 5937 7844 9096
0439 2063 3420 4499 6026 8050 9117
0440 2208 3624 4635 6215 8054 9272
0550 2215 3759 4728 6317 8137 9309
0729 2265 3858 4908 6430 8222 9398
1330 2370 3866 4951 6466 8288 9694
1389 2488 3898 4992 6534 8293 9934
1641 2524 3951 5102 6562 8322
1649 2632 4072 5190 6877 8326
1707 2836 4114 5205 6895 8436
1806 2872 4118 5233 7025 8533
1837 2990 4126 5444 7042 8557

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:03/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:194
1st Prize Rs.50000/- 258913
2nd Prize Rs.7000/- 71814
3rd Prize Rs.3500/-
14220 25312 25940 36718 47150
58450 69725 71505 82733 93996
4th Prize Rs.200/-
0682 0997 1364 1715 2064 3228 3783
3846 4312 7258
5th Prize Rs.100/-
0384 0726 0755 0805 1251 2797 3499
7509 7707 8815
6th Prize Rs.50/-
0208 1773 3368 4322 5934 7898 9052
0264 2283 3389 4336 5945 8110 9268
0357 2384 3395 4387 6071 8189 9309
0374 2448 3618 4449 6093 8195 9480
0453 2469 3625 4485 6115 8291 9498
0498 2515 3638 4605 6128 8302 9667
0550 2582 3680 4758 6553 8305 9755
0569 2584 3689 5061 6592 8404 9877
0750 2592 3698 5138 6656 8479 9929
0904 2607 3754 5163 6753 8683 9938
0943 2719 3830 5375 6847 8715
1462 3037 3876 5507 7017 8732
1524 3215 3967 5568 7198 8818
1536 3255 4061 5644 7611 8922
1638 3297 4263 5761 7808 9016

DAY - LION SERIES Dr No:53
1st Prize Rs.50000/- 357316
2nd Prize Rs.7000/- 81697
3rd Prize Rs.3500/-
13262 13861 24779 35936 46394
57638 68395 79823 81197 92878
4th Prize Rs.200/-
0480 1054 2345 3846 5609 5612 7541
7975 8049 9624
5th Prize Rs.100/-
0098 0121 0969 4315 4379 5022 5880
7202 7854 8045
6th Prize Rs.50/-
0061 1477 2443 4170 5867 7402 8389
0339 1577 2741 4183 5912 7498 8670
0421 1696 2851 4286 6046 7545 8995
0525 1732 3126 4420 6158 7547 9163
0556 1832 3182 4519 6299 7585 9237
0672 1879 3346 4531 6376 7669 9276
1035 1914 3365 4621 6391 7787 9318
1285 1999 3521 4739 6888 7791 9396
1304 2034 3568 4812 6911 7997 9809
1341 2042 3594 4899 7066 8009 9941
1388 2227 3630 4935 7106 8080
1425 2252 3705 5153 7120 8185
1440 2324 3766 5338 7265 8195
1445 2340 3833 5702 7267 8282
1446 2394 4128 5753 7363 8379

# సహకార వ్యవస్థను మూసివేసేలా ప్రభుత్వ నిర్ణయాలు



## చిత్తూరు డెయిరీని 'అమూల్'కు కట్టబెట్టొద్దు

### ప్రజాసంపద పరులపాలు కాకుండా కాపాడండి

### సిఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డికి ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ

**అమరావతి, జులై3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో దశాబ్దాలకాలం నుంచి ఉన్న సహకార వ్యవస్థను మూసివేసేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయని రాష్ట్ర తెదేపా అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈమేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డికి అచ్చెన్నాయుడు లేఖ ద్వారా తెలియజేశారు.. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత సహకార డెయిరీలతోపాటు మూతబడిన చిత్తూరు డెయిరీని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన సిఎం జగన్ ఇపుడు మాట మార్చి రాష్ట్రంలోని సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సహకార డెయిరీలను బలహీనపర్చేలా గుజరాత్‌కు చెందిన అమూల్‌ను తీసుకువచాచరని, ఇపుడు చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ పేరుతో అమూల్‌కు కట్టబెడుతుండటం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాలతో పాడి రైతులకు ద్రోహం చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే మౌలిక వసతులు, ఇతర సహకార డెయిరీల ఆస్తులు కలిపి రూ.6వేలకోట్ల ప్రజా సంపదనను అమూల్‌కు ప్రభుత్వం దోచిపెడుతోందని అన్నారు. చిత్తూరు డెయిరీని సిఎం జగన్‌రెడ్డి తమ కమీషన్లు, కేసుల మాఫీ కోసం అమూల్‌కు ఏడాదికి రూ.కోటి లీజుపై 99 ఏళ్లకు అప్పగించారన్నారు. చిత్తూరు డెయి రీకి చెందిన రూ.650 కోట్ల ఆస్తులు సైతం కట్టబెట్టారన్నారు. చిత్తూరు నగరంలో కలెక్టరేట్ సమీపాన ప్రధానరహదారిపై ఉన్న 33ఎకరాల స్థలంతోపాటు వి,కోట, మదనపల్లి, పీలేరు, శ్రీకాళహస్తి,, పిచ్చాటూరులో చిల్లింగ్ సెంటర్లను కూడ అప్పజెప్పారన్నారు. జర్మనీ, జపాన్ వంటి విదేశాల నుంచి తెప్పించిన సామగ్రి విలువ సుమారు రూ.30 కోట్లు పైనే ఉంటుందన్నారు. ఈ సంపదంతా సిఎం జగన్‌రెడ్డి అమూల్‌కు అప్పనంగా ఇసనఉతన్నారని అన్నారు. చివరకు చిత్తూరు డెయిర్ వ్యవస్థాపకుడి విగ్రహం సైతం కూలగొట్టటం ప్రభుత్వ టెర్రరిజానికి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు. సహకారరంగ డెయిరీలను సమర్థంగా నడిపే సత్తా ఇక్కడి వారికి లేదా అని ప్రశ్నించారు.. స్థానికంగా ఉండే డెయిరీలను కాదని ఎక్కడ గుజరాత్‌కు చెందిన అమూల్‌ను తీసుకురావటంలో ఆంతర్యం ఏంటని అన్నారు. అమూల్ వల్ల ఇక్కడ ఉద్యోగాల కల్పన జరగదనే వాస్తవాన్ని ప్రభుత్వం గ్రహించాలన్నారు.. ఇక్కడి ఉద్యోగాలను, సంపదను పొరుగు ఉన్న అమూల్‌కు ధారాదత్తం చేస్తున్నారని అన్నారు. మన పొరుగున్న కర్ణాటక, తమిళానడు రాష్ట్రాలు అమూల్ మోసాన్ని గ్రహించి దూరం పెట్టాయన్నారు. సిఎం జగన్‌రెడ్డి గుజరాత్‌కు చెందిన అమూల్ డెయిరీకి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారని అన్నారు. అమూల్ వల్ల ప్రజలకు కలిగిన లాభాలేమిటో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. ఎన్నికలకు ముందు పాడిరైతులకు లీటర్ పాలకు రూ.4 బోనస్ ఇస్తామన్న హామీపై సిఎం మాటతపిన మడమతిప్పారన్నారు. బోనస్‌గా రైతులకు ఏడాదికి రూ.312 కోట్లు చొప్పున ఇప్పటి వరకు సుమారు రూ,1,250 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందని, ఈ నగదును రైతులకు ఎపుడు చెల్లిస్తారో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రజావిరుద్ధ చర్యలు మానుకుని అమూల్‌కు దాసోహమనటం మానుకోవాలని, చిత్తూరు డెయిరీని అమూల్‌కు ధారాదత్తం చేయకుండా ఇక్కడి సహకార డెయిరీలకు ప్రభుత్వం మద్దతుగా నిలవాలని అన్నారు.ఇక్కడి ప్రజాసంపద పరులపాలవకుండా కాపాడాలని విజ్ఞప్తి చేస్తూ సిఎస్‌కు లేఖ పంపారు.



## జీయంగార్ల చాతుర్మాస్యదీక్ష ఆరంభం

### పెదజీయర్‌కు మేల్‌ఛాట్‌వస్త్రం, చిన్నజీయర్‌కు నూలుఛాట్ వస్త్రం బహూకరణ

**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతిని:** తిరుమలలో సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నిత్యకైంకర్యాలు, సేవల్లో స్వయంగా పాల్గొని పర్యవేక్షించే జీయంగార్ల ఛాతుర్మాసదీక్ష సంకల్పం ఆరంభమైంది. సోమవారం ఉదయం తిరుమలలోని పెద్దజీయర్‌మఠంలో కలశస్థాపన,కలశపూజ, విశ్వక్సే నారాధన, మేదినిపూజ, మృత్స ంగ్రహణంశాస్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సేకరించిన పుట్టమన్నుకు ప్రత్యేక పూజలు నిర్వహించి చాతుర్మాస సంకల్పం స్వీకరించారు. ఆ తరువాత పెద్దజీయర్‌స్వామి తిరుమల బేడి ఆంజనేయస్వామి ఆలయం పక్కన ఉన్న పెద్ద జీయర్ మఠం వద్దనుండి చిన్నజీయర్‌స్వామి, శిష్యబృందంతో కలసి ఊరేగింపుగా వెంకన్నఆలయానికి చేరుకున్నారు. తిరుమల ఆలయ క్షేత్రసంప్రదాయాన్ని పాటిస్తూ స్వామివారిపుష్కరిణి,వరాహస్వామిని దర్శించుకున్నారు. అక్కడ నుండి మంగళ వాయిద్యాలతో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ఆశీ స్సులందుకున్నారు.గోవిందుని ఆలయమహాద్వారంవద్ద టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,పేష్కార్ శ్రీహరి, విజిఒ బాలిరెడ్డి, అర్చకులు సంప్రదాయంగా స్వాగతంపలికారు.జీయర్లలో పెద్దజీయర్‌కు మేల్‌ఛాట్‌వస్త్రాన్ని,చిన్నజీయర్ కునూలుఛాట్‌వస్త్రాన్నిబహుకరించారు. ఈ సంకల్పంతో చాతుర్మాసదీక్ష మొదలైంది.

## పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించిన సర్పంచ్‌లు

### ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**విజయవాడ,జులై3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సర్పంచులు తలపెట్టిన పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతలకు దారి తీసింది. ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కార్యాలయం ముట్టడికి రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. గ్రామ పంచాయతీలకు నిధులు వెంటనే విడుదల చేయాలని,కుంటుపడిన గ్రామాల అభివృద్ధి చర్యలు తీసుకోవాలని కోరింది. ఈ విషయంలో ప్రభుత్వ వైఖరి పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద రోడ్డుపై బైఠాయించి సర్పంచుల ఆందోళన దిగారు. వారిని అక్కడ నుంచి వెళ్ళి పోవాలని పోలీసులు వారిని హెచ్చరించారు.అందుకు వారు నిరాకరిం చారు.దాంతో పోలీసులు వారిని అదుపులకి తీసుకున్నారు.వారిలో కొందరిని పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసుల వైఖరిపై సర్పంచులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.హక్కుల కోసం ఉద్యమిస్తే అరెస్ట్ చేస్తారా?, రావాల్సిన బకాయిలు, నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు.20మంది సర్పం చులు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం స్పందిం చడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.నిధులు లేక గ్రామాల్లో రోడ్లు కుడా వేయలేని దుస్థితులు ఏర్పాడ్డాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాడుకున్న నిధులు పంచాయతీ ఖాతాలో వేయాలని గ్రామ సర్పంచిలు డిమాండ్ చేసారు.అరెస్ట్ చేసిన సర్పంచిలను వ్యక్తిగత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేసారు.

# టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట

### ప్రపంచాన్ని శాసించే శక్తి మహిళలకు ఉంది

### మహిళలతో ముఖాముఖిలో లోకేష్



మహిళలతో మాట్లాడుతున్న లోకేష్

**నెల్లూరు జులై 3, ప్రభాతవార్త-వైద్యం:** టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు పెద్దపీట వేస్తామని టీడీపీ మాజీమంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కేంద్రంలోని అనిల్ గార్డెన్స్‌లో మహాశక్తి పేరుతో మహిళలతో లోకేష్ ముఖాముఖి నిర్వ హించారు. ప్రపంచాన్ని శాసించగలిగే శక్తి మహిళలకు ఉందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్ సర్కార్‌లో మహిళలకు రక్షణ కరువైందని గంజాయి, మద్యం ఏరులై పారుతుండడంతో ఆకతాయిలకు అడ్డుఅదుపూ లేకుండాపోయిందని విమర్శించారు. మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన నిర్భయ చట్టాన్ని కాదని, దిశ చట్టంతో కేసులు నమోదు చేస్తుండడంతో దోషులు బెయిల్‌పై బయట తిరుగుతున్నారన్నారు. దిశ చట్టానికి చట్టబద్ధతలేదని ఆపేరుతో మహిళలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. మహిళల వైపు కన్నెత్తి చూడాలంటే భయపడేలా చట్టాలను అమలు చేస్తామన్నారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు గత సీఎం చంద్రబాబు డ్వాక్రా గ్రూపుని స్థాపించారని తాము అధికారంలోకి వస్తే మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తామన్నారు. మహిళల కోసం ప్రత్యేక యూనివర్శిటీ ఏర్పాటు చేసిన ఘనత టీడీపీదేనన్నారు. మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిచడంతోపాటు, విద్య కోసం ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు రూ.45వేలు అందిస్తామన్నారు. అదే విధంగా అంగన్వాడీ నుండి పీజీ వరకు మహిళలను గౌరవించేలా పిల్లల్లో చైతన్య పరిచేలా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. 18 ఏళ్ళ నుంచి 59ఏళ్ళ వరకు ఉన్న మహిళలకు నెలకు రూ.1500 వంతున ఏడాదికి ఐదేళ్ళ కాలంలో రూ.90 వేలు, ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాలను కల్పిస్తామన్నారు. గత ప్రభుత్వ హయాంలో 17 సంక్షేమ పథకాలను అమలు చేశామని, పసుపుకుంకుమ పేరుతో డ్వాక్రా మహిళలకు ఆర్థికసాయం చేసినట్లు తెలిపారు. డ్వాక్రా రుణమాఫీ, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్‌ను పెట్టింది చంద్రబాబునేనన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించాలంటే వణికిపోయేవారన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇంటిపన్ను, చెత్తపన్ను, విద్యుత్ పన్నులు భారీగా పెరిగాయని, నిత్యావరస ధరలు కూడా పెరగడంతో సామాన్యుడు బ్రతికే పరిస్థితి లేదన్నారు. గత ఎన్నికల్లో ఎంతమంది పిల్లలు ఉంటే అమ్మ ఒడి ఇస్తానని సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని, ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నేరాలు పెరిగిపోయాయని పాత బీహార్ అయిపోయిందని విమర్శించారు. ఈ సందర్భంగా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. పలువురు మహిళలు సంధించిన ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహిళలకు ఎలాంటి చట్టాలను తీసుకొస్తారని సుమ ప్రశ్నించగా నిర్భయ చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ కార్యకర్తలు తమకు కనీస వేతనం చెల్లించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు అడుగగా ఉద్యోగ భద్రతపై పెద్దలతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. దంత వైద్యాన్ని ఆరోగ్యశ్రీలో చేర్చాలని, ఫిజకల్ అన్ని పాఠశాలలో అమలు చేయాలని, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఫీజురీఎంబర్స్‌మెంట్ మంజూరు చేయాలని, వైసీపీ దుర్మార్గులను నుంచి రక్షణ కల్పించాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని పలువురు మహిళలు లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు. కావలికి చెందిన సునీత వైసీపీ నాయకులు తీసుకున్న అప్పు చెల్లించలేదని, చిల్లర దుకాణాన్ని ధ్వంసం చేయడంతోపాటు పోలీసులు తమకు న్యాయం చేయలేదని లోకేష్ తెలిపింది. స్పందించిన లోకేష్ టీడీపీ అధికారంలోకి రాగానే నిందితులపై చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

**మహాశక్తికి విశేష స్పందన:** అనిల్ గార్డెన్స్‌లో లోకేష్ యువగళం సందర్భంగా నిర్వహించిన మహాశక్తితో లోకేష్ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నెల్లూరు నగరం, రూరల్ నియోజకవర్గాల నుండి మహిళలు పెద్దఎత్తున హాజరైయ్యారు. లోకేష్‌తో సెల్ఫీలు దిగేందుకు మహిళలు పోటీపడ్డారు. ఈ కార్యక్రమాన్ని నూరిపర్వీన్ సమన్వయం చేశారు. కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి.అనిత, మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, ముప్పాళ్ళ విజేతరెడ్డి, పనబాక భూలక్ష్మి, తాళ్లపాక అనూరాధ, కప్పిర రేవతి భారీ ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## స్వచ్ఛతిరుమలకు ఆర్టీసి సహకారం

### కొండ బస్సుల్లో స్టీల్ చెత్తబుట్టలు



**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలను ప్రపంచంలోనే అత్యంత సుందర స్వచ్ఛతిరుమలగా ప్రకటించిన నేపధ్యంలో పర్యావరణ పరిరక్షణతోబాటు సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం కూడాఅమలుచేస్తున్నారు. ఇంకో సుందర తిరుమల శుద్ధతిరుమలలో భాగంగా ప్లాస్టిక్ రహిత ఆధ్యాత్మిక కేంద్రంగా తిరుమలను తీర్చిదిద్దేప్రక్రియలో స్వయంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా యంత్రాంగం కూడా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలిసారిగా మేనెల 13వతేదీ తిరుమల ఘాట్ రోడ్లు, నడకమార్గాల్లో పక్కన పడేసిన నిరుపయోగంగా పడివున్న ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు సంబంధిత వస్తువుల చెత్త సేకరించారు. కుళ్ళిన ,పేరుకుపోయిన ప్లాస్టిక్ సీసాలు నాన్ డీ గ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులు తదితర చెత్తను వేరుచేసి తరలించారు.రెండు ఘాట్‌రోడ్లు, రెండు నడకమార్గాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను శుభ్రం చేయడంతో స్వచ్ఛతిరుమలకు తొలిఅడుగుపడింది. ఇదే సమయంలో తిరుమలకు భక్తులు ఎవరూ ప్లాస్టిక్ ఉత్పత్తులను తీసుకురావద్దని ఇఒ ధర్మారెడ్డి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.ఇదే సమయంలో తిరుపతి పరిసరాల నుంచేగాక దేశం నలుమూలల నుంచి ఆర్టీసి బస్సుల్లో తిరుమలకు చేరుకునే ప్రయాణీకులు కొండకు నడిచే బస్సుల్లో ప్లాస్టిక్ సంచుల్లో తినుబండారాలు,ఇతరత్రా ఆహారపదార్థాలు స్వీకరించి బస్సుల్లో పడేస్తున్నారు. ఇవన్నీ కూడా ఘాట్‌రోడ్లలో ఎక్కడబడితే అక్కడ పడిపేరుకు పోతాయి. దీన్ని గుర్తించిన టిటిడి అధికారులు ఆర్టీసి బస్సుల్లోనూ చెత్త సేకరణ చేయాలని,స్వచ్ఛందంగా ప్రయాణీకులు చెత్తను సీట్లవద్ద, సీట్ల క్రింద ,ఘాట్‌రోడ్లపై పడేయకుండా బస్సుల్లోనే ప్రవేశ తలుపులకు లోపలభాగంలో స్టీల్‌చెత్తబుట్టలను ఏర్పాటు చేశారు. చెత్తాచెదారం, వినియోగించి పడేసిన ప్లాస్టిక్ కవర్లను కూడా ఈ చెత్తబుట్టల్లో వేసేలా డ్రైవర్,కండక్టర్ ప్రయాణీకులకు సూచిస్తు న్నారు.తిరుమల-తిరుపతి మధ్య ప్రతిరోజూ 400వరకు ఆర్టీసి బస్సులు, మరో 60వరకు విద్యుత్‌తో నడిచే బస్సులు తిరుగుతున్నాయి. వీటిల్లో ఇప్పటికే తిరు మల, తిరుపతి,అలిపిరి డిపో ఆర్టీసి బస్సుల్లో దాదాపు స్టీల్ చెత్తబుట్టలు ఏర్పాటు చేశారు. రోజువారీగా బుట్టల్లో చెత్తను తిరుపతిలో డంపింగ్ యార్డు వద్ద సేకరించుకునేలా చూస్తున్నారు. మొత్తంమీద ఆర్టీసి బస్సుల్లోనూ చెత్త,ప్లాస్టిక్ సంచుల సేకరణ మొదలవడంతో ఘాట్‌రోడ్లపై, తిరుమలకొండపై ఈ చెత్త క్రిందపడకుండా చూసే అవకాశం కలిగింది.



## కన్నులపండువగా గురుపౌర్ణమి గరుడసేవ

**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి తిరుమలలో సోమవారం రాత్రి తనకెంతో ఇష్టమైన గరుడ్మంతుని వాహనంగా చేసుకుని సాయం సంధ్యవేళ గురుపౌర్ణమిన ఊరేగారు. శ్రీవేంకటేశ్వరస్వామి మహామహిమాన్వితమైన దేవుడు. సోమవారం రాత్రి భక్తుల గోవిందనామస్మరణల మధ్య గరుడవాహనం సాగింది. రాత్రి 7గంటలకు వాహనమండపంవద్ద గరుడవాహనాన్ని అధిరోహింపజేసిన అర్చకులు వేదఘోష్టితో కర్పూరహారతులిచ్చారు.పౌరాణిక నేపధ్యంలో 108 వైష్ణవదివ్యదేశాల్లో గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనంద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తానుదాసుడని తెలియజేశారు. జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే భగవదధిష్టుతుడైన గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజేశాడు. మెల్లగా మాఢవీధుల్లో వేచివున్న భక్తజనానికి స్వామివారు నేనున్నానంటూ అభయమిచ్చాడు. గరుడ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి. ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథమ్, పేష్కార్ శ్రీహరి, అర్చకులు పాల్గొన్నారు.

## విజయవాడ దుర్గమ్మకు శివయ్య సారె

**శ్రీకాళహస్తి,జులై 3 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయశాఖచే ఉత్సవాలకు సమన్వయం చేయటానికి రాష్ట్రంలోని ఒక ఆలయం ప్రాధాన్యత మరో ఆలయానికి తెలిసే విధంగా ఉత్సవాల సందర్భంగా సారె' అందించే సత్సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టింది. ఈ నేపధ్యంలో విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న' శాకాంబరి ఉత్సవాలకు' రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల నుంచి సారె అందించేందుకు ఆదేశించింది. ఈనేపధ్యంలో సోమవారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారెను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారథ్యంలో సమర్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. సంప్రదాయ బద్ధంగా సారెను శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ఇఒ కెవి సాగర్‌బాబు, డిప్యూటీ ఇఒ వెంకటసుబ్బయ్య, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్,వేద పండితులు రామకృష్ణ, కృష్ణమూర్తి, రాకీ, ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, ప్రముఖులు నరసింహారాజు(నంద) భాస్కర్ ముదిరాజ్, సుబ్బారావులు సారె తీసుకెళ్ళగా వారికి ఆలయ మర్యాదలతో దుర్గమ్మ ఆలయ చైర్మెన్ కె. రాంబాబు,ఇఒ రమాప్రభ స్వాగతం పలికారు. వేదపండితుల వేద మంత్రాల సాక్షిగా' సారెను' అమ్మవారికి అందించారు. ఇఒ భ్రమరాంబ వారికి ఆలయ మర్యాదలతో ఆశీర్వదాలు అందించి తీర్థ ప్రసాదాలు అందించారు.



## ఈ యేడాది అధికమాసం!


### ఏడుకొండలదేవుడికి రెండు బ్రహ్మోత్సవాలు

### సెప్టెంబర్ 17నుండి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు

### అక్టోబర్ 14నుండి నవరాత్రి బ్రహ్మోత్సవాలు

**తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి అత్యంత వైభవంగా జరిగే సాంవత్సరిక ఉత్సవాల్లో ప్రత్యేకంగా తొమ్మిదిరోజులుపాటు ఉదయం, రాత్రి వాహనసేవలతో అంగరం గవైభవంగా జరిగే "బ్రహ్మోత్సవాలు" ప్రధానం. కరోనా వైరస్ పూర్తిగా నిర్వీ ర్యం అయిన తరువాత ఈ ఏడాది అధికమాసం రావడంతో రెండుసార్లు బ్రహ్మోత్స వాలు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహించనుంది. సాధారణంగా సెప్టెంబర్ మాసంలో జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్స వాలు, అక్టోబర్‌లో జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలు రెండు వారాల తేడాతో జరిపించేలా ముహూర్తం ఖరారు చేస్తారు. తొమ్మిదిరోజులు రోజుకు రెండు వాహనాలపై ఎంతో ముగ్ధమనో హరంగా, సర్వాలంకారభూషితుడై శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. శ్రీవారి భక్తులకు ఈ ఏడాది అధికమా సం కావడంతో రెండుదఫాలు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 17వతేదీ నుంచి 26వరకు ,తిరిగి అక్టోబర్ 14నుండి 23వతేదీ వరకు కన్నులపం డువగా బ్రహ్మాండనాయకుడి బ్రహ్మోత్సవాలకు తేదీలు ఖరారుచేశారు. బ్రహ్మో త్సవాలు జరిగే తొమ్మిదిరోజులు శ్రీవేంకటేశ్వరస్వామి ఎంతో ఆనందంతో, ప్రసన్నంగా వుంటారని, తనను సేవించ వచ్చిన భక్తులను చిరుదరహాసంతో కటాక్షిస్తారని అర్చకస్వాముల వాక్కు. వాహనసేవల్లో పాల్గోన్న భక్తులకు స్వామి వారు కోరిన వరాలను ప్రసాదిస్తారనేది ఐతిహ్యం.ఉదయం పూట వాహనసేవలు 8గంటలకే మొదలవుతాయి. రాత్రి వేళ వాహనసేవలు 7గంటలకు ఆరంభవుతాయి. వార్షిక బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 17వతేదీ ఆదివారం సాయంత్రం అంకు రార్పణం, 18నసాయంత్రం ధ్వజారోహ ణంతో బ్రహ్మోత్సవ ఘట్టానికి శ్రీకారంపడు తుంది. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, ధ్వజా వరోహణం ఉండవు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేకదర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు, చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేస్తారు.సామాన్యభక్తులకు ఎక్కువగా దర్శన సమయం కల్పించేందుకు ఆ తొమ్మిదిరోజులు బ్రేక్ దర్శనాలు ఉండవు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సారథ్యంలో దేవదేవుని బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.

# లింగమనేని గెస్ట్‌హౌస్‌పై వైఎస్సార్సీ విషప్రచారం



### నాడు వైఎస్‌కు సక్రమం అన్పిస్తే.. ఇపుడు జగన్‌కు అక్రమమా?

### కోర్టు తీర్పులను వక్రీకరిస్తూ వక్రభాష్యం

### అమరావతిలో క్విడ్‌ప్రోకో ఎక్కడ జరిగిందో? సమాధానం చెప్పాలి

### టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమా

**అమరావతి, జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజకీయ వేధింపులు, కక్ష సాధింపులతో తమకు గిట్టనివారిపై విషప్రచారమే పరమావధిగా జగన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు..సిఎం జగన్ అవినీతి నీలిమీడియా, కోర్టు తీర్పులను వక్రీకరిస్తూ న్యాయవాదుల తీర్పులకు వక్రభాష్యాలు చెబుతోందని విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని తెదేపా జాతీయ కార్యాలయంలోఆయన మీడియాతో మాట్లాడారు. అమరావతిలో ఏం క్విడ్ ప్రోకో జరిగిందో? ఎలా జరిగిందో? ఇన్నర్ రింగ్‌రోడ్డు ఎక్కడుందో ఆ నీలి మీడియా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.. కాగితాలకే పరిమితమైన ఇన్నర్ రింగ్‌రోడ్డుకోసం చంద్రబాబు క్విడ్‌ప్రోకోకి పాల్పడ్డారని చెప్పటం నిజంగా సిగ్గుమాలిన తనమే అని అన్నారు.. కరకట్ట పక్కనున్న లింగమనేని గెస్ట్‌హౌస్‌పై ఎసిబి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు ఒకలా ఉంటే, ఆ నీలి మీడియా వాటిని తనకునచ్చినట్టు మార్పుచేసుకని, తెదేపా అధినేతపై బురద జల్లడానికి పాకులాడుతోందని అన్నారు. న్యాయస్థానమిచ్చిన తీర్పు ఈ కథనాలు రాసే నీలిమీడియాకు అర్థం కాలేదా? అని అన్నారు.

ఎసిబి కోర్టు చాలా స్పష్టంగా ఈ ఆస్తిపై (లింగమనేని గెస్ట్‌హౌస్) తదుపరి లావాదేవీలు, క్రయవిక్రయాలు జరపడం కానీ, ఎక్కడా తనఖా పెట్టడంగానీ, కోర్టు అనుమతి లేకుండా చేయవద్దు..' అని చెప్పిం దన్నారు. న్యాయం స్థానం అలా చెబితే ఈ నీలిమీడియా మాత్రం నేరాలు, ఘోరాలు జరిగిపోయినట్ట అభూతకల్పనలు, అసత్యాలతో దుష్ప్రచారానికి తెరలేపిందన్నారు. ప్రజలను నమ్మించటానికి విషప్రచారం చేయటం, తాను అనుకున్నది జరిగాక తేలుకుట్టిన దొంగలా సైలెంట్‌గా అయిపోవటం జగన్‌రెడ్డి మొదట్నుంటీ అలవాలటే అన్నారు. నాడు తండ్రి వైఎస్ సక్రమ కట్టం అని నిర్ధారించిన నిర్మాణాన్ని ఇపుడు కొడుకు అక్రమ కట్టడం అనటం పైశాచికత్వం కాక మరేంటని అన్నారు. జగన్ చేసిన దుష్ప్రచారంలో ప్రధానంగా రాజధానిలో ఇన్‌సైడర్ జరిగిందనటం, ఆయన ప్రభుత్వం అతని నీలిమీడియా వైకాపా అధికారంలోకి రాకముందు చేసిన విషప్రచారాన్నే ఇపుడు చేస్తున్నారుగానీ, వాస్తవాలు ఏంటో నిగ్గుతేల్చలేదన్నారు.. అధికారరం చేపట్టి నాలుగేళ్లు అవు తున్నా. అదే ప్రచారమా? అని అన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతూ రాజధానిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ ఏం జరిగిందో అనే విషయంపై ఎందుకు నిజానిజాలు నిగ్గుతేల్చి దోషులను శిక్షించలేకపోయారో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.. అటాచ్ చేయటం అంటే అసలు జగన్ అవినీతి అక్రమాస్తుల్లో జరిగిన అటాచ్ గురించే మాట్లాడాల్సి ఉంటుందన్నారు. ఆయన నీలిమీడియా, ఛానల్ ఎపుడో అటాచ్ అయ్యాయని అన్నారు.

లింగమనేని గెస్ట్‌హౌస్‌ను అటాచ్ చేస్తే చంద్రబాబు వచ్చిన నష్టమేమీలేదని, 2015లో జీఒ నెం 3739 ద్వారా నాటి ప్రభుత్వం ఆ గెస్ట్‌హౌస్‌ను అప్పటి సిఎం అధికారిక నివాసంగా ప్రకటించిందన్నారు. దానిపై 10.3.2020న అక్రమ కట్టడం అని జగన్ నిగ్గుతేల్చారని, జగన్ అక్రమ కట్టడం అంటున్న లింగమనేని గెస్ట్ హౌస్ నిర్మాణానికి అనుమతిచ్చింది దివంగత రాజశేఖ రరెడ్డి అని, 2005లో నాటి ఉడా విభాగం లింగమనేని గెస్ట్‌హౌస్ నిర్మాణానికి అనుమతిచ్చిందన్నారు. అంతేకాదు అక్కడి సమీపంలో ఆశ్రమాలు, ప్రకృతి వైద్యశిబిరాలు, మఠాలు, ఇస్కాన్ మందిరాలు ఉన్నాయని, చంద్రబాబు నివాసం ఉండే గెస్ట్‌హౌస్ అక్రమ కట్టడమైతే, దాంతోపాటు ఉన్నవన్నీ కూడ అక్రమకట్టడాలేగా అని చెబుతూ, మరి వాటికెందుకు జగన్ ప్రభుత్వం నోటీసులు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రజల ఆస్తి అయిన ప్రజావేదికను కూల్చి వేసినపుడు జగన్‌రెడ్డి సైకోయిజం ప్రజలకు అర్థమైందన్నారు. జగన్ కక్ష సాధింపులు, వేధింపులు సహా ఆయన చేసే ప్రతిపనికి భవిష్యత్‌లో తీవ్రమైన ప్రతిచర్యలు ఉంటాయని బొండా హెచ్చరించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
చిట్ టెండర్ ప్రకటన
నం. 07/TO/2022-23 తేది: 28.06.2023
పనిపేరు: 2023-2024 సంవత్సరానికి రాజమహేంద్రవరం అర్బన్ సెక్షన్ (R&B)లో స్టేట్ హైవేల యొక్క నిర్వహణ. అంచనా విలువ: రూ.62,000/-. టెండర్ షెడ్యూల్‌కు స్వీకరణ తేదీ మరియు దరఖాస్తుజారీ చేయు తేదీ: 05.07.2023 ఉ.10.30గం. నుండి 19.07.2023 మ.3.00గం. వద్ద. దిగువ సంతకందారుని నుండి వివరాలను పొందవచ్చును. ఫోన్ నం: 0883-2479400.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (R&B) రాజమహేంద్రవరం.
DIPR.No. 10007/CL/Advt/1/1/2022-23 తేదీ: 03.07.2023

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
వ్యవసాయ మార్కెటింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
నెం. 05/2023-24/EE(AM)VJA/AE/E.G.Dist., తేది: 30.06.2023
రిజిష్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (వ్య.మా) విజయవాడ వారిచే తూర్పు గోదావరి & కోనసీమ జిల్లాలలో 3 పనులకు ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. 3 పనుల విలువ : రూ.38.30 లక్షలు. వివరాలను www.eprocurement.gov.in లో 03.07.2023, 1గం. నుండి చూడవచ్చును. ఫోన్: 9182361369.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, వ్యవసాయ మార్కెటింగ్, విజయవాడ.
DIPR.No. 10022/CL/Advt/1/1/2022-23 తేదీ: 03.07.2023

వార్త


ప్రముఖ రాజకీయపక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి. వ్యక్తులకు గాక, భావాలకు విలువనిస్తాయి.
- డి. టోక్విల్లి

# చుక్కల్లో కూరగాయల ధరలు!

చేయబోయే పనిని గూర్చి తెలుసుకోవడం వివేకం. ఎలాచేయాలో అధ్యయనం చేయడం నైపుణ్యం, సంపూర్ణంగా అమలు చేయడం సామర్థ్యం అంటారు. కొన్ని సందర్భాల్లో పాలకులకు ముందుచూపు లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రస్తుతం నిత్యావసర వస్తువులతోపాటు ఊహించని విధంగా పెరిగిన, పెరిగిపోతున్న కూరగాయల ధరలు సామాన్యుల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా టమోటా ధరలు ఆకాశాన్నంటాయి. కిలో వంద రూపాయల నుండి రూ.160వరకు పెరిగిపోయాయి. వర్షాలు పడడం మరింత ఆలస్యం అయితే రెండువందల రూపాయల వరకు వెళ్లినా ఆశ్చర్యపడాల్సిన పనిలేదని వ్యాపారవర్గాలు అంచనా వేస్తున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొంత చొరవచూపి రైతుబజార్ల ద్వారా కిలో యాభైరూపాయలకు అందిస్తున్నది. ఒక్కరికి ఒకే కిలో అంటూరేషనింగ్ పెట్టారు. ఇంటిల్లిపాదీ కొన్ని చోట్ల క్యూలు కట్టి కిలోచొప్పున తీసుకుంటున్నారు. బహుశా టమోట చరిత్రలో ఇలాంటిపరిస్థితుల్లో గతంలో లేవనే చెప్పొచ్చు. మొన్నటివరకు కిలోపది, ఇరవై రూపాయల వరకే అన్న టమోట ఒక్కసారిగా ఎందుకు ఈ స్థాయికి పెరిగిపోయిందో చెప్పలేకపోతున్నారు. అంతకు ముందు కొనేవారు లేక కోసిన కూళ్లు కూడా రాక ఎన్నో క్వింటాళ్లు రోడ్లమీద పారబోసిన రైతులెందరో ఉన్నారు. పాలకులకు ముందస్తు వ్యూహంలేకపోవడం, డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రైతులకు సలహాలు ఇవ్వలేకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే విమర్శలను కొట్టివేయలేం. అదే సమయంలో కొందరు దళారులు ఇలాంటి పరిస్థితులను ముందుగానే ఊహించి దీన్ని సొమ్ము చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు. గతంలో ఉల్లిగడ్డ విషయంలో కూడా ఇదే జరిగింది. దేశవ్యాప్తంగా కూరగాయల సాగు రానురాను తగ్గిపోతున్నది. కూరగాయల రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాలు కూడా తగ్గాయనే చెప్పొచ్చు. సామాన్యులకు నిత్యం అవసరమయ్యే కూరగాయలను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడం పాలకుల కనీసకర్తవ్యం. రైతులకు ఆమేరకు చేయూతను అందించి ప్రోత్సహిస్తేనే అది సాధ్యమవుతుంది. గత రెండుమూడు దశాబ్దాలుగా ఆ బాధ్యతను పాలకులు విస్మరించారనే చెప్పొచ్చు. భారత్‌లో దాదాపు డెబ్బైలక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సుమారుపది కోట్ల టన్నుల కూరగాయలు ఉత్పత్తి అవుతున్నాయని అంచనా.కానీ పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా కావలసిన ఉత్పత్తి జరగడంలేదు. ప్రస్తుత అవసరాల్లో అరవై శాతం మాత్రమే తీరుతుందని అంచనా. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే రెండు దశాబ్దాల్లో పెరగబోతున్న జనాభాకు కూరగాయల లోటు తీవ్రంగా ఉండబోతున్నది.

వాస్తవంగా చూస్తే ప్రపంచంలో కూరగాయల ఉత్పత్తిలో చైనా తర్వాత రెండోస్థానం భారత్‌దే.కానీ మన ఉత్పాదకత ప్రపంచ సగటుతోకానీ చైనాతో గానీ పోల్చితే చాలా తక్కువనే చెప్పొచ్చు. కాలం చెల్లిన నాసిరకం విత్తనాలతో మనరైతులు సాగుచేస్తూ నష్టపోతుంటే అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో నూతనవంగడాలతో చైనా లాంటిదేశాలు తమ ఉత్పాదకతను యేడాదియేడాదికి పెంచుకుంటూ ముందుకు వెళ్లుతున్నాయి. ఇక దేశంలో 175రకాల కూరగాయలు పండిస్తున్నా టమోట,క్యాబేజీ,కాలిఫ్లవర్, వంగ, ఉత్పత్తులే అధిక శాతం ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో కూడా కూరగాయల సాగు గణనీయంగా తగ్గిపోతున్నది. ఫలితంగా బీదాబిక్కే కాదు సామాన్యులు, మధ్యతరగతి వారు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఉన్నడబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచనివారికి నల్లధనస్వాములకు ఏవస్తువు ధరఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు. కూలినాలి చేసుకునే వారు, రెక్కాడితే డొక్కాడని వారు, నెలజీతం మీద ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి పరిమితి ఆదాయవర్గాలదే సమస్య అంతా. కూరగాయల సాగు పెంచడం ఒక్కటేదీనికి పరిష్కారమనేది అందరికి తెలిసిందే. సహజంగా కూరగాయల సాగు నగరాలకు, పట్టణాలకు సమీపంలోఉన్న గ్రామాల్లో చేసేవారు. ఇప్పుడు పరిస్థితి మారింది. నగరాలపట్టణాల పరిసరప్రాంతాల భూముల్లో ఎనభైశాతంపైగా ప్లాట్లుగా మారిపోయాయి. దీనికితోడు గిట్టుబాటుకూడా కాకపోడంతో కూరగాయల సాగుకు రైతులు విముఖత చూపుతున్నారు. పంట ఏకకాలంలో మార్కెట్‌లోకి వస్తే ధరలు కుప్పకూలుతున్నాయి. గిట్టుబాటుధరలు లభించక కూరగాయల రైతులు నష్టపోతున్నారు.కష్టమోనష్టమో అలవాటైనసాగు అని మరొకసారి ప్రయత్నం చేద్దామని ధైర్యం చేస్తున్న కొందరు కూరగా యల రైతులకు చేదు అనుభవాలే మిగులుతున్నాయి. రకరకాల కారణాలతో నష్టాల ఊబిలో ఇరుక్కుపోతున్నారు. దీనికితోడు దళారుల హస్తలాఘవంతో మరింతగా ఇక్కట్లపాలవుతున్నారు. రైతుబజార్లను రైతులే నేరుగా వినియోగదారులకు అమ్ముకునేవ్యవస్థను ఏర్పాటు చేసినా ఆశించిన లక్ష్యానికి చేరుకోలేదు. దళారులే రైతుల అవతారం ఎత్తి రైతుబజార్లను ఆక్రమించుకున్నారు. ఇది అధికారులకు కూడా తెలియందికాదు. అయినా ఏమీ చేయలేని నిస్సహాయకస్థితి. కొండెక్కిన కూరగాయల ధరలు ఇప్పట్లో దిగివచ్చే అవకాశాలు కన్పించడంలేదు. దళారుల చేతిలో దగాపడుతున్న రైతులు కూరగాయల సాగువిస్తీర్ణం తగ్గించుకోవడంతో రానున్న రోజుల్లోపరిస్థితి మరింత ఆందోళనకరంగా తయారయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. విత్తే స్థాయి నుంచి విక్రయించే వరకు కూరగాయల రైతులను ఆదుకుంటేతప్ప ఈపరిస్థితి అధిగమించలేమనే వాస్తవాన్ని పాలకులు ఎంత తొందరగా గ్రహిస్తే అంత మంచిది.

యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.



డిగాల్

ఏ కాలంలో అయినా ఒక జాతి భవిష్యత్తు యువకుల భావాల మీద ఆధారపడి ఉంటుంది.



కార్లైల్

## ప్రజావాక్కు



### నిత్యావసరాల ధరలు పైపైకి

రుతుపవనాలు ఆలస్యం కావడంతో వర్షాలు లేక కూరగాయలు,నిత్యావసరాలధరలు విపరీతంగా పెరిగిపోయాయి. సామాన్యులకు అందనంత ఎత్తుకు దూసుకుపోతున్నాయి. టమోట సెంచరీ దాటిపోగా ఇతర కూరగాయలు ధరలు సైతం దాదాపుగా అర్ధసెంచరీ దాటాయి. క్యాబేజీ, బీరకాయ, పచ్చి మిర్చి, బెండ,దొండవంటి కూరగాయలు సైతం కిలో అరవై రూపాయల నుండి ఎనభై రూపాయల వరకు పలుకుతున్నా యి. ఇతర నిత్యావసరాలైన ఎండుమిరపకాయలు, పల్లీలు, పప్పులు సైతం అందనంత ఎక్కువ ధరలో సామాన్యులకు చుక్కలు చూపుతున్నాయి. నిత్యావసరాల ధరల అదుపునకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

### ప్రశ్నించడం మన బాధ్యత

అవినీతి,అక్రమాలకు పాల్పడుతున్నవారిని చూస్తూ నోరు మెదపని వారివల్లే ఈ సమాజానికి ఎక్కువ ప్రమాదం. దీనివల్ల అసలు ఏమి జరుగుతోందని ప్రజలు కళ్లు తెరిచేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. తెలివైనవాళ్లు మౌనం వహిస్తే తమ స్వలాభం చూసుకొనే మూర్ఖులు బయలుదేరుతారు. ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరం. పదవిని అడ్డుపెట్టుకొని తన సంపాదనను పెంచుకోవడానికి అడ్డదారులు తొక్కుతూ, ఎదుటివారిని చిన్నచూపుచూస్తారు.వాళ్లుమంచివాళ్లమని చెప్పుకోవడం కోసం ఎదుటివారిని చెడ్డవానిగా చూపించడానికైనా వెనకాడరు.అందుకే ప్రశ్నించేచోటప్రశ్నించకుంటే మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది. ప్రశ్నించడం మన బాధ్యత అని తెలుసుకొని అక్రమార్కులను గుడ్డిగా నమ్మడం మానుకోవాలి. ఏదిఏమైనా ఒకటి మాత్రం నిజం. కొందరిని కొన్నిసార్లు మాత్రమే మోసం చేయగలరు. కానీ అందరిన్నీ అన్నిసార్లు మోసం చేయలేరని అవినీతిపరులు ఎంత తొందరగా తెలుసుకుంటే అంత మంచిది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### శిథిలమవుతున్న సాగునీటి వ్యవస్థ!

రాష్ట్రంలో పెద్ద జలాశయాల నుంచి పంట కాలువల వరకు గత నాలుగు సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక శిధిలావస్థకు చేరుకున్నాయి. వరదల్లో అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 17 నెలలు గడిచినా పాలకులు నిర్మాణం పనులు చేపట్టకపోవడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాల నిర్వహణ, అజమాయిషీ లేక మూతపడుతున్నాయి.

-ఎన్.కృష్ణ, కృష్ణాజిల్లా

### మందగిస్తున్న మౌలిక రంగాలు

దేశ అభివృద్ధికి కీలకమైన మౌలిక రంగాలు క్రమంగా మందగించాయి. ముఖ్యంగా ముడి చమురు, సహజవాయువు, విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడంతో 2023 మే నెలలో 8 కీలక మౌలిక రంగాల వృద్ధిరేటు 4.3శాతానికి దిగజారింది. 2022 సంవత్సరంలో జూన్ నెలలో ఇవి 19.3 శాతం వృద్ధి కనపరిచాయి. 2023మే నెలలో కూడా వృద్ధిరేటు 4.3 శాతానికి మాత్రమే పరిమితమైంది. అలాగే ఈ ఆర్థిక సంవత్సరం మే, ఏప్రిల్ నెలలో, గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే, వృద్ధిరేటు 14.3 శాతం నుండి 4.3శాతానికి పరిమితమైంది. మే నెలలో క్రూడాయిల్ ఉత్పత్తి 1.9 శాతం తగ్గింది.అలాగే విదేశీ నిల్వలు కూడా మళ్లీకరిగిపోయాయి.ఈ నెల23తో ముగిసిన వారంలో ఫారెక్స్ రిజర్వులు 2,901 బిలియన్ డాలర్లు కరిగిపోయాయి.అక్టోబర్ 2021లోఫారెక్స్ రిజర్వుల రికార్డుస్థాయి 645 బిలియన్ డాలర్లకు చేరుకున్న విషయం తెలిసిందే.

-డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్, వరంగల్

### మానసిక రుగ్మతలు నివారించాలి

ఇటీవలకాలంలో ప్రజలలో మానసిక రుగ్మతలు ఎక్కువైనాయి. చిన్నచిన్న విషయాలకే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రజలలో పాపభీతి దైవభక్తి లేకుండాపోయింది. పురాణకాలంలో శ్రీరామచంద్రుడు, సత్యంకోసం14ఏళ్ల అరణ్య వాసం చేశాడు. పంచపాండవులు అస్త్రశస్త్రాలు చేతిలో ఉండికూడా సత్యంకోసం 12ఏళ్ల అరణ్యవాసం. ఒకయేడు అజ్ఞాతవాసం చేశారు. సాక్షాత్తు భగవంతుడు శ్రీకృష్ణుడు అండదండలు ఉండి కూడా పాండవులు కష్టాలు పడ్డారు. మనమెంత ప్రతి మనిషికి కష్టాలు సుఖాలు కామనే. కావునా ప్రతి భారతీయుడు పురాణగ్రంథాలు చదివి వాటి సారాన్ని గ్రహించాలి.

-సరికొండ, రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

### డిపాజిట్‌లకు ప్రత్యేక వెబ్‌పోర్టల్

బ్యాంకు ఖాతాలోని నగదు పదేళ్లగా లేదా అంతకు ముందు నుంచీ వాడుకలో లేకుండాపోతే దాన్ని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌గా పరిగణిస్తారు. ఇటువంటివి ప్రభుత్వరంగ బ్యాంకులలో ఈ సంవత్సరం ఫిబ్రవరి నాటికి రూ. 36,012 కోట్లు ఉన్నాయి. బ్యాంకుల్లోని ఈ విధంగా మూలుగుతున్న నగదు ఖాతాదారుల వివరాల సమాచారంతో కూడిన వెబ్‌పోర్టల్‌ను ప్రారంభించనున్నట్లు ఆర్.బి.ఐ తెలిపింది. ఇటువంటి డిపాజిట్లు పేరుకుపోవడానికి బ్యాంకులు డిపాజిట్లు స్వీకరించినప్పుడే ఖాతాదారుల పూర్తి వివరాలు, నామినీ, వారి అడ్రస్‌లు తీసుకోకపోవడమే.

-కె.నరేంద్రకుమార్, కర్నూలు

# వ్యవసాయ సంఘాలను బలోపేతం చేయాలి

*ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉండేది. నేడు మూడు లేక నాలుగు సంఘాలను ఒకే సంఘంగా, అలాగే బ్యాంకులకు ఒకే బ్యాంకు పరిధిలోకి మార్చడం జరిగింది. ఫలితంగా అనేక ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారు.చాలా మందిఉద్యోగాలు కోల్పోయారు. వాణిజ్యబ్యాంకుల కన్నా గ్రామీణ ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, బ్యాంకులు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. సంఘ సభ్యులందరూ పంటరుణాలు పొందే అవకాశం ఉంటుంది. వాణిజ్యబ్యాంకుల వ్యాపార సరళి వలన అత్యధిక రైతాంగానికి పంట రుణాలు అందడం లేదు. సహకార బ్యాంకుల, సంఘాల అవినీతిని అరికట్టి, సంఘాల్లో సభ్యులు చేరే విధంగా సభ్యత్వ రుసుము తగ్గించి కౌలు రైతులను కూడా సభ్యులుగా చేర్చుకోవాలి. నాబార్డు ద్వారా సహకార బ్యాంకులకు ఎక్కువ నిధులు కేటాయించాలి.ఆ విధంగాసహకార సంఘాలను, బ్యాంకులను పటిష్టపర్చాలి.దీనిద్వారా సులువుగా రైతాంగం పట రుణాలు పొందుతారు. ఇందుకోసం రైతాంగం ఆందోళన చేయాలి.*

**బొల్లిముంత సాంబశివరావు**

ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాలు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. వాటి ద్వారా రైతాంగం పంట రుణాలు పొందటం తేలిగ్గా ఉంటుంది. ఎటువంటి రుసుము చెల్లించకుండానే గ్రామ రైతులు ఈ సంఘాల ద్వారా పంట రుణాలు, ఎరువులు పొంది, పంటలు వచ్చిన తర్వాత తిరిగి చెల్లించేవారు. కొంతకాలం గడిచిన తర్వాత పది రూపాయలు ఇచ్చి సంఘంలో సభ్యులుగా చేరి ఆ సంఘం ద్వారానే ప్రాంతీయ వ్యవసాయ కో ఆపరేటివ్ బ్యాంకుల నుంచి పంటరుణాలు పొందేవారు. గ్రామ సొసైటీ, ఎరువులు, విత్తనాలు తీసుకొచ్చి సంఘం సభ్యులకు అందించేది. ప్రస్తుతం పరపతి సంఘాల్లో సభ్యుల సంఖ్య తగ్గిపోయింది. సభ్యత్వ రుసుము 300 రూపాయలైంది. ఈ సంఘాల ఎన్నికలు కూడా పంచాయతీ ఎన్నికల మాదిరిగా తయారయ్యాయి. గెలుపు కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు.ఫలితంగా ఈ సంఘాల్లో కూడా అవినీతి తీవ్రస్థాయికి చేరింది. ఎన్నికల్లో గెలిచి అధికారంలో ఉన్నవారు తమకు ఇష్టమైన వారినే కొత్తగా సభ్యులుగా చేర్చుకుంటున్నారు. నేడు ఈ సంఘాలు కుదించుకుపోతూ పంట రుణాలతోపాటు రైతాంగ ప్రయోజనాలు కాపాడటంలో విఫలమవుతూనే ఉన్నాయి. భారత దేశంలో సహకార ఉద్యమం 19వ శతాబ్దం చివరిలో ప్రారంభమైంది. రైతుల బాధలను తగ్గించడానికి గ్రామాల్లో అధిక వడ్డీలను దండుకునే వారి నుండి రక్షణ కల్పిస్తామంటూ బ్రిటిష్ వలస పాలకులు భారతదేశంలో రైఫీసెన్ తరహా సహకార ఉద్యమాన్ని అనుసరించింది. పూణె, అహ్మద్‌నగర్‌లోని రైతులు వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలో సహకార సంఘం అనే పదం ముందుకు వచ్చింది. 1903లో బెంగాల్ ప్రభుత్వ సహకారంతో మొదటి క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పడింది. 1904 కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీస్ యాక్ట్ ఆఫ్ ఇండియా 1904లో రూపొందించబడింది. 1912లో ఆ చట్టానికి కొన్ని సవరణలు చేసి మరో సహకార చట్టం రూపొందించారు.1918లోసహకారం రాష్ట్ర అంశంగా మార్చారు. 1938లో రుణమాఫీ, భూమి మెరుగుదల కోసం రుణాలు అందించడానికి భూమి తనఖా బ్యాంకులు ఏర్పడ్డాయి. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా 1939లో సీజనల్ అగ్రికల్చర్ కార్యకలాపాల కోసం సహకార సంఘాలను రీఫైనాన్సింగ్స్ చేయడం జరిగింది. రైతాంగ ఆందోళనలకు భయపడి వలస పాలకులు వ్యవసాయ సహకార చర్యలు తీసుకున్నా అవేవీరైతాంగాన్ని వడ్డీ వ్యాపారుల బారి నుండి కాపాడలేకపోయాయి. అధికార మార్పిడి చేసుకున్న భారత పాలకులు రైతాంగం ఎడల,వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల ఎడల వలస పాలకుల విధానాలనే అనుసరిస్తున్నారు. సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తూ రైతాంగానికి రుణాలు అందకుండా చేస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ సహకార బ్యాంకులకు నాబార్డు నిధులు కేటాయిస్తే, దాని నుండి జిల్లా సహకార బ్యాంకులకు, దాని నుంచి ప్రాంతీయ బ్యాంకులకు నిధులు విడుదల అవుతాయి. ప్రాంతీయ బ్యాంకులు ప్రాథమిక సహకార కమిటీల రైతులకు రుణాలు ఇవ్వాలి. సహకార బ్యాంకులు ప్రాథమికంగా రైతులకు చిన్న మొత్తాల రుణగ్రహీతలకు రుణ సహకారం అందించాలి.ఈ బాధ్యతను నేడు సహకార సంఘాలు, సహకార బ్యాంకులు సరైనరీతిలో నెరవేర్చలేకపోతున్నాయి. ఇవి ఇచ్చే రుణమొత్తం తగ్గిపోతూ నామమాత్రంగా తయారైంది.1980



సంవత్సరం వరకు రైతాంగానికి రుణాలు అందించడంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషించాయి. వాణిజ్య బ్యాంకుల వద్దకు వెళ్లే రైతులు చాలా తక్కువగా ఉండేవారు. నూతన ఆర్థిక విధానాల, ప్రపంచ వాణిజ్య ఒప్పందం, పాలకులు ప్రైవేటీకరణ విధానాల వలన వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల, బ్యాంకుల వ్యవస్థ బలహీనపడి సేద్యరుణాల్లో వాణిజ్య బ్యాంకుల ఆధిపత్య ఏర్పడింది. 2015 లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా 92,789 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలుండగా 63వేల సంఘాలు మాత్రమే పనిచేస్తున్నాయి. 12.11 కోట్ల సభ్యులు ఉన్నారు.ఉన్న సంఘాలనే మూతపడేలా చేస్తున్న కేంద్రప్రభుత్వం కొత్తగా రెండులక్షల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పడం, రైతాంగాన్ని మోసం చేయడమే. రాబోయే సాధారణ ఎన్నికల్లో రైతాంగం ఓట్లుపొందడం కోసం రైతాంగాన్ని మభ్యపెట్టేందుకే కొత్త సంఘాల ప్రకటన. ఆంధ్రప్రదేశ్‌లో 4061 వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. వీటిలో అధికశాతం పంట రుణాలకే పరిమితంగా ఉన్నాయి. ఇతర రుణాల్లో అధికార పార్టీ రాజకీయ జోక్యం ఎక్కువగా ఉంది. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు రాజకీయ పరపతి కేంద్రాలుగా మారుతున్నాయి.ఈ సంఘాల్లో అవినీతి పేరుకుపోతున్నది. పెద్ద నోట్ల రద్దు సమయంలో సహకార బ్యాంకులు కుంభకోణాలకు నిలయంగా మారాయి. కేంద్ర ప్రభుత్వ లొసుగులను ఉపయోగించుకుని రైతుల పేరుతో సంపన్న వర్గాలు కోట్లాది రూపాయలు సహకార బ్యాంకుల్లో జమ చేయడం, వాటి అవినీతికి నిదర్శనం.రాష్ట్రంలోని ప్రాథమిక సంఘాల్లో 45 శాతం నష్టాల్లో ఉన్నాయి. నాబార్డు జాతీయ సమ్మిళిత అధ్యయనం (2016-17) ప్రకారం దేశంలో సంస్థాగత రుణాలు పొందుతున్న గ్రామీణ కుటుంబాల సంఖ్య చాలా తక్కువ ఉంది. ఛత్తీస్‌గఢ్‌లో 26, మధ్యప్రదేశ్ 35, రాజస్థాన్ 31 శాతం గ్రామీణ కుటుంబాలకే రుణాలు అందగా వీరిలో సంస్థాగత రుణాలు పొందినవారు 16,21,19 శాతం ఉన్నారు. వాస్తవంగా పొలం దున్ని పంటలు పండించే రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదు. ప్రభుత్వ పథకాలు, రాయితీలు భూ యజమానులకు ఇస్తున్నట్లుగానే పంట రుణాలు సైతం వారికే ఇస్తున్నాయి. కౌలు రైతులకు రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి.కౌలు రైతులకు ఎటువంటి పూచీకత్తు లేకుండా లక్షన్నరవరకు పంట రుణాలు ఇవ్వాలని రిజర్వుబ్యాంకు సూచనలను బ్యాంకులు పాటించడం లేదు. క్రమక్రమంగా రైతాంగానికి సహకార బ్యాంకులు ఇచ్చే రుణాలు తగ్గిపోతున్నాయి. 2015-16లో సహకార బ్యాంకులద్వారా రైతులకు ఇచ్చినరుణాలు 17 శాతం ఉంటే 2018 నాటికి 12 శాతం తగ్గిపోయాయి. ఇదే కాలంలో వ్యవసాయ రుణాలు 3.39 లక్షల కోట్లకు పెరిగాయి. దీన్ని గమనిస్తే సహకార బ్యాంకుల రుణాలుతగ్గి,వాణిజ్యబ్యాంకుల రుణాలు పెరిగాయి. 2020లో 76 శాతం రుణాలు వాణిజ్య బ్యాంకులే రైతులకు ఇచ్చాయి. వాణిజ్య బ్యాంకుల రుణ నిర్ణయం వడ్డీ విధానం రైతాంగానికి నష్టదాయకంగా ఉంది. రైతుల పేరుతో సంపన్న కుటుంబాలు బ్యాంకుల నుంచి రుణాలు ఎక్కువగా పొందుతున్నాయి. ఇంతకముందు ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉండేది. నేడు మూడు లేక నాలుగు సంఘాలను ఒకే సంఘంగా, అలాగే బ్యాంకులకు ఒకే బ్యాంకు పరిధిలోకి మార్చడం జరిగింది. ఫలితంగా అనేక ఇబ్బందులను రైతులు ఎదుర్కొంటున్నారు.చాలా మందిఉద్యోగాలు కోల్పోయారు. వాణిజ్య బ్యాంకుల కన్నా గ్రామీణ ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, బ్యాంకులు రైతాంగానికి అందుబాటులో ఉంటాయి. సంఘ సభ్యులందరూ పంటరుణాలు పొందే అవకాశం ఉంటుంది. వాణిజ్యబ్యాంకుల వ్యాపార సరళి వలన అత్యధిక రైతాంగానికి పంట రుణాలు అందడం లేదు. సహకార బ్యాంకుల, సంఘాల అవినీతిని అరికట్టి, సంఘాల్లో సభ్యులు చేరే విధంగా సభ్యత్వ రుసుము తగ్గించి కౌలు రైతులను కూడా సభ్యులుగా చేర్చుకోవాలి. నాబార్డు ద్వారా సహకార బ్యాంకులకు ఎక్కువ నిధులు కేటాయించాలి.ఆ విధంగాసహకార సంఘాలను, బ్యాంకులను పటిష్టపర్చాలి.దీనిద్వారా సులువుగా రైతాంగం పట రుణాలు పొందుతారు. ఇందుకోసం రైతాంగం ఆందోళన చేయాలి. ●

# సంపన్నుల వలసల ప్రభావం ఎంత?



డాక్టర్ తిరుణహరి శేషు

పదిహేడువందల యాభైయేడు నుంచి 1947 వరకు అంటే దరిదాపు 200 సంవత్సరాలు బ్రిటిష్‌వారు భారతదేశాన్ని పరిపాలించిన రోజులలో భారతదేశం నుండి హోంఛార్జీల రూపంలో (బ్రిటిష్ సైన్యానికి అధికారులకు చెల్లించే జీతాలు, పెన్షన్లు అప్పులపై వడ్డీ) ఎంత సంపద తరలించ బడిందో తెలుసుకోవడానికి దాదాబాయి నౌరోజీ డ్రైన్ థియరీని (సంపద తరలింపు) ప్రతిపాదించారు అంటే బ్రిటిష్ పాలనా కాలంలో భారతదేశం నుండి బ్రిటిష్ హోం చార్జీల రూపంలో సంపద తరలించబడింది అనేది నాటి సత్యం. అయితే ప్రస్తుతం భారతదేశంలోని సంపన్నులు విలాసవంతమైన జీవనం మెరుగైన శాంతిభద్రతలు కాలుష్యానికి తావులేని చక్కని ఆహ్లాదకరమైన వాతావరణం తక్కువపన్నులు కల ఆస్ట్రేలియా యూఏఈ, సింగపూర్, అమెరికా, స్విట్జర్లాండ్ లాంటిదేశాలకు తరలివెళ్తున్నారనేది నేటి వాస్తవం. 2022లో 7500 మంది సంపన్నులు 2023లో దరిదాపు 6500 మంది సంపన్నులు భారత్ నుండి విదేశాలకు వెళ్లిపోయే అవకాశంఉందని ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు సంపన్నుల కదలికల తీరుపై విశ్లేషించే హేన్లీ ప్రైవేట్ వెల్త్ మైగ్రేషన్ రిపోర్ట్ 2023 వెల్లడి చేసింది. ఒక్క భారతదేశం నుండికాదు చైనా, యూకే, రష్యాలలాంటి దేశాల నుండి కూడా సంపన్నులు పెద్దఎత్తున వలస వెళుతున్నారని హేన్లీ రిపోర్టు అభిప్రాయపడింది. ఒక మిలియన్ డాలర్లకంటే ఎక్కువ సంపద ఉన్నవారు అల్ట్రా రిచ్‌గా 100 మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ సంపద ఉన్న వారిని సెంటీ మిలియన్లుగా ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ ఆస్తి ఉన్నవారిని బిలియనీర్లుగా పిలవబడుతున్నారు. భారతదేశంలో బిలియనీర్లసంఖ్య ఒకసంవత్సర కాలంలో 122 నుండి 166కు పెరిగింది అని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడి చేసింది. అమెరికా, చైనాల తరువాత బిలియనీర్లు అత్యధికంగా ఉన్న మూడో దేశం భారత దేశమే. భారతదేశంలో ఒక మిలియన్ డాలర్ల నుంచి ఒక బిలియన్ డాలర్లకంటే ఎక్కువ




సంపద కలవారు దరిదాపు 345842గా ఉన్నారు. విచిత్రం ఏమిటంటే చైనా, భారత్ లాంటి దేశాలలో ప్రతి సంవత్సరం సంపన్నుల సంఖ్య పెరగడమే కాదు ఈ రెండు దేశాల నుండి పెద్ద మొత్తంలో సంపన్నులు వలస వెళ్లుతున్నారు అనేది కూడా వాస్తవం. భారతదేశంలో 40 శాతంపైగా సంపద కేవలం ఒక్క శాతంసంపన్నుల చేతిలోనే కేంద్రీకృతమైందని ఆక్స్‌ఫామ్2002 నివేదిక తెలియచేస్తుంది. ఇలా సంపదను ఇక్కడ పోగేసుకున్న వారందరూ విదేశాలకు తరలి వెళ్లడం వలన భారతదేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపెడుతుందా అనే చర్చకూడా జరుగుతుంది. వలస వెళుతున్న మెజార్టీ సంపన్నులు విలాసవంతమైన సౌకర్యవంతమైన జీవనం హోదా కోసం వెళుతున్నారు. వారి పెట్టుబడులను వ్యాపారాలు ఇక్కడే ఉండటం వలన ఆర్థిక వ్యవస్థపై పెద్దగా ప్రభావం ఉండదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ప్రపంచకీరణ సాంకేతికీకరణ నేపథ్యంలో పెట్టుబడులు వ్యాపారాలు ఎవరు ఎక్కడ నుంచైనా నిర్వహించే వెసులుబాటు ఏర్పడింది. కాబట్టి సంపన్నుల వలసల వలన పెద్దగా ప్రభావం ఉండకవపోచ్చు. కానీ సంపన్నులతోపాటు వారు పెట్టుబడులు కూడా తరలిపోతేనే ఆర్థిక వ్యవస్థపై ప్రభావం ఏర్పడుతుంది. భారత్ నుండి మిలియనీర్లు వెళ్లిపోతున్నా పెద్దగా నష్టం ఉండదు. దేశంలో అంతకంటే ఎక్కువ మిలియనీర్లు తయారవుతారని న్యూ వరల్డ్ వెల్త్ పరిశోధక సంస్థ చీఫ్ ఆండ్రూ అమోయిల్స్ అభిప్రాయపడినారు. ఆరోగ్యకరమైన జీవనం పన్నుల సరళత్వం వారి సంపదకి రక్షణ,ఆర్థిక స్వేచ్ఛ లాంటి అంశాలు సంపన్నులు వలస వెళ్లడానికి కారణమవుతున్నాయి. కాబట్టి భవిష్యత్తులో భారతదేశం పెట్టుబడుల ఆకర్షణపైనే కాకుండా సంపన్నులను కూడా ఆకర్షించగలగాలి. విదేశాలకు వెళ్లే సంపన్నుల సంఖ్యను తగ్గించగలగాలి. బ్రిటిష్ కాలంలో భారతదేశం నుండి సంపద తరలిపోతే స్వాతంత్ర్యం వచ్చినతర్వాత అవకాశాలు లేక మేధో సంపత్తి తరలిపోయింది. ఇప్పుడు సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రారంభమైన తరువాత సంపన్నులు తరలిపోతున్నారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే వలసల రూపం మారింది కానీ వలసలు మాత్రం ఆగలేదు. ఆక్స్‌ఫామ్ నివేదిక చెప్పినట్లు భారతదేశంలో సంపన్నులు పెరగడమేకాదు అసమానతలుకూడా పెరుగుతున్నాయి. కాబట్టి అసమానతలు తగ్గకుండాప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ నుండి మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా మెజార్టీ ప్రజలకు ఉపయోగం ఉండదు. ●

# యుగ పురుషుడు వివేకానందుడు



రామ కిష్టయ్య సంగనభట్ల

భారతదేశ సంస్కృతిని, ఆధ్యాత్మిక చింతనను, విదేశాలకు చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద. ఉపన్యాసాల ద్వారా భారత యోగ, వేదాంత శాస్త్రాలను ఖండాంతరాలు దాటించిన వ్యక్తి ఆయన. అమెరికాలోని చికాగోలో, ఇంగ్లాండులో ఆనాడు చేసిన ఆయన ప్రసంగాలను భారతసమాజం గర్వంగా గొప్పగా నేటికీ గుర్తు చేసుకుంటూనే ఉంటుంది. పాశ్చాత్య దేశాల్లో అడుగు పెట్టిన తొలి హిందూ సన్యాసి కూడా వివేకానందుడే కావడం విశేషం. ఇనుప కండరాలు, ఉక్కునరాలు, వజ్రసంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం. 'లేవండి, మేల్కొండి గమ్యం చేరేవరకు విశ్రమించకండి' వంటి వివేకానంద సూక్తులు ఇప్పటికీ ఎంతోమంది యువతకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. యువతకు స్ఫూర్తి ప్రదాత అయిన వివేకానందుని వ్యక్తిత్వాన్ని ఆయన జయంతి, వర్ధంతుల సందర్భంగా భారతీయులు యేటా స్మరించుకుంటున్నారు. ఆయన సేవలను స్మరిస్తూ భారత ప్రభుత్వం వివేకానంద జన్మదినాన్ని 'జాతీయ యువజన దినోత్సవం'గా జరుపుతోంది. స్వామి వివేకానంద 1863 సంవత్సరం జనవరి 12 తేదీన మకర సంక్రాంతి రోజున ఒక బెంగాలీ కుటుంబంలో కోల్‌కత్తాలో జన్మించారు. జులై 4, 1902న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు. చిన్న వయసులోనే ఎన్నో పాశ్చాత్య, తత్వశాస్త్ర గ్రంథాలు, నవలలు, చరిత్రలు, అన్ని మతాల గ్రంథాలు, ఇలా ఎన్నో చదివేవారు. జీవించింది కేవలం 39 సంవత్సరాలే కానీ శతాబ్దాల పాటు చెరిగిపోని ముద్రవేశారు. తూర్పు, పశ్చిమ సంస్కృతుల మధ్య ఒక వారధి నిర్మించారు. మన దేశానికి ప్రపంచ దేశాల్లో గౌరవం తెచ్చిన గొప్ప వ్యక్తి. ఆయన జీవితం మొత్తం మీద తనకుంటూ చేసుకున్నది, దాచుకున్నది ఏది లేదు. ఆయన విదేశాలలో ఎలాంటి ముద్ర వేశారంటే ఇప్పటికి అమెరికాలో ఒక వీధికి 'స్వామి వివేకానంద స్ట్రీట్' అని పేరు పెట్టుకున్నారు అంటే ఆయన గొప్పతనం స్పష్టం అవుతున్నది. మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, లోకమాన్యతిలక్, బిపిన్ చంద్రపాల్ వంటి ఎంతో మంది స్వాతంత్ర్యయోధులకు వివేకానందుడే ఆదర్శం. 'మీరు ఇండియా గురించి తెలుసు కోవాలనుకుంటే స్వామి వివేకానంద గురించి చదవండి' అన్నారు విశ్వకవి



నేడు స్వామి వివేకానంద వర్ధంతి

ఠాగూర్. ముఖ్యంగా యువతకోసం ఆయన ఎంతో తపించారు. రామ కృష్ణ మఠాన్ని స్థాపించి తద్వారా భారతీయ యువతకు దిశా నిర్దేశం చేశారు. భారత దేశ భవిష్యత్తుని మార్చగలిగేది యువతేనని, యువత ఒక మంచి ఆశయంతో ముందుకు వెళ్లాలని ఆయన అనేవారు.అందుకే 'డబ్బు లేనివాడు కాదు, జీవితంలో ఒక ఆశయం అంటూ లేనివాడు అసలైన పేదవాడు' అనే వారు వివేకానంద. ఆయన ఎప్పుడు కూడా 'గొర్రెలలా కాదు సింహంలా ధైర్యంగా బతకమని' దేనికి భయపడవద్దని చెపుతుండే వారు. 'ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన కొంత మంది యువకులను నాకు అప్పగిస్తే ఈ దేశం స్వరూపాన్నే మార్చేస్తాను' అని స్వామిజీ తరచూ అనేవారు. మనదేశంలో యువత మనసులో స్ఫూర్తినింపిన వారిలో వివేకానంద అంతటి వారు మరొకరు లేరు. అందుకే మన దేశంలో ఆయనపుట్టిన రోజు జనవరి 12ను 'నేషనల్ యూత్ డే'గా జరుపుకుంటారు. ఆయన తన ప్రసంగాలతో, సూక్తులతో, పుస్తకాలతో, యువతరాన్ని ఉత్తేజపరిచి, దిశానిర్దేశం చేశారు. వ్యక్తి విజయవంతమైన జీవితం గడపడానికి కొన్ని సూత్రాలను వివేకానందుడు పేర్కొన్నారు. ఆధ్యాత్మిక భావనలతో వ్యక్తిలో నిస్వార్థమైన వైఖరులు ఏర్పడతాయని వివరించారు. సుఖదుఃఖాలు నాణేనికి రెండు పార్శ్వాలు లాంటివి. కాబట్టి సానుకూల దృక్పథంతో ఉండాలి. కష్టాలు వచ్చినప్పుడు ఏడుస్తూ కూర్చుంటే సమయం వృధా అవుతుందే తప్ప ప్రయోజనం ఉండదు. విశ్వంలో ప్రతి అంశం తార్కిక ఆలోచనలతో ముడిపడి ఉంటుంది. కాబట్టి తార్కిక ఆలోచనలతో ప్రపంచాన్ని అవగాహన చేసుకోడానికి ప్రయత్నించాలి. ఎవరి సామర్థ్యంపై వారికినమ్మకం ఉండాలి. ఇతరులపై ఆధారపడే విధానానికి స్వస్తి పలకాలి. 'మందలో ఉండకు, వందలో ఉండటానికి ప్రయత్నించు' ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు, కెరటం నాకు ఆదర్శం, లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు. మతం అనేది సిద్ధాంత రాద్ధాంతాలలో లేదు. అది ఆచరణలో ఆధ్యాత్మికులుగా పరిణతి చెందడంలో మాత్రమే ఉంది. ఈ ప్రపంచం బలవంతులకు మాత్రమే సహాయపడుతుంది.ఇలా యువతకు వివేకానందుడు స్ఫూర్తిని కలిగించే ప్రయత్నం చేశారు. జీవితం నిరాశనిస్పృహలతో నిండిపోయినప్పుడు, భయభ్రాంతులకు గురైనప్పుడు, మనసు చెడు మార్గాలవైపు మళ్లి ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నప్పుడు స్వామి వివేకానందునికి సంబంధించిన పుస్తకాలు, సూక్తులను చదవాలి. వివేకానందుడి సందేశాలు సూటిగా మన హృదయాన్ని తాకుతాయి. మనసులో ఒక తెలియని ధైర్యం, ఆలోచనలో మార్పు కలుగుతుంది. జీవితానికి అసలైన అర్థం తెలుస్తుంది. నిద్రాణమై ఉన్న భారత జాతిని మేల్కొలిపిన ఆ మహనీయుడు యుగపురుషుడు ఎప్పటికి మన గుండెల్లో నిలిచే ఉంటారు. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com




తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం జులై 4 2023 5





# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**అమలాపురం టౌన్, జులై 3, (ప్రభాతవార్త):** గురుపౌర్ణమి సందర్భంగా అమలాపురంలో షిరిడి సాయిబాబా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. స్థానిక స్వర్ణ మందిరం, సుబ్బారాయుడు చెరువు వద్ద ఉన్న బాబా ఆలయం, ముమ్మిడివరం గేట్, విద్యుత్ నగర్ తదితర ప్రాంతాల్లోని షిరిడి సాయిబాబా ఆలయాలకు భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. తెల్లవారుజామునుంచి బాబా వారిని, దత్తాత్రేయునికి భక్తులు దర్శించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశేషంగా అలంకరణలు పూజలు, అభిషేకాలు చేశారు. సామూహిక అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రతిష్టాత్మకంగా జగనన్న సురక్ష కార్యక్రమం అమలు

## - రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస గోపాలకృష్ణ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 3, (ప్రభాతవార్త):** కులం, మతం, వర్గం, పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హత ఒక్కటే ప్రాతిపదికగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని, ఇంకా ఎవరైనా మిగిలిపోతే వారికి కూడా పథకాలు, సేవలు అందించాలనే ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార, పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస గోపాలకృష్ణ అన్నారు. సోమవారం కాజులూరు మండలం, ఆర్యవటం గ్రామంలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి వేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు. గత పది రోజులుగా గ్రామ సచివాలయం పరిధిలో ఇంటింటా సర్వే చేసి తీసుకున్న దరఖాస్తులను జగనన్న సురక్ష శిబిరంలో పరిష్కరిస్తున్న విధానాన్ని మంత్రి వేణుగోపాలకృష్ణ పరిశీలించారు. మొత్తం 1,011 సేవలకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన, పరిష్కారం జగనన్న సురక్ష శిబిరాల్లో జరిగాయి. మంత్రి వేణుగోపాలకృష్ణ స్వయంగా కొందరికి కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధ్రువీకరణ పత్రాలు, మ్యుటేషన్లు, ఆధార్‌కు ఫోన్ నెంబరు అనుసంధానం, సీసీఆర్‌సీ కార్డులు, కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన, కుటుంబ వివరాల్లో మార్పులు వంటి 11 రకాల సేవలను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. అదే విధంగా వివిధ పథకాలకు సంబంధించి ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే గుర్తించి వారికి కూడా ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. కులం, మతం, వర్గం, పార్టీలతో సంబంధం లేకుండా నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీ తనంతో సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి వేణుగోపాలకృష్ణ పేర్కొన్నారు. వైఎస్సార్ కాపునేస్తం, జగనన్న అమ్మ ఒడి తదితర పథకాల ద్వారా గ్రామానికి జరిగిన లబ్ధి వివరాలను వేణుగోపాలకృష్ణ వివరించారు. కార్యక్రమంలో జెడ్‌పీటీసీ సుబ్బారావు, ఎంపీపీ ఎం.భారతి మురళి, ఎంపీటీసీ ఈశ్వరి, తహసీల్దార్ సాయి సత్యనారాయణ, ఎంపీడీవో రతన్ రాజు, ఆర్యవటం గ్రామ సర్పంచ్ సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి : కలెక్టర్ కే.మాధవీలత




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 3, (ప్రభాతవార్త):** రానున్న ఏడాది సాధారణ ఎన్నికల ఏడాది కావున ఓటర్ల జాబితా సవరణ విషయంలో ఎన్నికల అధికారులు ఎంతో బాధ్యతతో కూడిన విధులను నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా కె.మాధవీలత స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల కమిషన్ నూతనంగా రూపొందించిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అప్లికేషన్ మరియు విధానంపై శిక్షణ అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ ఎన్నికల ఓటరు జాబితా కు చెందిన డేటా నమోదు విషయంలో నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్, సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. బూత్ లెవల్ ఆఫీసర్ ద్వారా ఇంటింటికీ ఓటర్ల ధృవీకరణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ మరియు పునః ఏర్పాటుపై క్షేత్ర స్థాయి పర్యటన చేసి అందుకు అనుగుణంగా నివేదిక అందచేయాలని అన్నారు. ఫార్మెట్ 1 నుండి 8 ఇఆర్వో, మరియు ఏఇఆర్వోలు వ్యక్తిగత బాధ్యత తీసుకుని రూపొందించాలని పేర్కొన్నారు. జిల్లా జనాభా లెక్కల ప్రకారం 18 ప్లస్ ఓటర్లకు ఓటు హక్కు కల్పించే విధంగా జనాభా నిష్పత్తి ప్రకారం ఓటు హక్కు కోసం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా జనాభా లెక్కల ప్రకారం లింగ ఓటర్ల జాబితా సవరణ సమయంలో లింగ నిష్పత్తిని కూడా సరి చూసుకోవాలని ఆదేశించారు. కొత్తగా అర్హత పొందిన 18–19 సంవత్సరాల వయస్సులో నమోదు శాతాన్ని పెంచడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. సర్వీస్ ఓటర్ల నమోదు, విదేశీ భారతీయ ఓటర్ల నమోదును పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. 18 ప్లస్ పిడబ్ల్యుడి ఓటర్ల ను జనాభా లెక్కల డేటాతో సరిపోవాలని తెలిపారు. ఓటరు జాబితాలో వ్యత్యాసాల తొలగింపు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారం వంటి వాటి యొక్క పూర్తి బాధ్యత ఆయా నియోజక వర్గ ఎన్నికల అధికారులదే అన్నారు. అనంతరం కేంద్ర ఎన్నికల కమిషన్ రూపొందించిన తాజా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అప్లికేషన్ మరియు విధానంపై శిక్షణ పై జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ అవగాహన కల్పించడం జరిగింది. జూలై 20లోగా పోలింగ్ కేంద్రాల పరిధిలోని బిఎల్‌వోలకు శిక్షణ పూర్తి చెయ్యాలని సూచించారు. బిఎల్‌వోలు జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు ఇంటింటి పరిశీలన పూర్తి చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ కె.దినేష్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# బుద్ధిని బోధనలు సమాజానికి మార్గదర్శకం : కలెక్టర్ హిమాన్షు శుక్లా

**అమలాపురం, జులై 3, (ప్రభాతవార్త):** గౌతమ బుద్ధుడు కాలం నాటి బుద్ధిజాన్ని నేటి సమాజంలో ప్రతి ఒక్కరు నమ్ముకుని శాంతియుతంగా జీవనాన్ని గడపాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రజలకు పిలుపు నిచ్చారు. సోమవారం ధమ్మ చక్ర పరివర్తన దినోత్సవాన్ని స్థానిక బుద్ధ విహార నందు అధికారులు ప్రజా ప్రతినిధులు, త్రిరత్న బుద్ధ విహార్ ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి జిల్లా కలెక్టర్ హిమాన్షు, త్రి రత్న బుద్ధ విహార్ రూప శిల్పి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, బుద్ధ విహార జనరల్ కార్యదర్శి డిబి లోక్ బుద్ధ విహార్ అధ్యక్షులు నాగా బత్తుల ప్రసాదు తదితరులు గజమాల అలంకరించి ఘనంగా నివాళులర్పించారు.



అదేవిధంగా బుద్ధ విగ్రహం వద్ద, జ్యోతి ప్రజ్వలన గావించి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని వేల సంవత్సరాల నాటి బుద్ధిజాన్ని నమ్ముకుని ఎంతోమంది గొప్ప వారందరూ పాటించి ఉన్నతంగా జీవించారన్నారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా బుద్ధిజం వైపు నడవడం జరిగిందని అలాంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరును కోనసీమ జిల్లాకు పెట్టడం ఎంతో గర్వకారణమన్నారు. అపూర్వమైన బుద్ధిజం రావడానికి అప్పట్లో పలు ఒత్తిడి, కలహాలు, బాధలు తారా స్థాయికి చేరుకోవడమే ప్రధాన కారణమన్నారు. అదేవిధంగా ఆధ్యాత్మికతపై ఆసక్తి కూడా కొత్త శిఖరాలకు చేరుకుందని, రెండు వేల ఐదు వందల సంవత్సరాలలో ధర్మ చక్రం పూర్తి చక్రం తిప్పుతుందని గౌతమ బుద్ధుడు ఆనాడే తెలియజేశాడన్నారు. మనం కూడా బుద్ధిజానికి దగ్గరగా ఉండి శాంతియుత జీవనాన్ని గడపాలని ఆయన స్పష్టం చేశారు. బుద్ధిజం మానవాళికి మోక్షం కలిగించడంలో ఎంతగానో దోహదపడుతుందని ఆయన తెలిపారు. మత విద్వేషాలు, విభేదాలు పరిష్కారం అయ్యే దిశగా బుద్ధిజం తీసుకు రావడం జరిగిందన్నారు. త్రి రత్న బుద్ధ విహార్ రూప శిల్పి మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ బుద్ధిజాన్ని ప్రతి ఒక్కరు ఆచరించి శాంతియుతంగా జీవించాలన్నదే తన అభిమతమని స్పష్టం చేశారు. అదేవిధంగా స్థానికం గా పట్టణంలో త్రి రత్న బుద్ధ విహార్ నెలకొల్పడం ద్వారా పురజనులకు మేలు చేకూర్చడం జరుగుతోంద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎస్. శ్రీధర్, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, డి.ఎస్.పి అంబికా ప్రసాద్ స్థానిక తాసిల్దార్ పి శ్రీ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

# గురువు మార్గాన్ని చూపిస్తాడు... ఆ మార్గంలో నడవడమే నీ పని : గురుస్వామి వెంకటేశ్వర్లు

## కొత్తపేటలో ఘనంగా జరిగిన శ్రీ వేణు దత్త సువర్ణలక్ష్మీ దాంపత్య వ్రతం



**కొత్తపేట, జులై 3, (ప్రభాతవార్త):** గురువు చెప్పే మాటలను చెవులతో కాదు మనసుతో వినాలని, గురువు చూపించిన మార్గంలో నడవడమే నీ పని అని గురుస్వామి వెంకటేశ్వర్లు అన్నారు. గురు పౌర్ణమి పర్వదినం సందర్భంగా కొత్తపేట కరణంగారి వీధిలో రాజరాజేశ్వరీ, శ్రీనివాసరావు దంపతులు స్వగృహం వద్ద సోమవారం శ్రీ వేణు దత్త సువర్ణలక్ష్మీ దాంపత్య వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి వెంకటేశ్వర్లు భక్తులకు హితబోధ చేసారు. గురువు తప్ప మరొక గతిలేదని అర్థం చేసుకుని ఆచరించగలిగితే సాధ్యం కానిదేదీ లేదన్నారు. గురువు ఎప్పుడూ పరమప్రేమ స్వరూపమేనని, గురువు నీ చేతిని పట్టుకోవాలంటే ఆ అర్హతను నువ్వు సాధించుకోవలన్నారు. శిష్యుని అభ్యున్నతి కోరేవాడు గురువేనని, గురువు ప్రసరించే ప్రేమశక్తిని అందుకునే స్థాయికి శిష్యుడు ఎదగాలని గురుస్వామి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువు మాత్రమే తనను ఉద్ధరించగలడని అనే పరిపూర్ణ విశ్వాసాన్ని కలిగి ఉండడమే శిష్యునికి ఆ స్థాయిని అందిస్తుందన్నారు. నీ సమస్యని ఖచ్చితంగా పరిష్కరించే శక్తి గురువులో ఉందని నువ్వు మనసా, వాచా, కర్మణా నమ్మితేనే సాధ్యమన్నారు. గురువుతో వాదన పనికిరాదని, గురువు దగ్గరకు వెళ్ళేటప్పుడు నీ బుద్ధి, తెలివితేటలను పక్కకు పెట్టాలన్నారు. నువ్వు లౌకికంగా అత్యున్నత విద్యావంతుడివికావచ్చు... కాని గురువు ముందు అనుక్షణమూ అక్షరాభ్యాసమే.. సమాజంలో నువ్వు అత్యధిక ధనవంతుడివి కావచ్చు... కానీ గురువు ముందు నువ్వు నిరుపేదవేనని, అధిక లౌకిక జ్ఞానం కలవాడివి కావచ్చు... అయినా గురువు ముందు పరమ అజ్ఞానివేనని గురుస్వామి తెలిపారు. గురువు ద్వారా తెలుసుకున్న విషయాలను మనస్సులో స్థిరంగా నిలుపుకోగలిగితే గురువు నీవాడవుతాడని గురుస్వామి వెంకటేశ్వర్లు హితభోద చేసారు. భగవాన్ శ్రీశ్రీశ్రీ రామదూత స్వామి కనిపించే దేవుడని, గురువును పట్టుకుంటే భగవంతున్ని చేరుకున్నట్లేనని తెలిపారు. అంతకుముందు రాజరాజేశ్వరీ, శ్రీనివాసరావు దంపతులచే శ్రీ వేణు దత్త సువర్ణలక్ష్మీ దాంపత్య వ్రతంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వట్టికూటి



ధరించిన పుణ్యదంపతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు గురు ఆశీస్సులు అందించి, తీర్థ ప్రసాదములు అందజేశారు.



# బోడసకుర్రులో (మాయమైన) ఐరన్ అయినవిల్లిలో ప్రత్యక్షం..!?


**అయినవిల్లి, జులై 3, (ప్రభాతవార్త):** వారు తలసుకుంటే దేనినైనా సరే మసిపూసి మారేడు కాయ చెయ్యగల నైపుణ్యం గల శక్తి వారిది... తిమ్మిని బమ్మి చేయగల సత్తా వారికుంది.తక్కవగా...అదీ నాశిరకంగా ఉన్న సరుకు ఏదైనా సరే వారికి కావాల్సిందల్లా వారు చేస్తున్న నిర్మాణ రంగంలో మూడొంతులు వారికి మిగలాల్సిందే...అలాగైతేనే వారు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లుగా రూపాంతరం చెంది మచ్చలేని కాంట్రాక్టర్లపై కూడా మచ్చ తెచ్చే కాంట్రాక్టర్లు వారు.అధికార పార్టీ అండదండలు వారికి పుష్కలంగా ఉండటంతో చోరీకి గురైన నాశిరకం ఐరెన్‌ను బరి తెగించి అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి అయినవిల్లి మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వం చేపడుతున్న బిల్డింగ్ నిర్మాణానికి ఉపయోగించినట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి.దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. అల్లవరం మండలం బోడసకుర్రు టిడ్కో గృహ సముదాయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి చేతివాటం ప్రదర్శించి సుమారు రూ. 25లక్షల విలువైన 36 టన్నుల ఐరన్ మాయం చేయటం అంబేద్కర్ కోనసీమ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.దీనిపై అల్లవరం పోలీసులకు మున్సిపల్ ఎఈ శ్రీధర్ ఫిర్యాదు చేయడంతో అసలు విషయం బయటకు తెలిసింది. మాయమైన ఐరన్ అంతా అయినవిల్లి మండలంలో ప్రత్యక్షమవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. మడుపల్లిలో ఇద్దరు కాంట్రాక్టర్లు, ముక్తేశ్వరంలో ఒక ఐరన్ షాపు నడుపుతున్న వ్యక్తి, ఇటుక బట్టీ యూనియన్‌లో కీలక పదవి చేస్తున్న వ్యక్తులకు ఈ ఐరన్ అమ్మినట్లు పోలీసుల విచారణలో తేలినట్లు తెలిసింది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సచివాలయాలు, ఆర్.బీ.కె, వెల్ నెస్ సెంటర్ల భవన నిర్మాణాలకు మడుపల్లి కాంట్రాక్టర్లు ఈ నాసిరకం దొంగ ఐరన్‌నే వాడారా అంటూ అయినవిల్లి మండల ప్రజలు చర్చించుకొంటున్నారు. ఇంత జరిగినా పంచాయతీ ఇంజనీర్లు, సచివాలయ ఇంజనీర్లు మొద్దునిద్రలో ఉన్నారా.. లేక వారిని ఆమ్యామ్యాలతో మమా అనిపించారా అన్న అనుమానాలు మండల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఘటనపై ఉన్నతాధికారులు మరింత లోతుగా విచారణ చేపట్టి ప్రభుత్వాన్ని మోసం చేస్తున్న కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా భారత క్రైస్తవ దినోత్సవం




**కొత్తపేట, జులై 3, (ప్రభాతవార్త):** కొత్తపేట ప్రవచన దేవుని సంఘం, యెరూషలేము చర్చిలో సోమవారం పాస్టర్ బిషప్ అబెద్నేగో ఆధ్వర్యంలో భారత క్రైస్తవ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసుక్రీస్తు శిష్యుల్లో ఒకడైన దిధుమ అనబడిన తొమా క్రీ.శ 52వ సంవత్సరంలో భారత దేశంలో కేరళ రాష్ట్రం నుంచి యేసు బోధనలు మన దేశానికి పరిచయం చేసారన్నారు. క్రీ.శ. 72వ సంవత్సరంలో జూలై 3వ తేదీన చెన్నైలో హత సాక్షులయ్యారన్నారు. ఈ సందర్భంగా దేశమంతటా ఈరోజు భారత క్రైస్తవ దినోత్సవం జరుపుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవ సహోదర సహోదరులు పాల్గొని భారత క్రైస్తవ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఆదిత్యలో గురుపౌర్ణమి వేడుకలకు సినీనటుడు సుమన్



**గండేపల్లి, జులై 3, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెంలో గురుపౌర్ణమి సందర్భంగా ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల శ్రీ శిరిడీ సాయి బాబా ఆలయంలో ఆదిత్య విద్యా సంస్థల అధినేతలు డా.నల్లమిల్లి శేషారెడ్డి, లక్ష్మీ రాజ్యం దంపతుల ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు, ప్రత్యేక హారతులతో పూజలు నిర్వహించారు. ప్రభాత సేవ, ఏకవార రుద్రాభిషేకం, హారతి, నీరాజన మంత్ర పుష్పం తదితర పూజా విధులు బాబాకు ప్రత్యేక అర్చన జరిపారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు సుమన్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా.ఎన్.సతీష్ రెడ్డి శృతి రెడ్డి దంపతులు, కార్యదర్శి ఎన్. కృష్ణ దీపక్ రెడ్డి, డా. సుగుణారెడ్డి దంపతులు మరియు ఆదిత్య యాజమాన్యం కుటుంబ సభ్యులు వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ప్రసాద్ శర్మ, శ్రీరామ్ శర్మ, ఆధ్వర్యంలో పూజా విధులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**పెదపూడి, జులై 3, (ప్రభాతవార్త):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లల మామిడాడ బోడా వారి వీధిలో గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. షిరిడి సాయిబాబాకి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మూర్తి ఆధ్వర్యంలో తెల్లవారుజామున కాగడా హారతితో ప్రారంభమైంది. అభిషేక పూజలు, మేడపాటి రామారెడ్డి కుటుంబ సభ్యులు యజ్ఞకర్తలుగా వ్యవహరించారు. 9 గంటలకు గ్రామ పురవీధుల్లో మంగళ వాయిద్యాలతో బాబా రథోత్సవం లయన్ ద్వారంపూడి వెంకటరెడ్డి (చింతపండు) చేతుల మీదుగా నిర్వహించారు. 11 గంటలకు భక్తులకు అన్న ప్రసాద వితరణ, సాయంత్రం ధూపహారతి, రాత్రికి భజన కార్యక్రమం అనంతరం సేజ హారతి తో బాబాకి గురు పౌర్ణమి వేడుకలు పూర్తవుతున్నాయని ఉత్సవ కమిటీ కన్వీనర్ సాయి సేవకులు లయన్ ద్వారంపూడి యువ రాజారెడ్డికి తెలిపారు. ఆలయ ప్రాంగణం సాయి నామస్మరణతో మార్మోగింది. భక్తులు స్వామిని దర్శించి అన్న ప్రసాదమును ప్రసాదమును స్వీకరించి తరించారు.

# ఆదిత్య ఈ-సెట్‌లో స్టేట్ 5, 6, 8, 8, 10వ ర్యాంక్

### - 100 లోపు 39 అత్యుత్తమ ర్యాంకులు -ఈ-సెట్‌లో ఆదిత్య విద్యార్థులు ప్రభంజనం



**గండేపల్లి, జులై 3, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ క్యాంపస్ నందు గల పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన ఆదిత్య విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ఈ-సెట్ లో ర్యాంకుల పంట పండించారు. ఏపీ ఈ-సెట్ 2023 పరీక్షా ఫలితాలలో స్టేట్ 5,6,8,8,10వ ర్యాంకుతో పాటుగా వందలోపు 39 ర్యాంకులను సాధించడం, విశేషం కె.రామ్ తేజ (సి.ఎస్.ఇ బ్రాంచ్ విద్యార్థి) రాష్ట్రస్థాయి 5వ ర్యాంక్, డి. మహేశ్వరి (ఈ.సి.ఇ బ్రాంచ్ విద్యార్థి) 6వ ర్యాంక్, పి. రమేష్ (సి.ఎస్.ఇ బ్రాంచ్ విద్యార్థి) 8వ ర్యాంక్, వి.ఎల్.వి.ఎస్. చరణ్ (ఈ.సి.ఇ బ్రాంచ్ విద్యార్థి) 8వ ర్యాంక్,డి.రమ్యశ్రీ (ఈ.సి.ఇ బ్రాంచ్ విద్యార్థి) 10వ ర్యాంక్ సాధించి రాష్ట్ర స్థాయి టాప్ 10లో 5 ర్యాంకులను కైవసం చేసుకున్నారని ఆదిత్య విద్య సంస్థల వైస్ చైర్మన్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. అలాగే వీటితో పాటు 13,15,17,18,24, 30,49,50 వంటి రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ర్యాంక్ లతో 50లోపు 13 ర్యాంకులతో పాటుగా మొత్తంగా 100లోపు 39 ర్యాంకులు ఆదిత్య సొంతం.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.టి. వి.ఎస్. కుమార్ మాట్లాడుతూ మొదటి సంవత్సరం నుండి ప్రత్యేక శిక్షణ ప్రత్యేక తరగతుల నిర్వహణ కారణంగా ఈ ఫలితాలు సాధించామని తెలిపారు. ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయి ర్యాంకు ల సాధనకు కృషిచేసిన అధ్యాపక సిబ్బందిని డా.శేషారెడ్డి, డా. సతీష్ రెడ్డి అభినందించారు. ఈ సమావేశంలో డీన్ ఎ.వి. మాధవరావు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

# తొలకరికి పంట కాలువలు, బోధులు శుభ్రపరచి రైతులకు సహకరించాలి : జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్

### - అధికారులకు రైతుల ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందచేత కార్యక్రమం



**ఆలమూరు, జులై 3, (ప్రభాతవార్త):** ఆలమూరు మండలంలోని పంట కాలవుల్లో ఎక్కడికక్కడ గుర్రపు డెక్క పేరుకుపోవడంతో రైతులు తొలకరి తీవ్ర ఇబ్బందులూ పడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు కొత్తపేట నియోజక వర్గం జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్. ఈ మేరకు సోమవారం నియోజక వర్గంలో ఆయన రైతులు, జనశైనికులతో కలిసి అనేక ప్రాంతాల్లో స్వయంగా కాలువల పరిస్థితి పర్యవేక్షించాచి అనంతరం నియోజక వర్గం ఆయా మండల అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. నీటితో ఉన్న పంట కాలువలు గుర్రపు డెక్కతో నిండిపోయి పచ్చని పార్కులని తలపిస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించు కొకపోవడం అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. వాస్తవానికి ప్రతి ఏడాది వేసవికాలంలో పంట కాలవలో పూడికతీతలు తీయించాలి కానీ ఈ శాఖకు నిధులు కేటాయించకపోవడంతో పంట కాలువలలో పూడికతీత అనేది జరగలేదు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఎక్కడికక్కడ పిచ్చి మొక్కలు పెరిగిపోయి తుమూ వద్ద ప్లాస్టిక్ వ్యర్థాలు చిక్కుకుపోయి నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతుంది అని ఇలా పంట కాలవలో గుర్రపు డెక్క పేరుకుపోవడంతో వందల ఎకరాలలో రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుంది అని అన్నారు. ఈ పూడికతీతను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వచ్చే కూలీలు ద్వారా కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను, కలుపు మొక్కలను తొలగించలనీ రైతులు ఆవేదన వ్యక్తం చేసినా ఎవరు ముందుకు వచ్చి స్పందించక పోవడం విచారకరం అన్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఈ సమస్యపై యుద్ధ ప్రతిపదికన తగు చర్యలు తీసుకోవాలని అధికారులను వినతి పత్రం అందజేశారు బండారు శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో భారీగా రైతుకు, నియోజక వర్గ జనసైనికులు పాల్గొన్నారు.

# చల్లబడిన వాతావారణం

**అయినవిల్లి, జులై 3, (ప్రభాతవార్త):** చినుకు కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న మండలవాసిపై వరుణుడు కరుణ చూపాడు. ఓ రకంగా ఈ ఏడాదికిదే తొలకరి అనిపించేలా సోమవారం వర్షం అయినవిల్లి మండలాన్ని వరుస జల్లులతో ముంచెత్తింది. వేసవి ప్రారంభమైననాటి నుంచి వర్షాకాలం ప్రారంభమై నెలరోజులు దాటినా నేటి వరకు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరైన మండల వాసులకు ఎట్టకేలకు కొంతమేర ఉపశమనం లభించినట్లయింది. కాస్త ఫరవాలేదనిపించినట్లుగా కురిసిన జల్లులతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడిపోయింది. సోమవారం సాయంత్రం నుంచి ఆకాశమంతా మేఘావృతం కావడంతో ఎప్పుడు వర్షం పడుతుందా...? వాతావరణం ఎప్పుడు చల్లబడుతుందా..? అని ఎదురుచూస్తున్న రైతుల ఆశ నెరవేరింది.మండలంలోని పరిసర ప్రాంతాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. దీంతో మండల కేంద్రమైన ముక్తేశ్వరం,తొత్తరమూడి నుంచి వయా కె.జగన్నాధపురం గ్రామాలు వెళ్ళే రోడ్డు మార్గంలో నీరు చేరడంతో ప్రయాణికుల రాకపోకలకు స్వల్ప అంతరాయం ఏర్పడింది. సాయంత్రం భారీ జల్లులు కురవడంతో పాటుగా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. దీంతో ఉద్యోగులు, విద్యార్థులు తమ ఇళ్లకు ఆలస్యంగా చేరుకున్నారు. ఒకపక్క వర్షం,



ఇంకోపక్క కాలినడకన వెళ్ళే మహిళలు, మరోపక్క బస్సు, ఆటోలు దిగేందుకు ప్రయత్నం చేసిన మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం వరకు ఎండలు దంచికొట్టగా సాయంత్రం ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఆహ్లాదకరంగా మారింది. వానాకాలంలోనూ 44 డిగ్రీల తీవ్రమైన ఎండలు, వడగాలులతో హడలిపోయిన మండల ప్రజలు సోమవారం వారం సాయంత్రం ఒక్కసారిగా మారిన వాతావరణంతో ఉపశమనం పొందారు.

# వాడవాడలా గురు పౌర్ణమి వేడుకలు



**అనపర్తి, జులై 3, (ప్రభాతవార్త):** అనపర్తి ఐ ఎల్ టి డి రోడ్డు బాబా నగర్ సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి హారతులు ప్రత్యేక పూజలు నిర్వహించి బాబా వారికి 36 రకాల పండ్ల రసాలతో, పుష్కర నదీ జలాలతో అభిషేకాలు లక్ష బిల్వార్చన, పుష్పార్చన శ్రీ లక్ష్మీ గణపతి సహిత శ్రీ దత్త సాయి హెూమాది క్రతువులు వేడుకగా జరిగాయి. ప్రముఖ వేద పండితులు రెడ్డి సురేష్ శర్మ పర్యవేక్షణలో ఉభయ గోదావరి జిల్లాలకు చెందిన పండితులచే శాస్త్రవేత్తంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన (రాజు గురు స్వామి) పడాల సత్తిరెడ్డి శ్రీమతి పద్మావతి దంపతులు నేతృత్వంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. గుడికి వచ్చిన యావన్మంది భక్తులు స్వహస్తాలతో బాబా వారికి అభిషేకం నిర్వహించుకున్నారు. అనంతరం భక్తులకు గురు పౌర్ణమి విశిష్టత సురేష్ శర్మ వివరించారు. అధిక సంఖ్యలో సాయిబాబా వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గురు పౌర్ణమి పురస్కరించుకుని పలువురు ప్రముఖులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ ప్రముఖులు నేత్ర వైద్యులు డాక్టర్ తేతలి సత్యనారాయణ రెడ్డి మస్తానమ్మ దంపతులు జడ్పీటిసి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి దంపతులు అయ్యప్ప స్వామి ఆలయ చైర్మన్ తేతల త్రినాధ రెడ్డి పడాల వేణు శ్రీ లక్ష్మీ దుర్గ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు కాంగ్రెస్ ఏఐసీసీ సభ్యుడు ఓలేటి మృతి




**యు.కొత్తపల్లి, జులై 3, (ప్రభాతవార్త):** సీనియర్ పాత్రికేయుడు కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి సభ్యుడు ఓలేటి రాయ భాస్కరరావు (65) సోమవారం గుండెపోటుతో స్వగృహంలోనే మృతి చెందారు. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తూ కాకినాడ మాజీ ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి యం యం పళ్ళంరాజుకు అత్యంత సన్నిహితుడు అయిన ఓలేటి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో రాజకీయ రంగంతో పాటు పాత్రికేయ వృత్తిని స్వీకరించారు. ఈ రెండు రంగాలలో నిస్వార్ధంగా అనేక సేవలు అందించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. భౌతిక కాయాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. పాండురంగారావు, పీసీసీ సభ్యులు మేడిది శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు తదితరులు సందర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## మురారిలో ఘనంగా గురుపౌర్ణమి - అన్న సమారాధన



**గండేపల్లి, జులై 3, (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం మురారిలో ఆదివారం గురుపౌర్ణమి పూజలు ఆలయ కమిటీ సభ్యులు గద్దె అబ్బన్న ఆట్రూ విశ్వనాథం, సేవా తాతారావు, సేవ తమన్నా, తుమ్మల చిన్నోడు, బోళ్ల దొరబాబుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ శిరిడీ సాయిబాబా ఆలయంలో విశేష అభిషేకాలు, ప్రత్యేక హారతులతో పూజలు నిర్వహించారు. ప్రభాత సేవ, ఏకవార రుద్రాభిషేకం, హారతి, నీరాజన, మంత్ర పుష్పం, తదితర పూజా విధులు బాబాకు ప్రత్యేక అర్చన జరిపారు. అనంతరం స్వామి వారిని గ్రామ పురవీధులలో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టి రాజా పురం గ్రామానికి చెందిన సాని పినీ సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారులు సాని పినీ రాజేంద్ర దంపతులు, స్వామివారికి, గురువులకు, సమాజ సేవలో పాల్గొన్న పాత్రికేయులను నూతన వస్త్రాలతో సత్కరించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నూతన ఎంఈఓ..1 గా షాలెంరాజు బాధ్యతలు



**ఆలమూరు, జులై 3, (ప్రభాతవార్త):** ఇటీవల ప్రభుత్వంవారు ఏర్పాటు చేసిన బదిలీల్లో భాగంగా ఎంఈఓ..1 గా పీ.షాలెం రాజు నూతనగా బాధ్యతలు స్వీకరిచారు. ప్రస్తుతం ఆయన మండపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ, రామచంద్రపురం డివైఈఓ ఎఫ్ఎసిగా కొనసాగుతూ బదిలీల్లో భాగంగా ఆలమూరు మండల ఎంఈఓ..1గా మండల విద్యాశాఖ కార్యాలయం నందు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎంఈఓ డి.మురళి సత్యనారాయణను నిడదవోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకి ప్రధానోపాధ్యాయులుగా బదిలీ చేశారు. ఈ సందర్భంగా షాలెంరాజు మాట్లాడుతూ మండల విద్యా వ్యవస్థ పై ప్రత్యేక నిఘా ఉంచి ప్రభుత్వం చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలుపరిచేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ మేరకు ఇటీవల ఎంఈఓ 2 గా బాధ్యతలు స్వీకరించిన పీవీ.సుబ్బరాజు, పలు ఉపాధ్యాయ సంఘాలు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం ఎన్. రాజు, వాకా గోవిందరాజు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేపూరు విరాట్ సాయి ఆశ్రమంలో ఘనంగా గురు పూర్ణిమ వేడుకలు




**కాకినాడ కలక్టరేట్, జూలై 2 (ప్రభాత వార్త):** కాకినాడ రూరల్ మండలం రేపూరు గ్రామంలో శ్రీ షిరిడి సాయి బాబా సేవా ఆశ్రమంలో 116 ఆడుగుల విరాట్ సాయి మందిరంలో గురు పూర్ణిమ సందర్బముగా వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది తెల్లవాకుజాము నుండి భక్తులు బాబా వారి దర్శనం కోసం క్యూ కట్టారు. వివిద ప్రదేశముల నుండి వేలాదిగా భక్తులు వచ్చి దర్శనం చేసుకున్నారు ఉదయం 5.15 నిముషాలకు కాగడా హారతీ 6 గంటలకు సుప్రభాతము తరు వాత అభిషేకం మద్యాహ్నం హారతి అయిన తర్వాత సాయంత్రం ఊరేగింపు నిర్వహించారు ఈ కార్య క్రమంలో భాగంగా ఉదయం 10.30 నిముషాల నుండి భక్తులకు అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగింది వేలాదిగా భక్తులు వచ్చి అన్న ప్రసాదాలు స్వీకరించి తరించారు.

## గురు పౌర్ణమి పండుగ శోభ



**సీతానగరం, జులై 3, (ప్రభాతవార్త):** గురుపూర్ణమి సందర్భంగా మండల వ్యాప్తంగా పలు సాయి ఆలయాల వద్ద పండుగ శోభ సంతరించుకుంది. ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు, అలంకరణలు, అన్నదానం, భజన కార్యక్రమాలతో పండుగ వాతావరణం చోటు చేసుకోగా పెద్ద ఎత్తున భక్తులు ఆయా గ్రామాల సత్యసాయి మందిరాలకు భక్తులు చేరుకుని స్వామి వారి ఆశీస్సులు పొందారు. రఘుదేవపురం గ్రామంలో సత్య సాయిబాబా ఆలయంలో 18వ వార్షికోత్సవం సందర్భంగా మన్యం గోపి ప్రసన్న దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రాపాక శ్రీరామనగరం సాయిబాబా ఆలయంలో పూజలు అనంతరం వడ్లమూరి రామరాజు ఆధ్వర్యంలో భారీ అన్నసమారాదన నిర్వహించారు. అనంతరం అఖండ సాయి నామ సంకీర్తన నిర్వహించారు. చిన్నకొండేపూడి, బొబ్బిల్లంక, కాటవరం, వెదుల్ల పల్లి తదితర గ్రామాల్లో ఆలయాల్లో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## గ్రామ గ్రామాన గురు పౌర్ణమి వేడుకలు



**మామిడికుదురు, జులై 3, (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పలు గ్రామాల్లో షిర్డీ సాయిబాబా మందిరాల్లో గురు పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. మామిడికుదురు బస్ షెల్టర్ వద్ద ఉన్న మందిరంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి, బాబాకు హారతులు ఇచ్చారు. అనేక రకాల పండ్లను సమర్పించారు.బాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పలువురు భక్త దంపతులు పూజా కార్యక్రమాల్లో కర్తలుగా పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ గౌస్ మొహిద్దీన్, సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు, పంచాయతీ కార్యదర్శి పి.ప్రసాద్ తదితరులు బాబా వారిని దర్శించుకున్నారు. మందిర కమిటీ, గ్రామస్తుల సహకారంతో భారీ స్థాయిలో అన్న సమారాధన జరిగింది.

## పాలిటెక్నిక్ కళాశాలలో ప్రధమ సంవత్సర ప్రారంభోత్సవ సభ



**యానాం, జులై 3, (ప్రభాతవార్త):** యానాం నియోజకవర్గం యానాంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రధమ సంవత్సర ప్రారంభోత్సవ సభ సోమవారం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ పి.వేలాయుధం అధ్యక్షతన జరిగిన సభలో యానాం ఇన్చార్జి పరిపాలనాధికారి, స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.భాస్కరరెడ్డి సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్ధి దశలోనే భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. ప్రతీ విద్యార్ధి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలన్నారు. చదువుతో పాటు మంచి పుస్తకాలు కూడా చదవాలని సూచించారు. ప్రిన్సిపాల్ పి.వేలాయుధం మాట్లాడుతూ చదువు ఆయుధం లాంటిదని, చదువు విషయంలో అశ్రద్ధ తగదన్నారు. పాలిటెక్నిక్ చదివిన ఎంతో మంది విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. తమ కళాశాల విధ్యార్ధులు మంచి ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. పుదుచ్చేరి రీజియన్ లోని ఇతర కళాశాలల కంటే తమ కళాశాల మెరుగైన ఫలితాలు సాధించారని అన్నారు. దీనికి అధ్యాపకుల కృషి కూడా ఉందన్నారు. కళాశాలలో అన్ని సదుపాయాలు ఉన్నట్టు తెలిపారు. విద్యార్థులకు ఇంకా మెరుగైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సభలో బహుమతులు అందించారు. సభలో అధ్యాపకులు రాజు, అమీరా బేగం, మట్టపర్తి మణికంత, జ్ఞాని వీరేంద్రనాథ్, ఎన్.ఎస్.ఎస్.అధికారి జయవీరన్, సూపరింటెండెంట్ సాధనాల బాబు తదితరులు మాట్లాడారు.

# పారదర్శకంగా సంక్షేమ పాలన



**పిఠాపురం, జులై 3, (ప్రభాతవార్త):** అవినీతి రహితంగా, అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తోందని, ఇందుకు ఏపీ టిడ్కో గృహాలు నిదర్శనమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. సోమవారం ఏపీ టిడ్కో, పిఠాపురం మున్సిపాలిటీ పరిది గోర్స రైల్వేగేటు వద్ద పీఎంఏవై (అర్బన్)–వైఎస్సార్ జగనన్న నగర్‌లో ఏపీ టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించే కార్యక్రమం పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి ఆదిమూలపు సురేష్.. కాకినాడ ఎంపీ వంగా గీత, ఏపీ టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, ఏపీ టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ చిత్తూరి శ్రీధర్, కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా తదితరులతో కలిసి తొలుత మురుగునీటి శుద్ధి యూనిట్‌ను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారుల టిడ్కో ఇళ్లను లబ్ధిదారులు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఇళ్లలోని సౌకర్యాలను పరిశీలించారు. తమ సొంతింటి కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి లబ్ధిదారులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ స్థానిక గోర్స రైల్వేగేటు సమీప పీఎంఏవై (అర్బన్)–వైఎస్సార్ జగనన్న నగర్‌లో మొత్తం 864 ఫ్లాట్లను లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్, తాగునీరు, డ్రెయిన్లు, మురుగునీటి శుద్ధి యూనిట్, సిమెంటు రోడ్లు.. ఇలా అన్ని సౌకర్యాలూ కల్పించినట్లు వివరించారు. సమాజంలో సొంతిల్లు అనేది గౌరవాన్ని ఇస్తుందని.. అలాంటి సొంతింటి కలను సాకారం చేస్తున్న ముఖ్యమంత్రికి లబ్ధిదారుల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు మొదటి వారం నాటికి రాష్ట్రంలో టిడ్కో లబ్ధిదారులకు అందించే ఫ్లాట్ల సంఖ్య లక్షకు చేరుతుందన్నారు. ఈ టిడ్కో గృహాల ప్రాంగణం రాబోయే రోజుల్లో టౌన్‌షిప్‌లుగా మారుతాయన్నారు. కమ్యూనిటీ హాళ్లు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు వంటివి ఇక్కడ ఏర్పాటవుతాయని వివరించారు. అన్ని విధాలా నివాసయోగ్యంగా బంధుమిత్రులతో హాయిగా జీవించడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుకు వెనకాడకుండా ఈ ఫ్లాట్లను నిర్మించామని, ఇంత మంచి వాతావరణంలో ఫ్లాట్లను తీర్చిదిద్ది లబ్ధిదారులకు అందించేందుకు శాసనసభ్యులు పెండెం దొరబాబు విశేష కృషిచేసినట్లు మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. కాకినాడ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ మాట్లాడుతూ ఎన్నో అవరోధాలను అధిగమించి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఫ్లాట్లను సిద్ధం చేసి లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. బలహీన వర్గాల గృహ నిర్మాణ రంగంలో గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నూతన చరిత్ర సృష్టించారని, తిండి కోసమే ఇబ్బంది పడే పేదలకు సొంత ఇల్లు అనేది కలని.. ఆ కలను సాకారం చేస్తున్నది గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, సమాజంలో పేదలు ఆత్మ గౌరవంతో బతకాలని, వారికి ఇంటి స్థలాలు, ఇళ్లు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హత ఒక్కటే ప్రాతిపదికగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. 75 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఎప్పుడూ లేని విధంగా పేదల కోసం పరితపిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఎంపీ వంగా గీత అన్నారు. ఏపీ టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 42వ ప్రాంతంలో ఈ రోజు టిడ్కో గృహాలను లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. పిఠాపురంలో అందజేసిన ఫ్లాట్లతో కలిపితే రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు లబ్ధిదారులకు అందజేసిన టిడ్కో ఫ్లాట్ల సంఖ్య 70 వేల మైలురాయిని దాటిందని పేర్కొన్నారు. 1.5 కి.మీ. మేర పైపులైను వేసి మరీ మంచినీటి సరఫరాకు వీలుకల్పించేందుకు శాసనసభ్యులు పెండెం దొరబాబు కృషిచేశారన్నారు. టిడ్కో గృహ సముదాయాల్లో రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు ఏర్పాటవుతాయని వెల్లడించారు. ఏపీ టిడ్కో మేనేజింగ్ డైరెక్టర్ చిత్తూరి శ్రీధర్ మాట్లాడుతూ 2019 నాటికి టిడ్కో ఫ్లాట్లలో 50 శాతం వరకు మాత్రమే పనులు పూర్తయ్యాయని.. ఇప్పుడు పూర్తిస్థాయిలో మౌలిక వసతులు ఏర్పాటు చేసి, నివాసయోగ్యంగా ఉండేలా తీర్చిదిద్ది లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్లను సైతం ఉచితంగా చేసి లబ్ధిదారులకు ఫ్లాట్లను అందిస్తున్నట్లు వెల్లడించారు. గౌరవ ముఖ్యమంత్రి రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల ఇళ్ల స్థలాల పట్టాలు అందించారని.. ఇది ఓ ప్రపంచ రికార్డు అని అన్నారు. కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి మహిళా పక్షపాతిగా వివిధ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కాకినాడ జిల్లాలో టిడ్కో ద్వారా 7,288 ఫ్లాట్లు మంజూరు అయ్యాయని.. వీటిలో 50% ఫ్లాట్లను లబ్ధిదారులకు ఇప్పటికే అందజేసినట్లు తెలిపారు. వచ్చే రెండు మూడు నెలల్లో కాకినాడ సిటీకి సంబంధించిన ఫ్లాట్లను లబ్ధిదారులకు అప్పగించనున్నట్లు వెల్లడించారు. పిఠాపురం పేజ్–1 ఏపీ టిడ్కో ప్రాజెక్టు విలువ రూ. 75.38 కోట్లని వివరించారు. నాణ్యతలో రాజీపడకుండా టిడ్కో ఫ్లాట్లను నిర్మించినట్లు, కుటుంబం హాయిగా జీవించడానికి అవసరమైన అన్ని వసతులు కల్పించడం జరిగిందన్నారు. తాగునీరు, విద్యుత్, డ్రెయినేజీ తదితర వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఒకవైపు నవరత్నాలు–పేదలందరికీ ఇళ్ల పథకం కింద జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తవుతుండగా.. మరోవైపు టిడ్కో ఇళ్లలో గృహప్రవేశాలు జరుగుతుండటంతో చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా తమ కుటుంబాలను తీర్చిదిద్దుకోవాలన్నారు. కాకినాడ జిల్లాలో నవరత్నాలు–పేదలందరికీ ఇళ్ల పథకం కింద 1,50,000 మందికి ఇళ్ల స్థలాల పట్టాలు అందించడం జరిగిందని..ఇప్పటికే 20 వేల ఇళ్లు పూర్తయి లబ్ధిదారులు నివాసం ఉంటున్నారని వివరించారు. ఈ రోజు టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందించేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు కలెక్టర్ డా. కృతికా శుక్లా పేర్కొన్నారు. పిఠాపురం శాసనసభ్యులు పెండెం దొరబాబు మాట్లాడుతూ కొంచెం ఆలస్యమైనప్పటికీ నివాసయోగ్యంగా ఫ్లాట్లను తీర్చిదిద్ది లబ్ధిదారులకు అందించాలనే లక్ష్యంతో కృషి చేశామని.. ఈరోజు అన్ని సౌకర్యాలూ ఉన్న ఫ్లాట్లను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తున్నారని పేర్కొన్నారు. నవరత్నాలు– పేదలందరికీ ఇళ్ల పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల ఇళ్ల స్థలాల పట్టాలు అందించారని.. ఒక్క పిఠాపురంలోనే 22 వేల పట్టాలు అందించినట్లు వివరించారు. తొలిదశలో 13,500 ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రికి పిఠాపురం నియోజకవర్గం ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. మేనిఫెస్టోలో చెప్పిన వాటిలో 99 శాతం మేరకు ముఖ్యమంత్రి అమలుచేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మంత్రి ఆదిమూలపు సురేష్.. ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి లబ్ధిదారులకు తాళాలను రిజిస్ట్రేషన్ పత్రాలను అందించారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, ఛైర్మన్లు, కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఏపీ టిడ్కో డైరెక్టర్లు కానూరి నాగేశ్వరి, ప్రతివాడ రాఘవరావు, ఖండాపు గోవిందరావు, ఏపీ టిడ్కో ఈఈ పొట్ల రీటా, మెప్మా పీడీ బి.ప్రియంవద, స్థానిక ప్రజా ప్రతినిధులు, టిడ్కో అధికారులు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.


## షిరిడి సాయినాధునికి మకర తోరణం, గొడుగు బహూకరించిన మల్లాడి

**కాకినాడ రూరల్, జులై 3, (ప్రభాతవార్త):** కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం గ్రామం తారకరామా కాలనీలో శ్రీ లక్ష్మీ బాలగణపతి ఆలయం నందు వేంచేసి ఉన్న షిరిడి సాయినాధునికి మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ మల్లాడి రాజేంద్ర ప్రసాద్ మకర తోరణం, గొడుగు బహుకరించారు. గురు పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని సాయినాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒక ప్రకటనలో మీడియాతో మాట్లాడుతూ మకర తోరణం, గొడుగు బహుకరించడం నా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాను అని తెలిపారు. సాయినాధుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు



దేవల్ల లక్ష్మణ శాస్త్రి, చావలి కౌశిక్ శర్మ, బమ్మిడిపాటి సుదర్శన్ శర్మ, చావలి తేజ శర్మ, బలిజేపల్లి సాయి కిరణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో దుర్గాదేవి



**అనపర్తి, జులై 3, (ప్రభాతవార్త):** మండల పరిధిలో గల చిన పొలమూరులో వేంచేసియున్న అభయ గణపతి, విజయదుర్గా దేవి ఆలయంలో ఆషాఢమాసం సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. గురు పూర్ణిమ సందర్భంగా ఆలయ కమిటీ సహకారంతో ప్రముఖ ఉపాధ్యాయురాలు దాసరి నాగమణి ఆధ్వర్యంలో వివిధ రకాల రంగులు, పువ్వులు, కరెన్సీ నోట్లతో అమ్మవారిని అందంగా అలంకరించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు జరిపించుకున్నారు.

## రెడ్ క్రాస్‌లో చేరిన 30 మంది



**సీతానగరం, జులై 3, (ప్రభాతవార్త):** మండల రెడ్ క్రాస్ ఛైర్మన్ పెదపాటి రమేష్ బాబు ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సంస్థలో 30మంది సభ్యులు చేరారు. ముఖ్య అతిథిగా జిల్లా కోర్డినేటర్ ప్రకాష్ కుమార్ సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ గ్రామంలోనూ రెడ్ క్రాస్ సభ్యత్వనమోదు ఉంటుందని అన్నారు. డాక్టర్ రాజు, గ్రామీణ నీటి సరఫరా విభాగం జేఈ అవినాష్, ఎంపీపీ గుర్రాల జోష్న, మాజీ జెడ్పిటిసి పంచ చంద్ర భాస్కరరావు, వలవల వెంకటరాజు, ఉపాధ్యాయులు కర్నూలు సతీష్ బాబు, పెదపాటి ప్రసాద్, సీతానగరం ఉప సర్పంచ్ ద్వారంపూడి రామకృష్ణ, అంబటి రమణ, దాకే రఘు, వలవల వల్లి, మట్ట మునియ్య, గుల్లి దామోధర్, కంకటాల ప్రసాద్, జయవరపు గంగరాజు, సిహెచ్ సత్తిబాబు తదితరులు రెడ్ క్రాస్ సభ్యత్వం తీసుకున్నారు. రెడ్ క్రాస్ సభ్యులు సత్యం రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నరసన్న హుండీ లెక్కింపు



**సఖినేటిపల్లి, జులై 3, (ప్రభాతవార్త):** అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి హుండీల లెక్కింపు సోమవారం జరిగింది. 106 రోజులకుగానుప్రధాన ఆలయ హుండిలు మరియు గుర్రలక్క అమ్మవారి హుండీ ద్వారా రూ.38,53,550/- అన్నదానం హుండిల ద్వారా రూ. 77,961/- మొత్తం రూ. 39,31,511 వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.4 గ్రాముల బంగారు కాయిన్ మరియు పలు దేశాల విదేశీ కరెన్సీ వచ్చినట్లు దేవదాయ శాఖ తనిఖీదారు జే. రామలింగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బైరా నాగరాజు ,సర్పంచ్ కొండా జాన్ బాబు, ఆలయ సహాయ కమీషనర్ వి సత్యనారాయణ, అధిక సంఖ్యలో భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టేట్ క్యారమ్స్ ఎంపైర్ పరీక్షలో విజయం సాధించిన రామకృష్ణ, మోహన్



**యానం, జులై 3, (ప్రభాతవార్త):** యానం నియోజకవర్గం యానం స్టేట్ క్యారమ్స్ ఎంపైర్ పరీక్షలో వ్యాయామ ఉపాధ్యాయులు చింతం రామకృష్ణ, ఇందుగుల వెంకట కృష్ణ మోహన్ విజయం సాధించారు. ఈ సంవత్సరం ఏప్రిల్ నెలలో పుదుచ్చేరి ఐ మెచ్యూర్ క్యారమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యారమ్స్ ఎంపైర్ పరీక్ష నిర్వహించగా వారు ఇరువురు పాసయ్యారు.ఈ సందర్భంగా ఎంపైర్ అసోసియేషన్ ద్వారా సర్టిఫికెట్లు అందజేశారు. స్టేట్ క్యారమ్స్ టోర్నమెంట్స్‌కు స్టేట్ ఎంపైర్‌గా ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇరువురిని వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అభినందనలు తెలిపారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**కాత్రేనికోన, జులై 3, (ప్రభాతవార్త):** కాత్రేనికోన గ్రామ దేవత శక్తి స్వరూపిణి శ్రీ మావుళ్ళమ్మ తల్లి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తొలుత విఘ్నేశ్వరుని పూజ అనంతరం బాబా వారికి పంచామృతాలు, వివిధ పళ్ళ రసాలు, గంధం విభూది, వివిధ సుగంధ ద్రవ్యాలతో మహిళలందరూ బాబా వారికి అభిషేక కార్యక్రమాన్ని చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పనికాంత శాస్త్రిఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నమ్మక పురుష సూక్త విధానంగా బాబా వారికి అభిషేక కార్యక్రమాలు నీరాజనమంత్ర పుష్పాలు అనంతరం వేద స్వస్తి, ఆశీర్వచనము నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని బాబా వారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆణివిళ్ళ సాయిబాబా, రామకృష్ణ పరమహంస, వేదుల శ్రీనివాస్, గ్రంధి రాంప్రసాద్, మంత్రి ప్రగడ శ్రీనివాస్, సంసాని పాండురంగా రావు, తాతపూడి గోపి, చెరుకు నాగ శ్రీకృష్ణ, చెరుకు బుజ్జి, గ్రంధి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మఒడితో అందరికి చదువు




**అనపర్తి, జులై 3, (ప్రభాతవార్త):** నియోజకవర్గ కేంద్రమైన అనపర్తిలో తేతలి రామిరెడ్డి మంగయమ్మ కళావేదిక వద్ద 4వ విడత అమ్మ ఒడి పథకాన్ని అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అనపర్తి గ్రామంలోనే అమ్మ ఒడి పథకం ద్వారా విద్యార్థుల తల్లుల ఖాతాలలో రూ 2 . 83 కోట్ల మేర జమ చేయడం జరుగుతుందని, రాష్ట్రంలో ఏ ఒక్క విద్యార్థి చదువుకు పేదరికం అడ్డు కాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమ్మఒడి పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, అనపర్తి టౌన్ అధ్యక్షుడు రంగంపేట మండలం ఇన్చార్జి నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణ రెడ్డి, జడ్పీటిసి సత్తి గీత వరలక్ష్మి వెంకటరెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ (బుజ్జి), రాష్ట్ర సేవాదళ్ విభాగ సెక్రటరీ, ఉప సర్పంచ్ చిర్లా వీర రాఘవ రెడ్డి, వైస్ ఎంపీపీ కర్రి ఏసుదాసు అనపర్తి గ్రామ సర్పంచ్ వారా కుమారి, బీసీ బట్ట రాజు కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముఖ చిట్టి రాజు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, విద్యా కమిటీ చైర్మన్లు గ్రామంలోని అన్ని స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి, మండల అభివృద్ధి అధికారి, అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శాకాంబరిదేవిగా దర్శనమిచ్చిన శ్రీ విజయ కనకదుర్గ



**అంబాజీపేట, జులై 3, (ప్రభాతవార్త):** ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని అంబాజీపేట పశువుల మార్కెట్ వద్ద వేంచేసియున్న శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారు శాకాంబరి దేవిగా భక్తులకు సోమవారం దర్శనమిచ్చారు. స్థానికులు, భక్తులు సమకూర్చిన వివిధ రకాల కూరగాయలతో ఆలయ అర్చకులు చంద్రమౌళి సూర్య కామేశ్వరశర్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. గ్రామ ఆడపడుచులు, మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదము పంపిణీ చేశారు.

# జగనన్న సురక్ష కార్యక్రమానికి అనూహ్య స్పందన : చిట్టిబాబు




**మామిడికుదురు, జులై 3, (ప్రభాతవార్త):** గ్రామ సచివాలయాల వద్ద నిర్వహిస్తున్న జగనన్న సురక్ష పథకానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు.సోమవారం మండలంలోని నగరం గ్రామంలో 1,2 సచివాలయాలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామ ప్రజలకు పలురకాల ధ్రువపత్రాలను అందించారు. అనంతరం చిట్టిబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఏదైనా ఒక సర్టిఫికేట్ కావాలంటే ఆఫీసుల చుట్టూ తిరగవలసి వచ్చేదని కాని జగనన్న పాలనలో వాలంటీర్ల ద్వారా 11 రకాల ధ్రువపత్రాలు ఉచితంగా పొందే అవకాశం కల్పించడం హర్షణీయం అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ జాలెం రమణ కుమారి, జేసిఎస్ కన్వీనర్ జక్కంపూడి వాసు, ఎంపీటీసీ జాలెం అనూష, తహశీల్దార్ రియాజ్ హుస్సేన్, ఎంపిడిఓ కె.వెంకటేశ్వరరావు, కార్యదర్శులు తాడి ఏసుబాబు, సీహెచ్. నీలిమ, గ్రామ వాలంటీర్లు, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

**చాగల్లు, జులై 3, (ప్రభాతవార్త):** తూర్పుగోదావరి జిల్లా స్థానిక చాగల్లు గ్రామంలో ఇందిరమ్మ కాలనీ నందు గత కొన్ని సంవత్సరాలుగా నీటి కుళాయి మరియు రహదారి సమస్య వెంటాడుతూనే ఉంది.. ప్రభుత్వాలు మారిన సమస్య పరిష్కారం కావడం లేదు.. ఇందిరమ్మ కాలనీ వాసుల ఆవేదన బాధను చూసి వెంటనే జిల్లా బిజెపి నాయకులు మరియు మండల నాయకులు కలిసి సోమవారం నాడు జిల్లా కలెక్టర్ మాధవి లతకి ఇందిరమ్మ కాలనీ వాసులు పడుతున్న అవస్థలు బాధలను వివరిస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి నాయకులు మాట్లాడుతూ కొళాయి మరియు నీటి సమస్య అలానే రహదారుల సమస్య గురించి వివరంగా కలెక్టర్కు తెలియజేయడం జరిగిందని తెలిపారు. అలానే ప్రజలు కూడా ఎవరో వస్తారో ఏదో చేస్తారని చూడకుండా ధైర్యంగా ముందుకు వెళ్లి అధికారులు ప్రశ్నించే రోజు రావాలని తెలిపారు. చివరగా ఇందిరమ్మ కాలనీలో ఎదుర్కొంటున్న సమస్య



లను వీలైనంత మట్టికి త్వరితన అన్ని సమస్యలను పరిష్కరించేలా కృషి చేస్తానని కలెక్టర్ మాధవి లత హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల నాయకులు అయిన దత్తు, నాగేంద్ర, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# గురు విశ్వస్ఫూర్తి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు



**కాకినాడ రూరల్, జులై 3, (ప్రభాతవార్త):** ఆధ్యాత్మిక విశ్వ గురువు సైంటిఫిక్ సెయింట్ శ్రీ శ్రీ శ్రీ గురు విశ్వ స్ఫూర్తి వారి దివ్య ఆశీస్సులతో తిమ్మాపురం ప్రజ్ఞ ఫంక్షన్ హాల్‌నందు కాకినాడ స్ఫూర్తి కుటుంబ సభ్యులచే ఆధ్యాత్మిక వైభవంగా గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆరు గంటలకు ధ్యాన మనో ప్రస్తాన శిబిరాన్ని ఏర్పాటు చేసి గురుపాదపూజ, ఓంకారం, తొమ్మిది సార్లు మూల మత్రోచ్చారణతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆదిగురు యోగా పీఠాధిపతి సద్గురు సచ్చిదానంద యోగి,ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధిపతి తరపట్ల సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి గురు దేవులను అహ్వానిచారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు సచ్చిదానంద యోగి ప్రసంగిస్తూ అజ్ఞానము అను చీకటిని పారద్రోలి జ్ఞానమునే వెలుగును ఇచ్చేవారే గురువు అని గురువు యొక్క గొప్పతనాన్ని వివరించారు. తరపట్ల సత్యనారాయణ మాట్లాడుతూ శిష్యుడు స్థానం గురువుది కారాదని, గురువు స్థానం శిష్యుడు ధ్యేయం కావాలని అన్నారు. మానవులు ఈర్ష్య, స్వార్థం విడనాడాలని అప్పుడే గురుతత్వం బాధపడుతుందని పేర్కొన్నారు. అనంతరం కాకినాడ స్ఫూర్తి కుటుంబ సభ్యులు సద్గురు సచ్చిదానంద యోగ గురువులను దుస్సాలువా వేసి మెమెంటోతో ఘనంగా సత్కరించారు. చిన్నారి త్రినయని నృత్యం స్ఫూర్తి కుటుంబ సభ్యులను ఎంతగానో ఆకట్టుకుంది. సభ అనంతరం స్ఫూర్తి కుటుంబ సభ్యులు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి కుటుంబ ట్రస్టి వి.సదా శివ, రంగరాయ మెడికల్ కాలేజీ సైకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ మొహ్మద్ నాజీయ ఫరా, అధిక సంఖ్యలో స్ఫూర్తి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నవరత్నాల హామీల అమలులో వైసీపీ ప్రభుత్వం విఫలం

### - మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణమూర్తి


**కాకినాడ రూరల్, జులై 3, (ప్రభాతవార్త):** ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నవరత్నాల పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి ఆరోపించారు. టీడీపీ మండల నాయకులు ఆధ్వర్యంలో సోమవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం వేళంగిలోని కొప్పిశెట్టి వారి పేటలో నిర్వహించిన భవిష్యత్‌కు గ్యారెంటీ, "వస్తున్నా- మీ గ్రామానికి - మీ అనంతలక్ష్మి" కార్యక్రమానికి అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజావేదిక కూల్చివేత నుంచి నేటి వరకు సీఎం జగన్ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్నారన్నారు. వైసీపీ పాలనలో ఏ వర్గం ప్రజలు కూడా సంతృప్తిగా లేరన్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి, నాలుగేళ్ల తర్వాత ఇప్పుడు జీపీఎస్ ఇస్తామంటూ జగన్ గారడీ చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం పెద్ద మొత్తంలో ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. బూత్ స్థాయిలో టీడీపీ నేతలు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను కోతపెట్టి అమలు చేస్తున్నారన్నారు. వృద్ధాప్య పింఛన్ రూ.3 వేలు చేస్తానని చెప్పి, నాలుగు సంవత్సరాల తరువాత కూడా రూ.2,750 ఇస్తున్నారన్నారు. అమ్మ ఒడి ఇంట్లో ఒక్కరికే ఇస్తున్నారంటే రెండో విద్యార్థి చదువు మాన్పించమనే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నా అందరికి అమ్మఒడి అమలు చేస్తామన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్‌లు ఉచితంగా ఇస్తామన్నారు. వైసీపీ పాలనలో బీసీలపై దాడులు పెరిగాయని పేర్కొన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు ప్రత్యేకంగా రక్షణ చట్టం అమలు చేస్తామన్నారు. ఇంటింటికీ కొళాయి అంటూ వైసీపీ నేతలు ప్రకటనలకే పరిమితమయ్యారు




తప్పితే ఎక్కడా ఆచరణకు నోచుకోవడం లేదన్నారు. వైసీపీ పాలనలో ఒక్క పక్కా గృహమైనా నిర్మించారా అని వారు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో టీడీపీ ప్రకటించిన మేనిఫెస్టోపై సర్వత్రా ప్రజలు ఆసక్తి చూపుతున్నారన్నారు. వైసీపీ రాక్షస పాలనకు స్వస్తి పలకాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికలలో రాష్ట్రంలో అన్ని స్థానాల్లో టీడీపీ విజయం సాధించే విధంగా నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి చంద్రబాబునాయుడును సీఎంగా చేయాలన్నారు. చంద్రబాబును అవమాన పరిచిన అసెంబ్లీలోకి వచ్చే ఎన్నికల తరువాత గౌరవంగా అసెంబ్లీలోకి పంపించే విధంగా టీడీపీని గెలిపించాలన్నారు. నారా లోకేష్ పాదయాత్రకు వైసీపీ నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా విజయవంతంగా ముందుకు సాగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మేడిశెట్టి సత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ కర్రి వెంకటరాజు, మేడిశెట్టి పట్టాభి, మేడిశెట్టి దుర్గారావు, కాకరపల్లి వెంకటరావు, దొడ్డి జనార్ధన్, కోసూరి ఈశ్వరరావు, యనమదల శ్రీను, గుల్లింకల సూరిబాబు, పలివెల జానకి రామయ్య, గరగ రామారావు, వాసంశెట్టి సత్తిబాబు, వై.సుకుమార్, చాత్రాతి సాయిబాబు, మద్దూరి స్వామి, బొజ్జ భవాని సాంబశివరావు, పలివెల గాయత్రి, పిల్లి విజయ్ గోపాల్, పెమ్మాడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# స్పందన విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు

### - అర్జీలు స్వీకరించిన కమిషనర్



**కాకినాడ సిటీ, జులై 3, (ప్రభాతవార్త):** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల వినతులు స్వీకరించారు టౌన్ ప్లానింగ్, పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, సహా వివిధ విభాగాలకు సంబంధించి కమిషనర్‌కు 10 వినతులు ప్రజలు అందజేశారు. ఆయా విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న వివిధ విభాగాధిపతులను కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్యం, త్రాగునీరు కోసం, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ, పెన్షన్, ఇంటి స్థలాలు కోసం విభాగాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఒక్క అర్జీకి నాణ్యమైన పరిష్కారాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. నగరపాలక సంస్థ కార్యాలయం వరకు రాలేని ప్రజలు స్థానికంగా ఉండే సచివాలయాల్లో కూడా దరఖాస్తులు అందజేయవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు, స్మార్ట్ సిటీ ఎస్సీ సత్యకుమారి డిసిపి కె.హరిదాస్ ఏసిపి కె వి నాగ శస్త్రాబు, ఎం హెచ్ ఓ డాక్టర్ పృధ్వి చరణ్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్ డిఇలు, విఈలు, 101 సచివాలయం సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధులను సర్పంచ్‌ల ఖాతాలో జమ చేసే వరకు పోరాటం

### ఉమ్మడి తూర్పు జిల్లా సర్పంచ్‌ల సమైక్య అధ్యక్షురాలు శాంతకుమారి



**అంబాజీపేట, జులై 3, (ప్రభాతవార్త):** గ్రామాల అభివృద్ధి చెందితే రాష్ట్రాలు బాగుంటాయి.. రాష్ట్రాలు అభివృద్ధి చెందితే దేశం బాగుంటుంది.. గ్రామ స్వరాజ్యం పంచాయితీలతోనే సాధ్యమని, గ్రామాల అభివృద్ధి కోసం ఆర్థిక సంఘం ద్వారా కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం తన సొంత అవసరాల కోసం వాడుకోవడం దారుణమని,14,15 ఆర్థిక సంఘం నిధులను సర్పంచులు ఖాతాల్లో వెంటనే జమ చేయాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచుల సమాఖ్య అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతకుమారి డిమాండ్ చేశారు. మా నిధులు మాకివ్వాలంటూ.. పంచాయతీరాజ్ కమిషనర్‌ని అడిగేందుకు సోమవారం విజయవాడ వెళ్లిన సర్పంచ్‌లను అరెస్ట్ చేయడం అత్యంత దారుణమన్నారు. రాష్ట్రంలోని 12,918 గ్రామపంచాయతీలకు 14,15 ఆర్థిక సంఘం విడుదల చేసిన రూ.8,660 కోట్లను గ్రామ సర్పంచుల సంతకం లేకుండా సర్పంచ్ల ఖాతాలలోని నిధులను దారి మళ్లించి రాష్ట్ర ప్రభుత్వం తన సొంత అవసరాలకు వాడుకుందన్నారు.2022-23 ఆర్థిక సంవత్సరానికి విడుదల చేసిన రూ.2010 కోట్లు, 2023-24 ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రావలసిన రూ.2020 కోట్లు, మొత్తం కలిపి రూ.12,690 కోట్లను తక్షణమే సర్పంచుల ఖాతాలో జమ చేయాలని శాంత కుమారి డిమాండ్ చేశారు. సర్పంచిలకు, ఎంపీటీసీ సభ్యులకు నెలకు రూ.15 వేలు గౌరవ వేతనం ఇవ్వాలని, గ్రామ వాలంటరీ వ్యవస్థను పంచాయతీల అధీనంలోకి తీసుకు రావాలని కోరారు. 14, 15 ఆర్థిక సంఘం ద్వారా గ్రామ పంచాయతీలకు రావలసిన రూ.12, 690 కోట్లను సర్పంచుల ఖాతాలో జమ చేసే వరకు రాజీలేని పోరాటం చేస్తామని, గల్లీ నుండి ఢిల్లీ దాకా ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి మా నిధులను మేము సాధించుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వాన్ని మరోసారి హెచ్చరిస్తున్నామని శాంత కుమారి తెలిపారు.

## ఎకరాల్లో వరి నారుమళ్లు

**అమలాపురం రూరల్, జులై 3, (ప్రభాతవార్త):** ఖరీఫ్ వరి సాగుకు సంబంధించి అమలాపురం రూరల్ మండలంలో ఇప్పటివరకు 1250 ఎకరాల్లో వరి నారుమళ్లు వేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి కె ధర్మ ప్రసాద్ తెలిపారు. పంట కాలువలకు సాగునీరు ఆలస్యమైనందున రైతులు నారుమళ్లు వేసుకునేందుకు చొరవ తీసుకోవడం లేదన్నారు. మండలంలోని 22 గ్రామాల్లో మొత్తం 5200 ఎకరాల్లో వరి సాగు చేసుకునేందుకు అనువుగా ఉందన్నారు. అయితే కాలువలకు సాగునీరు సరైన సమయంలో రాకపోవడంతో నెమ్మది నెమ్మదిగా నారుమళ్లు వేసుకుంటున్నారన్నారు. ఒకటి రెండు రోజుల్లో పూర్తిగా వరి నారుమళ్లు వేసుకునే అవకాశం కనిపిస్తుందని ఏవో ధర్మ ప్రసాద్ వివరించారు. అంతేకాకుండా తొలుత నారుమళ్ళు వేసిన రైతులంతా జూలై నెలలో వరి నాట్లు కూడా వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

Print and Published Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajahmahendravaram - 533 103, Phone : 2469407, 2469408, RNI No. 64863/96, Editor: Damerla Sai Baba, Responsible for election of News-under the PRB Act. Regd.No. H/SD/337/90-11 Air Surcharge : Delhi : 40Ps

# నాలుగోసారి బ్లాక్‌బస్టర్ కాంబినేషన్

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి, అల వైకుంఠపురములో సినిమాలు రూపొందాయి.. ఈ మూడు సినిమాలు కూడ ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే.. గురుపూర్ణిమ సందర్భంగా వీరి కలయికలో నాలుగో సినిమా ప్రకటన వచ్చింది.. ఈసారి ఈ కలయిక తెలుగుప్రేక్షకులతోపాటు ప్రపంచ సినీ ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది.. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ ప్రొడక్షన్ నెం8కోసం ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, త్రివిక్రమ్‌తో మరోసారి జతకట్టారు.. వీరి కలయికలో ఇపుడు ఈ సంస్థ



నాలుగో సినిమాను మరింత భారీస్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్మించనున్నారు. గీతా ఆర్ట్స్ ఇపుడు ఈచిత్రం నిర్మాణంలోనూ భాగం అవుతుంది..ఈచిత్రాన్ని పద్మశ్రీ అల్లు రామలింగయ్య , శ్రీమతి మమత సమర్పణలో హారిక అండ్ హాసిని క్రియేషన్స్, గీతా ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈసందర్భంగా సోమవారం అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేశారు. నటీనటులు, ఇతర వివరాలను యూనిట్ త్వరలో వెల్లడించనుంది.

# ప్రభాస్ 'సలార్' టీజర్ రిలీజ్ డేట్

దేశవ్యాప్తంగా ఇండస్ట్రీలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూవీ 'సలార్'.. పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిలింస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న భారీ బడ్జెట్ చిత్రమిది.. ఈసినిమా అనౌన్స్‌మెంట్ చేసిన రోజు నుంచి అందరిలోనూ మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. ఈ క్రమంలో మేకర్స్ సలార్ టీజర్‌ను జూలై 6న ఉదయం 5.12 గంటలకు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు.. ఈ ఏడాదిలో విడుదల అవుతున్న బిగ్గెస్ట్ మూవీస్‌లో సలార్ ఒకటి.. టీజర్‌ను అన్నిభాషల్లో విడుదల చేయనున్నారు. ఇపుడు మా



బ్యానర్ నుంచి ప్రభాస్ హీరోగా మరో భారీ బడ్జెట్ సినిమా సలార్‌ను రిలీజ్ చేస్తున్నామని, ఈ సినిమా సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తుందనటంలో సందేహం లేదన్నారు.. ఈ మెగా యాక్షన్ ప్యాక్డ్ మూవీ టీజర్‌ను చూడటానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలుసని, దాన్ని రిలీజ్ చేయటానికి సిద్ధంగా ఉన్నామని హోంబలే ఫిలింస్ ప్రతినిధులు తెలిపారు. పృధ్వీరాజ్ సుకుమార్, శ్రుతిహాసన్, జగపతిబాబు తదితరులు ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం సెప్టెంబర్

# సుకుమార్‌చే 'పొక్కిలి' పోస్టర్

వి ఆర్‌జిఆర్ మూవీస్ నిర్మాణ సంస్థ ప్రముఖ యాక్టింగ్ గురు 'మహేష్ రంగిమల్ల'ను దర్శకుడిగా పరిచయంచేస్తూ నిర్మిస్తున్న చిత్రం పొక్కిలి.. ఈ చిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్, పోస్టర్ లాంచ్ కార్యక్రమం ప్రముఖ దర్శకుడు సుకుమార్ చేతులమీదుగా జరిగింది. అనంతరం సుకుమార్ మాట్లాడుతూ, కొత్తగా ట్రై చేస్తున్న ఇలాంటి కాన్సెప్ట్ ఓరియెంటెడ్ సినిమాలకు ఇపుడు మంచి ఆదరణ లభిస్తోందని అన్నారు.



పొక్కిలి క్లైమాక్స్ , 2 సాంగ్స్ షూటింగ్ మినహా షూటింగ్ పూర్తయిందని దర్శక,నిర్మాతలు తెలిపారు. కెమెరామెన్ జయపాల్ నిమ్మల అద్భుతమైన ఫొటోగ్రఫీ విజువల్స్‌తో పాటు మంచి విలువలతో కూడిన స్క్రిప్టు, దర్శకత్వం మా చిత్రానికి బలం అని నిర్మాత గొంగటి వీరాంజనేయ నాయుడు (జివినాయుడు)' తెలిపారు. తెలంగాణ విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో,రియలిస్టిక్ అప్రోచ్‌తో వస్తున్న ఈచిత్రంలో హీరో, హీరోయిన్లుగా తన వద్ద నటన నేర్చుకున్న నేత్ర, శ్రేయస్ బట్టోజు, సుధీర్ శర్మ, సాయి రాఘవేంద్ర, ప్రద్యుమ్నను తెలుగు తెరకు పరిచయం చేస్తున్నామని దర్శకుడు మహేష్ గంగిమల్ల తెలిపారు. కాలకేయ ప్రభాకర్ విభిన్నపాత్రలో నటిస్తున్నారని తెలిపారు. ఇంకా రమణ చల్కపల్లి, మల్లేష్ బాలాస్ట్, శ్రీలక్ష్మి గోవర్ధన్ తదితరులు నటించారు.

# 'నాతో నేను' రెట్రో సాంగ్ రిలీజ్

సాయికుమార్, శ్రీనివాస్ సాయి, ఆదిత్య ఓం, దీపాలి రాజపుత్, ఐశ్వర్య, రాజీవ్ కనకాల ప్రధాన పాత్రధారులుగా శాంతికుమార్ తూర్లపాటి దర్శకత్వంలో ప్రశాంత్ టంగుటూరి నిర్మిస్తున్న చిత్రం నాతోనేను.. ఈచిత్రంలో రెట్రో మెలోడీ సాంగ్‌ను ప్రముఖ నటుడు శ్రీకాంత్ విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. ఈ పాట వినగానే మళ్లీ పాతరోజులు గుర్తొచ్చాయని



అన్నారు. ఇప్పటి ట్రెండ్‌కు తగ్గట్టుగా రెట్రో స్టైల్‌లో ఈ పాటను అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు. ఈచిత్రంలో దర్శకుడిగా పరిచయం అవుతున్న శాంతికుమార్ సక్సెస్ అందుకోవాలన్నారు. అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో శాంతికుమార్, నటుడు ఆదత్య ఓం తదితరులు మాట్లాడారు.



న్యూఫొటోలుక్: రాకింగ్ పెయిర్ రణవీర్‌సింగ్, ఆలియాభట్

**హీరో నాగశౌర్య, కొత్త దర్శకుడు పవన్ బాసంశెట్టి దర్శకత్వంలో వహిస్తున్న కంప్లీట్ ఎంటర్‌టైనర్ 'రంగబలి'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు.. ఎస్ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో యుక్తి తరేజ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమా టీజర్, ట్రైలర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. జూలై 7న విడుదల కానున్న నేపథ్యంలో హీరోయిన్ యుక్తి తరేజ మీడియాతో మాట్లాడారు.**

# అల్లు అర్జున్‌తో కలిసి డ్యాన్స్ చేయాలనుంది

**'రంగబలి' ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**
దర్శకుడు పవన్ ఈసినిమాలో పాత్ర కోసం ఆడిషన్స్ చేశారు. మొదట లుక్ టెస్ట్ జరిగింది. తర్వాత రెండు సీన్స్ ఇచ్చి నటించని చెప్పారు.. ఈ పాత్రకు నేను సరిపోతానని నమ్మకం కుదిరిన తర్వాతే ఎంపిక చేశారు.. ఇది నా మొదటి తెలుగు సినిమా.. నా మొదటి సినిమాకే నాగశౌర్య గారితో పాటు మంచి నిర్మాణ సంస్థలో పనిచేయటం అదృష్టంగా భావిస్తున్నాను.. ఈసినిమా నుంచి చాలా విషయాలను నేర్చుకున్నాను..



**ఇందులో మీ పాత్ర గురించి చెప్పండి?**
ఇందులో మెడికల్ స్టూడెంట్‌గా కన్పిస్తా...నా పాత్ర పేరు సహజ, తనది చాలా కూల్ క్యారెక్టర్. పేరుకి తగ్గట్టే చాలా నాచురల్‌గా ఉంటుంది..

**నాగశౌర్యతో పనిచేయటం ఎలా అన్పించింది?**
నాగశౌర్యగారు చేసిన సినిమాల గురించి తెలుసు.. ఆయన సినిమాల్లో పాటలు విన్నాను.. ఆయనతో వర్క్‌చేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. నాగశౌర్యగారు గ్రేట్ కోస్టార్.. మంచి మనసున్న వ్యక్తి.. చాలా స్పోర్టివ్. అద్భుతమైన యాక్టర్.

**ఈ సినిమాలో మీరు ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి?**
నా మాతృభాష హిందీ. తెలుగులో కచ్చితంగా భాషాపరమైన సవాల్ ఉంటుంది.. పెద్ద పేరాగ్రాఫ్ డైలాగులు నేర్చుకుని చెప్పటం కొంచెం ఛాలెంజింగ్‌గా అన్పించింది.. ఈ విషయంలో డైరెక్షన్ టీంకు చాలా థాంక్స్ చెప్పాలి.. చాలా హెల్ప్ చేశారు. అలాగే దర్శకుడు పవన్ స్క్రిప్ట్‌ను ముందు ఇచ్చేవారు.. దాని వలన నాకు సీన్‌పై ఒక అవగాహన వచ్చేంది.. పవన్ సినిమాను చాలా అద్భుతంగా తీశారు..

**మీ నేపథ్యం గురించి చెప్పండి?**
మాది హర్యానా... ఢిల్లీ యూనివర్సిటీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశాను.. కాలేజీలో ఉన్నపుడే డ్యాన్స్ స్కూల్‌లో జాయిన్ అయ్యాను.. చాలా డ్యాన్స్ పోటీల్లో పాల్గొన్నాను.. అలాగే ఢిల్లీ ఫ్రెష్ ఫేస్ కాంపిటీషన్‌లో విన్ అయ్యాను.. తర్వాత మోడలింగ్ మొదలుపెట్టాను..తర్వాత యాక్టింగ్ ఆడిషన్స్ ఇచ్చాను.. లుట్ గయ్ అనే పాట మంచి పేరుతీసుకొచ్చింది.. అలా ఈ జర్నీ మొదలైంది.

**తెలుగులో మీ ఫేవరేట్ హీరో, హీరోయిన్ ఎవరు?**
తెలుగులో నా ఫేవరేట్ హీరో అల్లు అర్జున్, తన డ్యాన్స్ అంటే చాలా ఇష్టం.. ఆయన డ్యాన్స్‌ను మ్యాచ్ చేయటం కష్టం.. కానీ కలిసి డ్యాన్స్ చేయాలని ఉంది.. అలాగే హీరోయిన్స్‌లో అనుష్కశెట్టి అంటే ఇష్టం.

**తెలుగులో కొత్త సినిమాలు చేస్తున్నారా?**
కొన్ని కథలు వింటున్నాను.. ఈసినిమా తర్వాత సైన్ చేస్తాను.

# 'మహావీరుడు' ట్రైలర్ లాంచ్

హీరో శివకార్తికేయ, మండేలా ఫేమ్ మడోన్ అశ్విన్ దర్శకత్వంలో చేస్తున్న పొలిటికల్ డ్రామా మహావీరుడు.. అదితి శంకర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ నిర్మిస్తున్నారు. ఈసినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌లో



శివకార్తికేయన్ వార్తాపత్రికలో పనిచేసే కార్టూనిస్టు పాత్రను పోషిస్తున్నారు. అనుకోకుండా ఓరాజకీయ నాయకుడి పోస్టర్ చించటం వలన ఇబ్బందుల్లో పడతాడు.. ఇందులో ఫాంటసీ ఎలిమెంట్స్ కూడ ఉన్నాయి.. శివకార్తికేయన్ పైకి చూసినపుడు భిన్నమైన వ్యక్తిగా మారటం ఆసక్తికరంగా ఉంది. ట్రైలర్ చాలా ఎక్సయిటింగ్‌గా ఉంది.. డిఫరెంట్ షేడ్స్ ఉన్న పాత్రలో శివకార్తికేయన్ అద్భుతమైన నటన కనబర్చారు.. మిస్కిన్ విలన్‌గా నటించారు. సునీల్ కీలక పాత్రలో కన్పించనున్నారు. ప్రముఖ నిర్మాణ పంపిణీ సంస్థ ఏషియన్ సినిమాస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా రిలీజ్ చేయనుంది.. జూలై 14న ఈచిత్రం విడుదల కానుంది.

# బోయపాటిరాపో.. మూవీకి 'స్కంద' టైటిల్

బ్లాక్‌బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని కాంబినేషన్‌లో యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బోయపాటి రాపో' పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. కార్తికేయ, సుబ్రహ్మణ్యస్వామి యొక్క మరొక పేరు అయిన 'స్కంద'ని టైటిల్‌గా లాక్ చేశారు..హీరో ఫెరోషియస్ స్వభావాన్ని సూచిస్తోంది.. కార్తికేయస్వామి ఆయుధం శూలం.. టైటిల్ లోగోలో ఉంది.. టైటిల్ గ్లింప్స్‌లో రామ్ మాస్, రగ్గడ్ అవతార్‌లో కన్పించారు.. గుడిలోని చెరువులో గూండాల ముఠాపై ఫైట్‌చేస్తూ ఎటాకింగ్ మోడ్‌లో కన్పించారు.. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. తమన్ సంగీతం అందిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. జీస్టూడియోస్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. 'స్కంద' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది.

మేకర్ బోయపాటి శ్రీను, ఉస్తాద్ రామ్ పోతినేని కాంబినేషన్‌లో యాక్షన్ ఎంటర్‌టైనర్ 'బోయ



పాటి రాపో' పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. కార్తికేయ, సుబ్రహ్మణ్యస్వామి యొక్క మరొక పేరు అయిన 'స్కంద'ని టైటిల్‌గా లాక్ చేశారు..హీరో ఫెరోషియస్ స్వభావాన్ని సూచిస్తోంది.. కార్తికేయ స్వామి ఆయుధం శూలం.. టైటిల్ లోగోలో ఉంది.. టైటిల్ గ్లింప్స్‌లో రామ్ మాస్, రగ్గడ్ అవతార్‌లో కన్పించారు.. గుడిలోని చెరువులో గూండాల ముఠాపై ఫైట్‌చేస్తూ ఎటాకింగ్ మోడ్‌లో కన్పించారు.. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. తమన్ సంగీతం అందిస్తున్నారు. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. జీస్టూడియోస్, పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. 'స్కంద' తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సెప్టెంబర్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది.

# 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' విశేషాలు

వైవిధ్యమైన పాత్రలో నటుడిగా తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరో యిన్ అనుష్కశెట్టి కాంబినేషన్‌లో రూపొందుతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి.. ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్ బాబు.పి దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈసినిమా ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 4న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది.. టీజర్, రెండు సాంగ్స్ రిలీజ్ కాగా, వాటికి మంచి స్పందన వచ్చింది.. ఈ క్రమంలో తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.. అన్విత రవళిశెట్టి పాత్రలో అనుష్క, స్టాండప్ కమెడియన్ సిద్ధు పోలిశెట్టి పాత్రలో నవీన్ పోలిశెట్టి పాత్రలు మనసులను హత్తుకునేలా రూపొందించారు. టీజర్ చూడగానే ఆ విషయం క్లియర్‌గా తెలుస్తోంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో హీరో,.హీరోయిన్లు కన్పిస్తు న్నారు.. ఓ ప్లెజెంట్ ఫీలింగ్ ఇచ్చేలా పోస్టర్ ఉంది. ఫీల్‌గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం మెప్పించటానికి ఆగస్టు 4న ప్రేక్షకుల ముందుకు



# సంగీత ప్రియులకు నూతన ఎంటర్‌టైనర్



ఈమధ్య సాంగ్స్‌కు విపరీతమైన ఆదరణ వస్తున్న తరుణంలో షేడ్స్ స్టూడియోస్ పోస్ట్ ప్రొడక్షన్ సంస్థతో కలిసి 'వోక్స్ బీట్జ్' మ్యూజిక్ ఛానల్‌ను ప్రారంభించారు. సంగీత ప్రియులను ఎంటర్‌టైన్ చేస్తూ ఇందులో అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే పాటలను అందించటానికి సిద్ధ మైంది. తాజాగా ఈ మ్యూజిక్ చానల్‌ను ప్రముఖుల సమక్షంలో లాంచ్ చేశారు. ప్రముఖ దర్శకుడు నక్కిన త్రినాధరావు, శేఖర్ మాస్టర్, హేమంత్ మధుకర్, బాల, సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్, హీరోయిన్ మాళవిక సతీషన్ తదితరులు పాల్గొన్నారు. వోక్స్ బీట్జ్ కోఫౌండర్ ఉపేంద్ర రాచుపల్లి, షేడ్స్ స్టూడియోస్ డైరెక్టర్ దేవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**హీరో శ్రీవిష్ణు, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో వచ్చిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సామజవరగమన.. అనిల్ సుంకర సమర్పణలో హాస్య మూవీస్ బ్యానర్‌పై ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా ఈచిత్రాన్ని నిర్మించారు..జూన్ 29న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంది.. బ్లాక్‌బస్టర్ విజయం అందుకుంది. ఈ నేపథ్యంలో నిర్మాత అనిల్ సుంకర మీడియాతో మాట్లాడారు.**

# 'సామజవరగమన' సక్సెస్ చాలా తృప్తినిచ్చింది

**ఈచిత్ర విజయాన్ని ముందే ఊహించారా?**
ఈచిత్రం విజయంపై ముందు నుంచి నమ్మకం ఉంది.. చాలా మంచి స్క్రిప్టు. ఈ స్క్రిప్టుని నా దగ్గరకు పంపించిన సందీప్‌కి థాంక్స్ చెప్పాలి.. కథ చెప్పినపుడే చాలా నచ్చింది.. మొదటినుంచి అన్నీ పక్కాగా ప్లాన్ ప్రకారం జరిగింది. ఈ కథకు శ్రీవిష్ణు యాప్ట్ చాలా అద్భుతంగా నటించారు. ఇలాంటి కథ మరోసారి చేయాలంటే నా ఫస్ట్ చాయిస్ శ్రీవిష్ణునే.

**ప్రీమియర్స్ ఈసినిమాకు ఎంతవరకు కలిసొచ్చాయి?**
ప్రీమియర్స్ ఈసినిమాకు ప్లస్ అయ్యాయి.. ముందు రోజు నైజాంలో ఇరవై షోలు పడ్డాయి.. పది లక్షల షేర్ వచ్చింది. ఇది కచ్చితంగా మంచి విజయం.. ప్రీమియర్స్ వలన మరింత



నమ్మకం పెరిగింది.. ఈచిత్ర విజయం చాలా తృప్తినిచ్చింది.. ఇదే కాంబినేషన్‌లో మళ్లీ సినిమా ఉంటుంది. అలాగే సామజవరగమన తమిళంలో రీమేకర్ చేయాలనే ఆలోచన ఉంది.

**'భోళాశంకర్' ఎలా ఉండబోతోంది?**
భోళాశంకర్ కూడ ఫ్యామిలీ మూవీ.. చిరంజీవిగారికి యాప్ట్ మూవీ... చిరంజీవిగారు, కీర్తిసురేష్‌గారి కెమిస్ట్రీ చాలా బాగుంటుంది.. సినిమా పెద్ద విజయం సాధిస్తుందని చాలా నమ్మకంగా ఉన్నాం. ఆగస్టు 11న సినిమా రిలీజ్ అవుతుంది.

**చిరంజీవితో పనిచేయటం ఎలా అన్పించింది?**
చిరంజీవిగారితో వర్క్‌చేయటం వండర్‌ఫుల్ ఎక్స్‌పీరియన్స్.. ఆయనతో కూర్చున్నపుడు ఎలాంటి ఒత్తిడి ఉండదు.. చాలా రిలాక్స్‌గా ఉంటుంది.. ఆయనతో పనిచేయటాన్ని చాలా ఎంజాయ్ చేశాను.

**నిర్మాతగా పెద్ద, చిన్న సినిమాలు చేస్తున్నారు. పెద్ద సినిమా భారీ రిలీజ్ ఉంటున్నాయి..చిన్న సినిమాలు నాన్ థియేటర్‌పై ఆధారపడే పరిస్థితి ఉంది. దీనిపై మీ అభిప్రాయం?**
పెద్ద సినిమాలు కాంబినేషన్ ఈక్వేషన్‌లోవెళ్తాయి.. చిన్న సినిమాల్లో ఒక రిస్క్ ఉంటుంది.. అయితే సబ్జెక్టు బావుంటే వర్కవుట్ అవుతాయి. హిడింబ అనే సినిమా చేశాం.. టేబుల్ ప్రాఫిట్ మూవీ. ఒక్క ట్రైలర్‌తో అందరినీ ఆకర్షించింది.. ఒక చిన్న సినిమాకు టేబుల్ ప్రాఫిట్ రావటం అంత సులువు కాదు. సబ్జెక్టు బావుంటే ఇలా జరుగుతుంది.. ఊరు పేరు భైరవ కోన కంటెంట్ కూడ యూనిక్‌గా ఉంటుంది.

**రీరిలీజ్ సినిమాలు కూడ కొత్త సినిమాలకు పోటీగా మారాయి కదా.. దాన్ని ఎలా చూస్తారు?**
రీరిలీజ్ సినిమాల ట్రెండ్ మంచిదే.. ఏ నిర్మాతకు డబ్బులు వచ్చినా అది ఇండస్ట్రీ వచ్చినట్టే.. రేపు మా సినిమా కూడ రీరిలీజ్‌కి రావచ్చు. అది అందరికీ మంచిదే కదా.

**మీకు సినిమాతో పాటు ఇతర వ్యాపారాలు కూడ ఉన్నాయి కదా.. ఇందులో ఏది ఎక్కువ తృప్తిని ఇస్తుంది?**
సినిమాలో ఒక భిన్నమైన తృప్తి ఉంటుంది.. ఒక విజయవంతమైన చిత్రాన్ని అందించి ప్రేక్షకులకు కూడ ఆనందాన్ని కల్గించటం ఒక ప్రత్యేకమైన తృప్తినిస్తుంది.

# పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య సేవలు చిరస్మరణీయం

- చేవెళ్లలో విగ్రహాన్ని ఆవిష్కరించిన హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**చేవెళ్ల, జులై 3, ప్రభాతవార్త:** దొడ్డి కొమురయ్య దేశానికి సేవల చీరస్మరణీయమని, అయన అడుగు జాడల్లో గొల్ల కురుమలు నడుచుకోవాలని హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ సూచించారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహంను ఆవిష్కరించారు. అనంతరం జెండాను అవిష్కరించారు. ఈ సందర్బగా చేవెళ్ల మండల కేంద్రంలోని కెజిఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ గొల్ల కరుయలతో ఎంతో ఉపయోగం ఉందని, తెలంగాణ ప్రభుత్వం కురుమల సంఘానికి అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.

సిఎం కెసిఆర్ కురుమల అభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కారక్రమాలను ప్రవేశ పెట్టిన ఘనత సిఎం కెసిఆర్‌కు మాత్రమే దక్కిందన్నారు. గొల్ల కరుమల ఐక్యంగా ఉండి హక్కులను సాదించుకోవాలన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రధాత పోరాట యోదుడు దొడ్డి కోమురయ్య అని కోనియాడారు.



చేవెళ్లలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీమంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపి రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య తదితరులు

తెలంగాణ సాయుధ పోరట చిరిత్ర పేరు వినగానే గుర్తుకు వచ్చేది ముందుగా దొడ్డి కొమురయ్య పేరు మాత్రమేనన్నారు. నిజాం రాజ్యాన్ని నేలమట్టం చేసిన చిరిత్ర, భూమి కోసం, భుక్తి కోసం, సాగిన మహాయుద్ధం, బానిసత్వానికి బలైపోయి వెట్టి జీవులు తిరుగుబాటు చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీమంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, తెలంగాణ బిసి కమిషన్ మెంబర్ శుభప్రద్‌పటేల్, ఎమ్మెల్సీ మల్లేశం, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, ప్రజానాట్య మండల అద్యక్షురాలు విమలక్క, చేవెళ్ల ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, జడ్‌పిటిసి మర్పల్లి మాలతీ, చేవెళ్ల సర్పంచ్ బంగారి శైలజ, షాబాద్ జడ్‌పిటిసి పట్నం అవినాష్‌రెడ్డి, గొల్ల కురుమల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సదానందం, చేవెళ్ల అధ్యక్షుడు కలిరే వెంకటేశం, ప్రధాన కార్యదర్శి తిరుమలి కుమార్ తదితరులు పాల్గోన్నారు.



## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మంత్రి కెటిఆర్ ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మంత్రి కెటిఆర్ ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదినం సందర్భంగా ముందస్తుగా మంత్రి కెటిఆర్ అభినందనలు తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సుదీర్ఘకాలం ప్రజాసేవలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మంత్రిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మల్లారెడ్డి, సబితాఇంద్రారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, పట్నం నరేంద్రరెడ్డి తదితరులు ఉన్నారు. అదేవిధంగా అర్చక, ఉద్యోగ జెఎసి రాష్ట్ర కన్వీనర్ డివిఆర్‌శర్మ ఆధ్వర్యంలో సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి, గజమాలతోపాటు ప్రముఖ దేవాలయాల వేదపండితులు ఆశీర్వచనం ఇచ్చారు.

## జిహెచ్‌ఎంసిలో జోనల్ కమిషనర్‌ల బదలీలు

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసిలో విధులు నిర్వహిస్తున్న పలువురు జోనల్ కమిషనర్‌లను బదలీచేస్తూ పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సికింద్రాబాద్ జోనల్ కమిషన్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డిని, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా బదలీ అయ్యారు. శేరిలింగంపల్లిలో విధులు నిర్వహిస్తున్న జె.శంకర య్యను ఎన్నికల విభాగానికి అదనపు కమిషనర్‌గా నియమించారు. అదనపు కమిషనర్ ఎన్నికల విభాగానికి పనిచేస్తున్న ఎస్.పంకజను అక్కడినుంచి బదలీ చేశారు. ఎన్.రవి కిరణ్‌ను సికింద్రాబాద్ జోనల్ కమిషనర్‌గా బదలీ చేయడంతో పాటు ఖైరతాబాద్ ఎఫ్‌ఎసి బాధ్యతలు అప్పగించారు. సర్కిల్ 20లో సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమి షనర్ విధులు నిర్వహిస్తున్న టి.వెంకన్నను చార్మినార్ జోనల్ కమిషనర్‌గా బదలీ చేశారు. సెలక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్, జాయింట్ డైరక్టర్‌గా విధులు నిర్వ హిస్తున్న ఉపేందర్‌ను అదనపు కమిషనర్ సానిటేషన్ విభాగానికి బదలీ చేశారు. ఎన్.అశోక్‌కుమార్‌ను సిడిఎంఎ జాయింట్ డైరక్టర్‌గా బదలీ చేశారు. సర్కిల్ 21 డిప్యూటీకమిషన్‌గా ఉన్న ఎన్.సుధాన్ష్‌ను సర్కిల్20కి బదలీ చేశారు.

# పార్టీలో సరైన గుర్తింపు ఏదీ?

- పార్టీ అధ్యక్షుడు, ఫ్లోర్ లీడర్, జాతీయ అధికార ప్రతినిధి వంటి పదవులు ఇవ్వాలి
- బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** తనకు పార్టీలో సరైన గుర్తింపు ఇవ్వాలని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు డిమాండ్ చేశారు. మూడు పదవుల్లో ఏదో ఒక పదవిని ఇవ్వాలని, పార్టీ అధ్యక్ష పదవి, ఫ్లోర్ లీడర్, జాతీయ అధికార ప్రతినిధి అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమవారం ఢిల్లీలో ఆయన మీడియాలో మాట్లాడారు. పది సంవత్సరాల నుంచి తాను పార్టీకోసం పనిచేస్తున్నా నన్నారు. తా ను ఎందుకు అధ్యక్ష పదవికి అర్హుడిని కానని అన్నారు. కొన్ని విషయాల్లో తన కులమే శాపం కావచ్చునని, రెండు నెలల్లో బిజెపిల్లో ఎలా ఉంటుందో అందరికి తెలుసునన్నారు. రెండోసారి కూడా దుబ్బాక నుంచి ఎమ్మెల్యేలుగా గెలుస్తానన్న ధీమాను వ్యక్తం చేశారు. దుబ్బాకకు అమిత్‌షా ప్రచారం చేయలేదని, తనకు దుబ్బాక ఎన్నికలలో ఎవరూ సాయం చేయలేదన్నారు. తాను పార్టీలో ఉండాలని అనుకుంటున్నట్లు తెలిపారు.

మునుగోడులో రూ.100కోట్లు పెట్టిన బిజెపి గెలవలేదని, సొంతంగానే తాను దుబ్బాక ఎన్నికల్లో గెలిచానని అన్నారు. అదే రూ.100కోట్లు తనకు ఇస్తే తెలంగాణాను దున్నేసేవాడినని, దుబ్బాకలో నన్ను చూసే ప్రజలు గెలిపించారన్నారు. బిజెపిని చూసి కాదని అన్నారు. తనకంటే ముందు బిజెపికి పోటీచేస్తే 3500 ఓట్లు వచ్చాయన్నారు. బండి సంజయ్‌ది స్వయంకృతపరాధని, పుస్తెలు అమ్మి ఎన్నికల్లో పోటీ చేసిన సంజయ్‌కు వంద కోట్లు పెట్టి యాడ్స్ ఇచ్చేంత డబ్బు ఎక్కడిదని ప్రశ్నించారు. పార్టీ డబ్బులో తనకు వాటా ఉందన్నారు. ప్రకటనలలో తరుణ్‌చుగ్, సునిల్ బన్సాల్ బొమ్మలు కాదు, రఘునంద్, ఈటల రాజేందర్ బొమ్మలుంటే ఓట్లు వేస్తారని అన్నారు. పార్టీకి శాసనసభపక్ష నేత లేదనే విషయం జెపికి నడ్డాకు తెలియదని, ఆ విషయమై ప్రశ్నిస్తే అదేంటి అంటూ నన్నే నడ్డా అడిగారన్నారు. తాను గెలిచినందుకే ఈటల పార్టీలోకి వచ్చారన్నారు. బండి సంజయ్‌పై మార్పుపై వస్తున్నవన్ని అన్ని నిజాలు అన్నారు.. పది సంవత్సరాలలో పార్టీ కోసం తనకంటే ఎక్కువ ఎవరు కష్టపడలేదన్నారు.

## ధరణిలో కొత్తగా 5 మాడ్యూల్స్

### లోపాల సవరణకు అవకాశం

### కలెక్టర్, తహశీల్దార్, పౌరులకు సైతం లాగిన్

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ధరణి పోర్టల్‌లో తప్పులు తడకగా సర్వే నెంబర్లు, విస్తీర్ణం తదితర వివరాలు ఉన్నాయని పలువురు రైతుల నుండి ఫిర్యాదులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ధరణిలో కొత్తగా 5 మాడ్యూల్స్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. కొత్తగా అందుబాటులోకి తెల్చిన మాడ్యూల్స్‌లో డిలిటేషన్ ఆఫ్‌ఫిక్టీషియస్ సర్వే/ సబ్ డివిజన్ నంబర్, మాడిఫై ఆర్గనైజేషన్ పిపిబి, ఆధార్ రిమూవల్ అండ్ అన్ సైన్ ఖాతా, మిస్సింగ్ సర్వే నెంబర్, ఫర్ నోషనల్ ల్యాండ్స్, డిలిటేషన్ ఆఫ్ సోల్డ్ ఔట్ కేస్ అనే మాడ్యూల్స్‌ను ధరణిలో అందుబాటులోకి తీసుకొచ్చారు. వీటిలో కొన్నింటికి కలెక్టర్ లాగిన్‌లో, మరికొన్నింటికి తహసీల్దార్ సమక్షంలో మార్పులు చేసే వీలుంటుంది. రైతులు భూమిలో కొంత భాగాన్ని అమ్మినా ఆ రైతు ఖాతాలో ప్రస్తుతం పూర్తి విస్తీర్ణం కొనసాగుతోంది. తాజాగా మాడ్యూల్స్ అందుబాటులోకి రావడంతో విక్రయించిన భాగాన్ని గుర్తించి ఆ మేరకు సవరించేందుకు కలెక్టర్ లాగిన్‌లో సాధ్యమవుతుంది. దీంతోపాటు, సర్వే నంబర్లూ ఇచ్చే వీలుంటుంది. నాలా కన్వర్షన్ వంటి భూమి వినియోగ విధానం మార్పు అయిన భూములు, ఇళ్ల స్థలాలు, మరికొన్ని చోట్ల ప్రభుత్వ భూములకు సర్వే నంబర్లు లేని వాటికి ఇది ఉపయోగపడనుంది. పౌరుల లాగిన్‌లో ఈ అవకాశం కల్పించారు. అలాగే ఆధార్ నంబర్లు తప్పుగా అనుసంధానమైతే వాటిని తహసీల్దార్ లాగిన్‌లో సవరించవచ్చు. భూమి యజమానిది కాకుండా పొరపాటుగా ఇతరుల ఆధార్ నంబర్లు అనుసంధానం అయిఉంటే మార్చేందుకు ఇది ఉపయోపడనుంది. వివిధ సంస్థలకు ఇచ్చిన పట్టాలకు సంబంధించి తప్పులు ఉంటే సవరించుకునేలా కలెక్టర్‌ల లాగిన్‌లో అవకాశం కల్పించారు. నకిలీ సర్వే నెంబర్లకు చెక్ పెట్టేందుకు ఈ మాడ్యూల్స్ ఉపయోగపడనున్నాయి. అంతేకాకుండా విస్తీర్ణం తదితర వాటికి సంబంధించిన పలు లోపాలను సవరించడానికి ఈ కొత్త మాడ్యూల్స్‌ను జత చేసినట్లు రెవెన్యూ వర్గాలు వెల్లడించాయి.

## బిజెపి, మోడీ తీసుకునే నిర్ణయాలు సరైనవి కాదు

### కిసాన్ కాంగ్రెస్ జాతీయ వైస్‌ప్రెసిడెంట్ కోదండరెడ్డి

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** ఒక వ్యక్తి కోసం బిజెపి, మోడీ తీసుకునే నిర్ణయాలు సరైనవి కాదని కిసాన్ కాంగ్రెస్ జాతీయ వైస్ ప్రెసిడెంట్ కోదండరెడ్డి మండిపడ్డారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధికార ప్రతినిధులు వచన్‌కుమార్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి పామాయిల్ రైతుల పక్షాన మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. 14మిలియన్ టన్నుల పామాయిల్ తోటలు పెంచి రైతులు సాగుచేస్తున్నారన్నారు. వారి సమస్యలు రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకుని వెళ్తే స్పందించారన్నారు. రాజీవ్‌గాంధీ హయాంలో పామాయిల్ ఉత్పత్తి ఇతర దేశాల నుంచి ఉత్పత్తి అయ్యేదని, కానీ యుపిఎ హయాంలో పామాయిల్ రైతులకు బాగా మద్దతు ఇచ్చామన్నారు. పామాయిల్ రైతులకు మోడి సర్కార్ మొండి చేయి చూపుతోందన్నారు. భారతదేశ సంపదను ఒక్కరిద్దరు చేతుల్లోకి వెళ్లుందన్నారు. ప్రధాని మోడి ఆదానీకి పామాయిల్‌ను దిగుబడి చేసుకోవడానికి సుంకాన్ని మినహాయింపు ఇచ్చారన్నారు. ఈ విషయంపై జాతీయ స్థాయిలో ఏఐసిసి నిర్ణయం తీసుకోని పోరాటం చేయాలని గుర్తుచేశానన్నారు.

# కెసిఆర్ అవినీతిని వెలికితీసి బోనులో నిలబెడతాం

- కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నాయకులు ఖమ్మం సభపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్ రూ.4000లు ఇస్తామని ప్రకటిస్తే దానిపై కూడా విమర్శలు చేస్తున్నారన్నారు. నిరుపేద వర్గాలను దృష్టిలో ఉంచుకుని ఈ పథకాన్ని ప్రకటించినట్లు తెలిపారు. రూ.4000లు ఇస్తామని చెబితే తప్పు ఏముందన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఎందుకు కాంగ్రెస్ ప్రభుతనఖ్వలు ఇవ్వడం లేదని అనడం ఏమిటంటూ మండిపడ్డారు. ఏ ప్రభుత్వాలు అయినా అక్కడి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పథకాలు అమలు చేస్తారన్నారు.

ఆ మాత్రం అవగాహన లేకపోతే ఎలా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఎవరూ అంటూ నిలదీయడం సరికాదని, ఆ మాటలు మాట్లాడే వారి స్థాయి ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అంటే బిజెపి రిస్తేదార్ సమితి అనడంలో తప్పులేదని అన్నారు. రాష్ట్రానికి ప్రధాని వస్తే రాష్ట్రానికి కావాల్సిన అవశాలను అడగాలని, కానీ కెసిఆర్ తమకు ఏమి వద్దని, మీ ప్రేమ ఉంటే చాలు అని ఎలా అంటారని ప్రశ్నించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ముందు మంత్రి కెటిఆర్ మోకరిల్లడం నిజం కాదా అంటూ ప్రశ్నించారు. కవిత లిక్కర్ కేసు నుంచి మినహాయింపు నిజం కాదా అంటూ ప్రశ్నించారు. దేశంలో ఏ సిద్దాంతం లేని పార్టీ బిఆర్ఎస్ మాత్రమే అన్నారు. ఉద్యమ ఆకాంక్షలు నెరవేరుస్తామంటే తప్పేముంది అన్నారు. రాష్ట్రంలో బిసిలకు కెసిఆర్ సర్కారు చేసింది ఏమీ లేదన్నారు. ఖమ్మం సభ రాబోయే ఎన్నికల్లో విజయానికి నాంది అన్నారు. వచ్చే ఎన్నికల్లో 80 స్థానాలు గెలుస్తామన్న ధీమాను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కెసిఆర్ అవినీతిని వెలికి తీసి బోనులో నిలబెడతామన్నారు.

## కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవినీతిపై సిబిఐ విచారణ జరిపించాలి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ కళ్లు తెరిచి కాళేశ్వరం ప్రాజెక్టు లో కెసిఆర్ అవినీతిపై సిబిఐ విచారణ జరిపించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ట్వీట్ చేశారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి కాళేశ్వరం కమిషన్‌లతో దేశ రాజకీయాలు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ బండిపోట్లు ప్రాజెక్టు అవినీతిపై కొత్త పాట పాడటం విడ్డూరంగా ఉందన్నారు. రూ.80వేల కోట్లతో కట్టిన ప్రాజెక్టులో లక్షల కోట్లు ఎలా తింటాం అటూ ప్రశ్నిస్తున్నారని, చేస్తున్న వితండవాదం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందన్నారు. రాష్ట్రాన్ని దోచుకుతిన్న దొంగలు కాగ్ రిపోర్టునే తప్పుదోపవ పట్టిస్తున్నారన్నారు. రూ.62వేల కోట్ల ప్రాజెక్టును రూ.1,51,168 కోట్లకు పెంచారన్నారు. నెలకు రూ.2100కోట్లు ఎలా కడతారని ప్రశ్నించారు. సమాధానం చెప్పే దమ్ములేదు కానీ ప్రశ్నించేవారిపై అక్కసు వెళ్లగక్కడం మాత్రమే బిఆర్ఎస్ దొంగలకు తెలుసునన్నారు. రీ డిజైన్ పేరుతో రూ.1.51కోట్లకు పెంచారన్నారు. కాళేశ్వరన ప్రాజెక్టులో అవినీతి జరుగుతుందని కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, షెకావత్ సైతం ఆరోపణలు చేసింది నిజం కాదా అన్నారు. కెసిఆర్ బిజెపిక బీ టాం కాకపోతే కేంద్ర పెద్దలు సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదో ప్రజలను సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రాష్ట్రంలో కెసిఆర్ చేసిన లక్షకోట్ల కుంభకోణం పోరాటం చేస్తుందని, కేవలం వైఎస్సార్ తెలంగాణ పార్టీ అన్నారు. కాళేశ్వరంలో కెసిఆర్ అవినీతిపై ఢిల్లీ వరకు పోరాటం చేసింది వైఎస్సార్ తెలంగాణ పార్టీ అన్నారు.

## మంత్రి హారీశ్‌ది రాహుల్‌గాంధీపై కామెంట్ చేసేస్థాయి కాదు

### టిపిసిసి అధికార ప్రతినిధి కత్తి వెంకటస్వామి

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రమంత్రి హారీశ్‌రావుది కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై కామెంట్ చేసే స్థాయి కాదని టిపిసిసి అధికార ప్రతినిధి కత్తివెంకటస్వామి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాహుల్‌గాంధీ లీడర్ ఆఫ్ ది నేషన్ అని తెలుసుకోవాలన్నారు. అధికార మదంతో విచ్చలవిడిగా మాట్లాడుతున్నారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరగలేదా? కాగ్ నివేదికలో కూడా చెప్పిందన్నారు. ఈవిషయంలో చర్చకు సిద్దమా అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరరావు అని ఒక పెద్దాయన చెప్పిండు కానీ దాని తరువాత నిన్ను కెసిఆర్ పక్కన పెట్టింది నిజం కాదా అంటూ ప్రశ్నించారు. లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్తున్నాం, కర్ణాటకలో 40శాతం కమిషన్ అయితే మీది 100శాతం కమిషన్ సర్కార్ అన్నారు. ప్రతి ప్రాజెక్టులో కాంట్రాక్టులు మీరే కాబట్టి 100శాతం కమిషన్ అన్నారు. హారీష్‌రావు మీరు ఏం చదువుతుకున్నారని నేను అడగగలలను, దమ్ముంటే చర్చకు రావలంటూ సవాల్ విసిరారు.

# అదనంగా 119 బిసి గురుకులాలను మంజూరు చేయండి

- మంత్రి హారీశ్‌రావు, బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఆర్.కృష్ణయ్య వినతి



**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద, బడుగు బలహీనవర్గాల నుంచి బిసి గురుకుల పాఠశాలలకు పెద్దఎత్తున డిమాండ్ వస్తున్నందున అదనంగా 119 గురుకులాలను ఏర్పాటు చేయాలని అలాగే గురుకులాల్లో బిసి విద్యార్థులందరూ చదువుకునే విధంగా దరఖాస్తు చేసుకన్న ప్రతి బిసివిద్యార్థికి సీటు ఇవ్వాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య ఆర్థిక మంత్రి హారీష్‌రావు, బిసి సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేష్‌ను కోరారు. ఈమేరకు సోమవారం సెక్రటేరియట్‌లో ఇద్దరిని వేర్వేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు పెంచాలని కోరినట్లు తెలిపారు. అలాగే లక్ష రూపాయల రుణం కోసం దరఖాస్తు చేసుకున్న 5.28వేలమందికి మంజూరు చేయాలని ఈపథకాన్ని కేవలం 15కులాలకే కాకుండా బిసిల్లోని 130కులాలకు వర్తించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అలాగే సిఎం కెసిఆర్ గతంలో ఇచ్చిన హామీ బిసిబంధు పథకాన్ని అమలు చేసేవిధంగా చర్చించాలని..లేకుంటే వచ్చే ఎన్నికల్లో బిసి వర్గాల నుంచి తిరుగుబాటు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించినట్లు కృష్ణయ్య తెలిపారు. ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, అనంతయ్య, నర్సింహాగౌడ్, సుందర్, శివకుమార్ తదితరులు పాల్గోన్నారు.

## ఈటలకు కీలక పదవి ఇస్తే స్వాగతిస్తా

### మాజీ ఎంపి జితేందర్‌రెడ్డితో రాజేందర్ భేటీ

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కీలక పదవి ఇస్తే స్వాగతిస్తానని మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. మొయినాబాద్‌లోని మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి ఫాంహౌజ్‌లో కీలక భేటి జరిగింది. ఎమ్మెల్యేల ఈటల రాజేందర్‌తో పాటు పలువురు కీలక నేతలతో సమావేశం అయినట్లు తెలిసింది. అనంతరం జితేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ఈటలతో కలిసి పదేళ్ల తెలంగాణ ఉద్యమంలో పనిచేశానని అన్నారు. ఆర్థిక మంత్రిగా ఢిల్లీ వచ్చినప్పుడు ఈటల తన ఇంట్లో ఉండేవారని అన్నారు. హుజురాబాద్‌లో ఈటల గెలుపుకోసం కృషి చేశానని అన్నారు. ఈటలకు అదనపు బాధ్యతలు ఇస్తే పార్టీ బలోపేతం కోసం మంచిదే అన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈటలతో సహా పార్టీ నేతలందరం కలుసుకుంటూనే ఉంటామన్నారు. బిజెపి అధ్యక్షుడి మారుపై తనకు సమాచారం లేదన్నారు. బిజెపి అధ్యక్షుడి రేసులో తాను లేనని, పార్టీ ఇచ్చిన బాధ్యతలు నిర్వహిస్తానన్నారు. 2004లో టిఆర్ఎస్‌తో బంధుత్వం ఎవరూ పెట్టుకున్నారో రాహుల్‌గాంధీ తెలుసుకోవాలన్నారు. బిజెపిపై రాహుల్‌గాంధీ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు, రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు.

# యువతికి లిఫ్ట్ ఇస్తానని కిందపడేసిన యువకుడు

- తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స.. పరిస్థితి విషమం

**హైదరాబాద్ (తార్నాక), జులై 3, ప్రభాతవార్త:** పాలడబ్బా కోసం రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ఓ యువతికి లిఫ్ట్ ఇస్తానని ఓ యువకుడు బైక్ ఎక్కించుకొని రోడ్డుప్రమాదం కావడానికి కారకుడయ్యాడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై నరేష్ కథనం ప్రకారం.. మెట్టుగూడకు చెందిన ఆరతి (21) గత నెల 26న రాత్రి 11.00 గంటలకు పాలడబ్బా కొనడానికి తర్నాక మెట్రో స్టేషన్ వద్ద రైలు దిగింది. సమీపంలోని మెడికల్ షాపు కూడా మూసి ఉండటంతో ఆ యువతి నడుచుకుంటూ వెళుతుండగా ఆమె వెనకే శ్రీధర్ అనే యువకుడు బైక్‌పై వస్తుండగా లిఫ్ట్ అడిగింది. అయితే ఆ యువతి బైక్ ఎక్కాక పాల డబ్బా సమీపంలోని ఆస్పత్రిలో ఇప్పిస్తానని చెప్పి అక్కడ ఆపకుండా వెళ్తుంటే అనుమానంవచ్చి బైకు ఆపాలని వేడుకున్నా వేగంగా డ్రైవ్ చేస్తూ కిందపడవేశాడు. ఆమె లేచి వెళుతుండగా వెనుక నుంచి కాంక్రీట్ క్రషర్ వాహనం ఢీకొట్టగా తీవ్రంగా గాయపడింది. ఆ తర్వాత ఆ యువ కుడు పరారయ్యాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆమెను వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు అన్నారు. ప్రమాదానికి కారకుడైనా యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## రియల్ ఎస్టేట్ వ్యాపారిపై పిడి యాక్ట్

### హత్య, నేరపూరిత బెదరింపులు

### సామాన్యులకు తీవ్ర భయభ్రాంతులు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య చేసి, బెదిరింపులకు పాల్పడిన మామిడి శ్రీనివాస్ తండ్రి సమ్మయ్య, సీసీసీ నస్పూర్ అను 'గూండా'పై రామగుండం పోలీస్ కమిషన్ర్ రెమా రాజేశ్వరి పీడీయాక్ట్ ఉత్తర్వులు జారీచేసారు. ఈ ఉత్తర్వులను మందమర్రి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మహేందరం రెడ్డి, ఎస్.ఐ అశోక్‌లు పీడీ యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులను అందజేసి నిందితున్ని చర్లపల్లి కేంద్ర కారాగానికి తరలించారు.

**నిందితుని నేర నేపథ్యం..**

నిందితుడు మామిడి శ్రీనివాస్ పలు ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ఇదే వ్యాపారంలో ఉన్న నడిపెల్లి లక్ష్మీకాంతారావును క్రూరమైన హత్య చేసాడు, నేరపూరిత బెదిరింపులు వంటి నేరాలకు పాల్పడడం, చట్టానికి వ్యతిరేకంగా నడుచుకుంటూ, శాంతి భద్రతలకు విఘాతం కలిగించాడు. ఇతని చర్యలు చట్టానికి విరుద్ధంగా ఉండడం వల్ల, రామగుండం కమిషనరేట్ పరిధిలో సామాన్య ప్రజలపై, శాంతి సామరస్యాలపై ప్రతికూల ప్రభావం కలిగిస్తున్నాయి. కాఇవున నిందితునిపై రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధలో మూడు కేసులు నమోదు చేయడం జరిగింది. నేరస్తుని పై పీడి యాక్ట్ అమలు చేయుటకు కృషి చేసిన బెల్లంపల్లి ఏసిపి సదయ్య, మందమర్రి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మహేందర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ అశోక్‌లను సిపి అభినందించారు.

# వర్సిటీల్లో అవకతవకలపై విచారణ జరపాలి





ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న జెఎసి చైర్మన్ బట్టు శ్రీహరి, నవీన్‌యాదవ్ తదితరులు

- తెలంగాణ స్టూడెంట్స్ జెఎసి చైర్మన్ బట్టు శ్రీహరి

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేట్ యూనివర్సిటీల్లో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరపాలని తెలంగాణ స్టూడెంట్స్ జాయింట్ యాక్షన్ కమిటీ, ఉస్మానియా జెఎసి డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ బట్టు శ్రీహరి మాట్లాడుతూ జీవో 74ను అడ్డుపెట్టుకుని ప్రైవేట్ యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కాలేజీలు అవకతవకలకు పాల్పడుతున్నాయన్నారు. కన్వీనర్ కోటా ఇంజనీరింగ్ సీట్లను బ్లాక్ చేస్తూ లక్షల రూపాయలు డొనేషన్లు తీసుకుంటున్నా యని మండిపడ్డారు.

కళాశాలలకు 30శాతం బి క్యాటగిరీ, ఎన్ఆర్ఐ అడ్మిషన్లు భర్తీ చేసుకునే అధికారం ఉన్నప్పటికీ ,మిగిలిన 70శాతర్ కోటా సీట్లను,అడ్మిషన్లు పొందిన ఎస్సీ,ఎస్టీ బిసి ఇడబ్ల్యూ ఎస్ విద్యార్థులను తమ కళాశాలల్లో అడ్మిషన్లు క్యాన్సిల్ చేసుకునే విధంగా వత్తిడి తెస్తున్నారని ..విద్యార్థులు భయభ్రాంతులకు గురిచేస్తూ ఐఐటీ, జేఈఈ, లాస్ట్ ఫేజ్ వరకు వారిని బ్లాక్‌లో పెడుతున్నారన్నారు. అలాగే స్పాట్ అడ్మిషన్ల పేరిట ఇతర కోర్సుల్లో లక్షల డొనేషన్లు తీసుకుని అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు తీరణి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వం వెంటనే స్పందించిన అక్రమ మార్గంలో డబ్బులు వసూలు చేస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర హయ్యర్ ఎడ్యుకేషన్ సెక్రటరీకి వినతిపత్రం ఇచ్చినట్లు శ్రీహరి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఓయూ జేఏసి ప్రెసిడెంట్ నవీన్‌యాదవ్, శ్రీశైలంగౌడ్, బహుజన స్టూడెంట్స్ కత్తివీరన్న, తెలంగాణ విద్యార్థి పరిషత్ ప్రశాంత్, బూర శ్రీనివాస్‌గౌడ్, గడ్డం శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వైపాక్షిక సిరీస్ మ్యాచ్‌లు వదులుకోండి

## రాష్ట్ర సంఘాలకు బిసిసిఐ జైషా లేఖలు



**న్యూఢిల్లీ:** వన్డేప్రపంచకప్ మ్యాచ్‌ల ఆతిథ్యం దక్కకపోవడంతో నిరాశలో ఉన్న రాష్ట్ర క్రికెట్‌సంఘాల్ని బిసిసిఐ ఓదార్చే పనిలో పడింది. సొంతగడ్డపై టీమిండియా పాల్గొనే ద్వైపాక్షిక సిరీస్‌ల మ్యాచ్‌లను వదులుకోవాలని ప్రపంచకప్‌కు ఆతిథ్యమిస్తున్న పది రాష్ట్ర సంఘాలకు సూచించింది. 2023 ప్రపంచకప్ మ్యాచ్‌ల న్యాయబద్ధమైన కేటాయింపులకోసం బోర్డు సమావేశంలో ఒకపరిష్కారాన్ని సూచించా. వార్మప్ మ్యాచ్‌లకు ఆతిత్యం ఇస్తున్న అస్సాం కేరళలను కాకుండా మిగిలిన పది ప్రధాన వేదికలుప్రస్తుత సీజన్‌లో టీమిండియా ఆడే వన్డేలకు స్వచ్ఛందంగా వదులుకోవాలి. ప్రపపంచ కప్ ఆతిథ్యానికి దూరమైన రాష్ట్ర సంఘాలకు అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఈప్రతిపాదనచేస్తున్నామని, దీనికి ఏకగ్రీవ అంగీకారం మద్దతు లభించాయని రాష్ట్ర సంఘాలకు రాసిన లేఖలో బిసిసిఐ కార్యదర్శి జైషా పేర్కొన్నారు.

# చాహెల్‌పై ఓ కన్నేయండి!

## సెలక్టర్లకు గంగూలీ సూచనలు



**న్యూఢిల్లీ:** భారత్ వేదికగా జరిగే వన్డే వరల్డ్‌కప్‌కోసం సీనియర్ స్పిన్నర్‌యుజ్వేంద్రచాహల్ కీలకంగా మారతాడని బిసిసిఐ మాజీ చీఫ్ సౌరభ్ గంగూలీ పేర్కొన్నాడు. మణికట్టు స్పిన్నర్లు రవి బిష్ణోయ్, కుల్‌దీప్ యాదవ్‌లు ఉన్నారని, చాహల్ ఇటీవలి టోర్నమెంట్లలో ఆడటంలేదు. కానీ టి20 ఫార్మాట్ అయినా, వన్డేలైనా ఆతడి నుంచి మంచి నిలకడైన ప్రదర్శన ఉంటుందని, అందువల్లప్రపంచకప్ టోర్నీకి ఆతడిపైనా దృష్టిసారించాలని గంగూలీ పేర్కొన్నాడు. స్వదేశంలో టోర్నీ జరుగుతున్నందున సేనా దేశాలు మణికట్టు స్పిన్నర్లను ఎదుర్కొనడంలో ఇబ్బందిపడతాయని దాదా అన్నారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికాలతో ఇలాంటిపరిస్థితుల్లో ఆడేటపుడు మణికట్టు స్పిన్నర్లు బాగా రాణిస్తారని, 2011లో పియూష్ చావ్లా బాగా బౌలింగ్‌చేసాడని గంగూలీ గుర్తుచేసాడు. ఇక స్పిన్నర్లు చెలరేగిన సమయాల్లో భారత్ ఎక్కువ విజయాలను నమోదుచేసిందని దాదా విశ్లేషించాడు.

2007లో దక్షిణాఫ్రికాకువెళ్లినపుడు ఫాస్ట్‌బౌలర్లతోపాటు మణికట్టు స్పిన్నర్లు బాగారాణించారని, భారత్‌లోనిపరిస్థితులనుచూస్తే మణికట్టు స్పిన్నర్ జట్టులో ఉండటం ఎంతోకీలకమని అన్నాడు. ఇప్పటికేఐసిసి షెడ్యూలు విడుదలచేసింది. చెన్నైలో టీమిండియా అక్టోబరు 8వ తేదీ ఆస్ట్రేలియాతోమ్యాచ్‌తో తన ప్రపంచకప్ పోరును ప్రారంభించనున్నది.





# యాషెస్‌లో ఆసీస్‌కు నాథన్ షాక్!

**లండన్:** యాషెస్ రెండోటెస్టులో పీల్డింగ్‌చేస్తూ గాయపడిన ఆస్ట్రేలియా ప్రధాన స్పిన్నర్ నాథన్ లియాన్ గాయం కారణంగా సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. లార్డ్స్ వేదికగా జరిగిన రెండోటెస్టు రెండోరోజు పీల్డింగ్‌చేస్తూ గాయపడ్డాడు. బంతిని ఆపేక్రమంలో ఆతని కాలి పిక్క కండరాలు పట్టేశాయి. అప్పుడు ఫిజియోల సాయంతో మైదానాన్ని వీడిన లియాన్‌మరుసటిరోజు స్టాండ్స్ సాయంతో నడుస్తూకని పించాడు. కానీ ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌లో కుంటుతూనే వచ్చాడు. బ్రాడ్ బౌలింగ్‌లో ఒక ఫోర్ కొట్టాడు. అనంతరం అదే స్కోరు వద్ద ఔట్ అయ్యాడు. తీవ్ర గాయంతో బ్యాటింగ్‌చేసి ప్రశంసలు కూడా అందుకున్నాడు. గాయంతీవ్రత వల్ల యాషెస్ సిరీస్‌లోని చివరి మూడు టెస్టులు ఆడటంలేదని ఆసీస్ కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ తెలిపాడు. గాయం నుంచి కోలుకునేందుకు కనీసం రెండునెలలు సమయం పడుతుందని వైద్యులు చెప్పడంతో క్రికెట్ ఆస్ట్రేలియా ఆతడికి రెస్ట్ ఇచ్చింది. పేస్‌కు అనుకూలంగా ఉండే పిచ్‌లపై కూడా ప్రభావవంతంగా బౌలింగ్‌చేయడం లైయాన్‌ప్రత్యేకత. అందుకే ఆస్ట్రేలియా 2013నుంచి ఆడిన ప్రతి టెస్టులోనూ లైయాన్ ఆడాడు. యాషెస్ రెండో టెస్టులో బరిలోకి దిగడంద్వారా టెస్టుల్లో వరుసగా 100 టెస్టులు ఆడిన ఆటగాడిగా రికార్డుసాధించాడు. ఇప్పటికే ఐదుగురు ఇలా వంద టెస్టులు ఆడగా లైయాన్ ఆరో ఆటగాడిగానిలిచాడు. అంతా బ్యాటర్లే అయినా లైయాన్ ఒక్కడే బౌలర్. బౌలింగ్‌తోనేకాకుండా బ్యాటర్‌గా కూడా కీలకపాత్ర పోషించాడు. యాషెస్ తొలిటెస్టులో నాలుగు వికెట్లు తీసి కమిన్స్‌తో కలిసి 55 పరుగులు జోడించి జట్టు విజయానికి కీలకం అయ్యాడు. ఇప్పటికే యాషెస్‌లో ఆస్ట్రేలియా రెండుటెస్టుల్లో గెలిచింది. 2-0 ఆధిక్యంలో కొనసాగుతోంది. జులై ఆరవ తేదీనుంచి లీడ్స్‌లోని హెడింగ్లే వేదికగా మూడో టెస్టుప్రారంభం కానుంది.



# ఆసీస్‌క్రికెటర్లకు లార్డ్స్‌ఎంసిసి క్షమాపణ

**లండన్:** లార్డ్స్ వేదికగా ఇంగ్లండ్‌ఆసీస్‌లమధ్య జరిగిన రెండో టెస్టులో విజయం కన్నా బెయిర్‌స్టో ఔట్ వివాదం ఎక్కువ హైలైట్ అయింది. ఆసీస్‌జట్టుకు నేరుగా గెలవడం చేతకాక ఇలా చీటింగ్‌చేసి గెలవాలని చూసిందంటూ ఇంగ్లండ్ ఫ్యాన్స్ మండిపడుతున్నారు. నిజానికి బెయిర్‌స్టో ఔట్ సరైనదే. బంతి డెడ్‌కాకముందే క్రీజులోనుంచి బయటికి వెళ్లి మాట్లాడటం తప్పు ఇదే అదనుగా భావించినఅలెక్స్ క్యారీ వికెట్లవైపు బంతిని వేసి తన కర్తవ్యాన్ని పూర్తిచేసారు. దీన్ని క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని ఆసీస్‌టీమ్‌పై ఎంసిసి సభ్యులుకూడా ఆసీస్ ప్లేయర్లను బూతులు తిట్టారు. వీరితో ఉస్మాన్‌ఖవాజా, డేవిడ్ వార్నర్ వాగ్వాదానికి దిగారు. సాధారణంగా ఇతర వేదికలకంటే లార్డ్స్‌లో లాంగ్‌రూమ్‌పేరుతో ఎంసిసి సభ్యులకోసం ఒక లాంగ్‌రూమ్ ఉంటుంది. ఇందులో మెర్లీబోన్‌క్రికెట్‌క్లబ్, మిడిల్‌సెక్స్ కౌంటీక్రికెట్‌క్లబ్ సభ్యులకు మాత్రమే ఎంట్రీ ఉంటుంది. వీళ్ల వివిఐపిల హోదాల లాంగ్‌రూమ్‌లో కూర్చుని మ్యాచ్ చూస్తారు. రెండుజట్లు సభ్యులు వీరిమీదుగానే డ్రెస్సింగ్‌రూమ్‌కు వెళ్లాలి. అక్కడే ఉన్న కొందరు ఉస్మాన్ ఖవాజాతో గొడవపడ్డారు. అక్కడే ఉన్న సెక్యూరిటీ ప్రతినిధులను వారించాల్సిందిపోయి ఉస్మాన్‌ఖవాజాను బలవంతంగాతోసేసారు. తర్వాత వార్నర్‌ను కూడా టార్గెట్‌చేయడంతో ఆతడుసైతం తగ్గకుండా వాదించాడు. దీనితో సెక్యూరిటీ వార్నర్‌ను కూడా బలవంతంగా అక్కడినుంచి పంపించేశాడు. ఈసంఘటనను సీరియస్‌గా తీసుకున్న ఎంసిసి ఆస్ట్రేలియా జట్టుకు క్షమాపణలు కోరుతూ బహిరంగ లేఖ విడుదలచేసింది. ఆస్ట్రేలియా క్రికెట్‌కు ఉస్మాన్‌కవాజా, వార్నర్‌లకు క్షమాపణలు అమర్యాదగా ప్రవర్తించిన సభ్యులపై చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే దురుసుగా ప్రవర్తించిన ముగ్గురిపై సస్పెన్షన్‌వేటు వేసామని, గ్రౌండ్‌లో జరిగిన అంశాన్ని నిలదీసే అధికారం బయటివారికి లేదని, అది వారికి సంబంధంలేని అంశమని లార్డ్స్ ఎంసిసి ప్రకటన విడుదలచేయడంతో వివాదం సద్దుమణిగింది.

# ఐసిసి ఆపోస్టు తొలగించాలి!

## యూనివర్సల్ బాస్ క్రిస్‌గేల్ డిమాండ్



**న్యూఢిల్లీ:** రెండుసార్లు ఛాంపియన్ ఆటతోక్రికెట్‌ప్రపంచాన్ని శాసించిన వెస్టిండీస్ టీమ్‌ప్రస్తుతం ప్రపంచకప్‌కు అర్హత సాధించలేదు. సరికదా పసికూన చేతిలో ఓడి ఇంటికి పోయింది. ఈ టోర్నీలో వెస్టిండీస్ లేకపోవడంపై అనేకమంది అభిమానులు ఆవేదన వ్యక్తంచేసారు. ఐసిసి కూడా వెస్టిండీస్ టీమ్ ఆటగాళ్ల ఆవేదనను తెలుపుతూ ఇన్‌స్టాలో ఓరీల్‌షేర్‌చేసింది. వెస్టిండీస్ టీమ్ ప్లేయర్లు, మాజీ ప్లేయర్లు తీవ్రబాధను వ్యక్తంచేస్తూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ వీడియోపై స్పందించిన వెస్టిండీస్ దిగ్గజ ప్లేయర్ క్రిస్‌గేల్ ఈపోస్టును తొలగించాలని ఐసిసిని కోరాడు. వెస్టిండీస్‌పతనానికి ఆర్థిక సంక్షోభం కూడా కారణమని జట్టు దిగ్గజ క్రికెటర్ ఇయాన్‌బిషప్ అన్నాడు. ఆజట్టులోని ఆటగాళ్ల క్రికెట్‌లోకి రాకముందే పతనం ప్రారంభం అయిందన్నాడు. ప్రస్తుత జట్టుక్రికెట్‌ఆరంభించకముందే వెస్టిండీస్ పతనం మొదలైంది. దాదాపుపదేళ్లుగా మాజట్టు వన్డేల్లో పెద్దజట్లపై సరైన ప్రదర్శన చేయలేదని అన్నాడు. టి20ల్లో మాత్రమే రెండుసార్లుప్రపంచ ఛాంపియన్లు అయాం. తర్వాత ఇంకా మెరుపులు లేవు. పతనం వేగంగా సాగింది. ప్రస్తుత విండీస్‌కు ఇంతకుమించి ప్రదర్శనచేసే సత్తా ఉందని నమ్ముతున్నా. కోచ్‌లు, కెప్టెన్‌లు మారారు. వారికి కుదురుకునే సమయం ఇవ్వాలి. తక్కువ వనరులతోనే జింబాబ్వే అదరగొడుతుంటే వెస్టిండీస్‌ఎందుకు మెరుగవ్వదు అని బిషప్‌ప్రశ్నించాడు.

# కొత్తరూపంలో హాకీ ఇండియా లీగ్

**న్యూఢిల్లీ:** హాకీ ఇండియా లీగ్‌ను తిరిగి కొత్తరూపంలో తీసుకొచ్చేందుకు హాకీ ఇండియా కృషిచేస్తోంది. ఈసారి పురుషులతోపాటు మహిళలకు కూడా మ్యాచ్‌లునిర్వహించేందుకు సిద్ధం అవుతోంది. 2024 చివరిలో లేదా 2025 ఆరంభంలో ఈలీగ్‌ను ప్రారంబించే అవకాశం ఉంది. ఆర్థిక సమసనయలు, ఫ్రాంచైజీ యజమానులనుంచి సహకారం లేకపోవడంతో 2017లో హెచ్‌ఐఎల్‌ను ఆపేసారు. ఇపడు దిలీప్ టిర్కీ సారథ్యంలోని హాకీ ఇండియా ద్వారాయువ ఆటగాళ్లకుప్రోత్సాహాన్ని అందించి దేశంలో హాకీ పునరుజ్జీవం దిశగా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈక్రమంలోనే హాకి ఇండియా లీగ్‌నిర్వహించేందుకు వచ్చే ఏడాది కొంతసమయం కేటాయించాలని అంతర్జాతీయ హాకీ సమఖ్యను హెచ్‌ఐ కోరింది. హెచ్‌ఐఎల్‌నిర్వహణకోసం వచ్చే ఏడాది ఒలింపిక్స్ తర్వాత లేదా 2025 జనవరిలో కొంత కాలవ్యవధినివ్వాలని కోరామని దీనిపై ఫెడరేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ హాకీనుంచి అధికారిక వివరణకోసం చూస్తున్నట్లు దిలీప్ అన్నాడు. పురుషులతోపాటు మహిళలకు కూడా లీగ్‌నిర్వహించాలనుకుంటున్నట్లు పురుషుల్లో ఎనిమిది, మహిలల్లో నాలుగు జట్లు ఉంటాయని, దేశంలోని యువ హాకీ ప్లేయర్లకు కావాల్సిన ప్రోత్సాహాన్ని ఈ లీగ్‌అందిస్తుందని అన్నాడు. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఆటగాళ్లు అందరూ ఈ లీగ్‌లో ఆడే అవకాశం ఉంది. 2013లో జరిగిన హాకీ ఇండియా లీగ్‌లో ఆరుజట్లు పోటీకి దిగాయి.

# పాక్‌లో జాక్‌మా ఆకస్మిక పర్యటన..

**ఇస్లామాబాద్,జులై 3:** చైనా పాలక వర్గాన్ని విమర్శించి ప్రభుత్వ ఆగ్రహానికి గురైన అలీబాబా సంస్థల వ్యవస్థాపకుడు జాక్ మా పలు దేశాల్లో ఆకస్మిక పర్యటనలు చేస్తున్నారు. తాజాగా ఆయన పాకిస్థాన్‌లో ప్రత్యక్షమయ్యారు. ఈ మేరకు పాక్ కథనం వెల్లడించింది. అయితే పర్యటన వివరాలు గోప్యంగా ఉండడంతో అనేక ఊహాగానాలు వస్తున్నాయి. బోర్డ్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ మాజీ ఛైర్మన్ మహమ్మద్ అజ్బర్ అహ్సన్ ఈ పర్యటనను ధ్రువీకరించినట్లు కూడా వెల్లడించాయి. జూన్ 29న జాక్‌మా లాహోర్ వచ్చారని, 23గంటల పాటు అక్కడ ఉన్నారని చెప్పారు. ఆ సమయంలో ఆయన ప్రభుత్వ అధికారులు, మీడియాతో ఎటువంటి సంభాషణ జరపలేదు. ఒక ప్రైవేట్ ప్రాంతంలో బస చేసిన ఆయన, జూన్ 30న తిరిగి వెళ్లిపోయారు. ఆ పర్యటన వేళ జాక్ మా వెంట ఏడుగురు వ్యాపారవేత్తలు ఉన్నట్లు సమాచారం. ఆయన నేపాల్ నుంచి పాకి స్థాన్ చేరుకున్నారని సమాచారం. ఈ పర్య టనతో పలు ఊహాగానాలు మొదలయ్యాయి. వారు పాక్‌లో వ్యాపార అవకాశాలను అన్వేషించినట్లు తెలుస్తోంది. అలాగే ట్రేడ్‌సెంటర్‌లో సందర్శన, ప్రముఖ వ్యాపారవేత్తలో సమావేశాలు నిర్వహించారు. అయితే ఏమైనా ఒప్పందాలు జరిగాయా? అనే విషయం మాత్రం బయటకు రాలేదు. ఈ ఆకస్మిక రాక వివరాలు గోప్యంగా ఉన్నప్పటికీ, రానున్న రోజుల్లో పాకిస్థాన్‌కు ఇది సానుకూల ఫలితాలను ఇస్తుందని అహ్సన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది పూర్తిగా వ్యక్తిగత పర్యటన అని, దీని గురించి చైనా దౌత్యకార్యాలయానికి కూడా సమాచారం లేనట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ ప్రభుత్వం జాక్‌మాతో సమావేశాలు జరిపి, ఆయనకున్న అనుభవాన్ని దేశ ప్రగతి కోసం ఉపయోగించుకోవాలనే అభిప్రాయాలు వ్యక్తంఅయ్యాయి. అలీబాబాగ్రూప్‌ను స్థాపించి అపరకుబేరుడిగా ఎదిగినజాక్‌మా, 2020లో అక్కడి ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించి చిక్కుల్లోపడ్డారు. తర్వాత ప్రభుత్వం యాంట్‌గ్రూప్‌పై చర్యలు చేపట్టింది. కొన్ని నెలల పాటు బాహ్య ప్రపంచానికి ఆయన కనిపించలేదు. దీంతో 2021 చివర్లో ఆయన చైనాకువీడారు. ఆతర్వాత జాక్‌మా బహిరంగంగా కనిపించిన సందర్భాలు అరుదు. జపాన్, ఆస్ట్రేలియా,థాయ్‌లాండ్ వంటి దేశాల్లో ఉన్నట్లు ఫోటోలు మాత్రం దర్శనమిచ్చాయి. దాదాపు ఏడాదిన్న తర్వాత మార్చిలో జాక్‌మా గతనెలలో చైనాకు తిరిగి వచ్చారు.



# మళ్లీ ధరలు పెంచిన టాటా మోటార్స్

**ముంబై, జులై 3:** కార్ల దిగ్గజం టాటామోటార్స్ మరోసారి కస్టమర్లకు షాకిచ్చింది. ఇప్పటికే పలుమార్లు తన వాహనాల ధరలను పెంచిన సంస్థ తాజాగా మరోసారి ధరల పెంపును ప్రకటించింది. అన్ని మోడళ్ల కార్ల ధరలను పెంచుతున్నట్లు సోమవారం ప్రకటించింది. అన్నిమోడళ్ల, వేరియంట్లపై సగటు 0.6 శాతం ధరల భారం ఉంటుందని టాటా మోటార్స్ వెల్లడించింది. దీంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల ధరలు కూడా పెరగనున్నాయి. ఇన్‌పుట్ ఖర్చుల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అన్ని కార్లు, ఎస్‌యువిల ధరలు జులై 17 నుంచి వాహనాల ధరలను పెంచుతున్నట్లు వెల్లడించింది. ధరల భారం లేకుండా ఉండాలంటే ఈ తేదీలోపు కొనుగోలు చేయవచ్చు. అలాగే జులై 16 లోపు చేసుకును బుకింగ్స్‌పై, 2023 జులై 31 వరకు అయ్యే డెలివరీలపై ధరల పెంపు భారం ఉండదని కూడా కంపెనీ స్పష్టం చేసింది. టాటా నెక్సాన్, టాటా పంచ్, టాటా హారియర్, టాటా సఫారీ, టాటా ఆల్ట్రోజ్ వంటి మోడల్స్ పాపులర్ మోడల్స్‌గా ఉన్నాయి. నెక్సాన్ ఈవీ, టియాగో ఈవీ, టిగోర్ ఈవీ అమ్మకాలతో ఈవీ సెగ్మెంట్‌లో టాప్‌లో ఉన్న విషయం విదితమే. కాగా 2022-23 మొదటి త్రైమాసికంలో టాటామోటార్స్ 2,31,248 యూనిట్లతో పోలిస్తే 2023-24 తొలి త్రైమాసికంలో 2,26,245 వాహన విక్రయాలను నమోదు చేసింది. జూన్ 2023 నెల దేశీయ అమ్మకాలపరంగా, టాటా మోటార్స్ 80,383 యూనిట్లను విక్రయించింది. ఇది గత యేడాది జూన్ అమ్మకాల కంటే 79,606 వద్ద స్వల్పంగా ఎక్కువ. దేశీయ విపణిలో పివిల పరంగా మొత్తం విక్రయాలపరంగా, జూన్ 2022లో 45,197 యూనిట్లతో పోలిస్తే జూన్ 2023లో టాటా మోటార్స్ 47,235 యూనిట్లను విక్రయించింది.




# తయారీ రంగం మందగమనం!



**న్యూఢిల్లీ, జులై 3:** భారత తయారీ పరిశ్రమ ఈ యేడాది జూన్‌లో రెండో అత్యధిక వృద్ధి రేటును నమోదుచేసింది. అయితే అంతకుముందు మే నెల కంటే కొంచెం నెమ్మదించిందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా మాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) తెలిపింది. గత నెల గ్లోబల్ మార్కెట్లలో అధిక ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఉండడంతో పిఎంఐ సూచి 58.7 పాయింట్లకు పడిపోయింది. అయితే దేశీయ వస్తువులకు ఉన్న బలమైన డిమాండ్ కారణంగా పిఎంఐ సూచి అధికంగా ఉందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ వెల్లడించింది. దాంతో వరుస 24 నెలల నుంచి పిఎంఐ సూచి 50 పాయింట్ల కంటే ఎగువన నమోదవుతూ వచ్చింది. పిఎంఐ సూచి 50 పాయింట్ల ఎగువన ఉంటే ఆ రంగంలో వృద్ధి గానూ దానికి దిగువన ఉంటే వృద్ధి క్షీణతగానూ పరిగణిస్తారు. జూన్‌లో పెరిగిన అమ్మకాలకు తగినట్లుగా కంపెనీలు ఉత్పత్తిని పెంచాయి. సరఫరా కూడా మెరుగ్గా ఉంది. దానివల్లే గత యేడాదిన్నర కాలంలో అత్యంత వేగవంతమైన వృద్ధిగా జూన్ నెల పిఎంఐ సూచి నమోదైందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా ఎకనమిక్ అసోసియేట్ డైరెక్టర్ పొలియాన డి లిమా అన్నారు. సమీక్షించిన నెలలో కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి బాగా పెరిగింది. అంతేకాకుండా వరుసగా 15వ నెలలో విదేశీ డిమాండ్ పుంజుకుందని పొలియాన డి లిమా పేర్కొన్నారు.

# రష్యా క్రూడ్ దిగుమతులు ఆల్‌టైమ్ రికార్డు

**న్యూఢిల్లీ, జులై 3:** దేశంలోకి రష్యా ముడి చమురు దిగుమతులు రికార్డు స్థాయికి చేరాయి. గడచిన కొన్ని నెలలుగా దిగుమతులను అంతకంతకూ పెంచుకుంటూ వస్తున్న భారత్ జూన్‌లోనూ ఆ ఒరవడిని కొనసాగించింది. ఏకంగా రోజుకు 2.2మిలియన్ బ్యారెళ్ల చమురును భారత్ దిగుమతి చేసుకున్నట్లు ఓ నివేదిక వెల్లడించింది. యేళ్లుగా మధ్యప్రాచ్య దేశాల నుంచే భారత్ ఎక్కువగా చమురును దిగుమతి చేసుకునేది. ఉక్రెయిన్‌పై యుద్ధం అనంతరం చౌక ధరకే చమురును విక్రయించడం మొదలుపెట్టాక రష్యా నుంచి భారత్ తన దిగుమతులను పెంచుకుంటూ వస్తోంది. దేశంలోకి చమురు దిగుమతుల్లో ఒకప్పుడు 2శాతంగా ఉన్న రష్యా వాటా మే నెలలో 46శాతానికి చేరింది. తాజాగా జూన్‌నెలలో సౌదీ అరేబియా, ఇరాక్ దేశాలు భారత్‌కు చేసే ఎగుమతుల కంటే రష్యా క్రూడాయిల్ ఎగుమతులే అధికం కావడం విశేషం. ఇప్పటికే రష్యా నుంచి క్రూడాయిల్ దిగుమతులు పీక్‌కు చేరిన నేపథ్యంలో ఇంతకుమించి పెరగకపోవచ్చని విశ్లేషకులు చెబుతున్నారు. దీనికి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అడ్డంకులతో పాటు ఇతర చమురు సరఫరా దేశాలతోనూ మంచి సంబంధాలు కొనసాగించడమూ కారణమని అంటున్నారు. రష్యా చమురు సప్లయ్ తగ్గుముఖం పట్టడం వల్ల వచ్చే నెల దిగుమతులు తగ్గే అవకాశం ఉందనీ భావిస్తున్నారు. రష్యా క్రూడాయిల్ కొనుగోలు చేస్తున్న సంస్థల్లో ప్రభుత్వ రంగ సంస్థ ఇండియా ఆయిల్ కార్పొరేషన్ అగ్రస్థానంలోఉండగా, ఆ తర్వాత స్థానంలో రిలయన్స్ ఉందని తెలిపింది.




# టాప్‌గేర్‌లో విద్యుత్ వాహన రంగం

**న్యూఢిల్లీ, జులై 3:** రానున్న సంవత్సరాల్లో దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం అత్యంత వేగవంతంగా పెరుగుతుందని ఒక నివేదిక నివేదించింది. ప్రభుత్వం నుంచి లభిస్తున్న మద్దతుతో పాటు మెరుగైన ఛార్జింగ్ సదుపాయాలు, క్లీన్ అండ్ సస్టైనబుల్ మొబిలిటీ పరిష్కారాలకు మారడానికి వినియోగదారులు సానుకూలంగా ఉండడం ద్వారా ఈవీల వృద్ధి గణనీయంగా ఉంటుందని ప్రముఖ ఆటో పరికరాల తయారీ సంస్థ రానె బ్రేక్ లైనింగ్ ఓ ప్రకటనలో వెల్లడించింది. అంతేకాకుండా ఇటీవల కేంద్రం తీసుకొచ్చిన పాత వాహనాల స్క్రాప్ చేసే కార్యక్రమం మొత్తం వాహన పరిశ్రమ వృద్ధికి సహాయపడనుంది. ఇదే సమయంలో దిగుమతి చేసుకున్న పరికరాలపై ఆధారపడడాన్ని తగ్గించడం, దేశీయ సరఫరాను పటిష్టం చేయడంపై పరిశ్రమ దృష్టిసారించగలిగితే వృద్ధి ఊపందుకుంటుందని కంపెనీ అభిప్రాయపడింది. అలాగే భారత్‌ను గ్లోబల్ ఆటో కాంపోనెంట్ తయారీ హబ్‌గా మార్చేందుకు టెక్నాలజీపై పెట్టుబడులు పెట్టడం, తయారీ, తయారీయేతర కార్యకలాపాలను పూర్తిగా డిజిటలైజ్ చేసేందుకు కృషి చేయాలని కంపెనీ వివరించింది. ఇక ఇటీవల అమల్లోకి వచ్చిన బిఎస్6 ఉద్గార నిబంధనల రెండవ దశ వల్ల వాహనాల ధరలు పెరిగాయి. ప్రపంచ మాంద్యం, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల మధ్య పరిశ్రమపై ఈ పరిణామం కొత్త ఒత్తిడిని కలిగించినప్పటికీ, వృద్ధి కొనసాగుతుందని కూడా రానె బ్రేక్ లైనింగ్ పేర్కొంది.



# వాణిజ్యం

## సరికొత్త గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, జులై 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్లతో దేశీయ స్టాక్ సూచీలు సరికొత్త రికార్డులను తిరగరాస్తున్నాయి. మరోసారి సూచీలు సరికొత్త జీవన కాల గరిష్టాలను చేరాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా స్టీల్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు వరుసగా నాలుగో ట్రేడింగ్ సెషన్‌లోనూ దూసుకెళ్లాయి. చివరికి సెన్సెక్స్ 486.49 పాయింట్లు పెరిగి 65,205.05 పాయింట్ల నిలిచింది. నిఫ్టీ కూడా 133.50 పాయింట్లు పెరిగి 19,322.55 పాయింట్ల వద్ద స్థిరపడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటిసి, బజాజ్ ఫైనాన్స్, ఎస్‌బిఐ వంటి షేర్లు ప్రధానంగా రాణించాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, మారుతి సుజుకీ, ఎల్‌అండ్‌టి, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.95 వద్ద నిలిచింది.

## 792 బిలియన్ డాలర్లకు యాప్ ఎకానమీ!

**న్యూఢిల్లీ, జులై 3:** దేశీయంగా యాప్ ఎకానమీ 2030 నాటికి 792 బిలియన్ డాలర్లకు చేరనుంది. తద్వారా స్థూల దేశీయోత్పత్తిలో 12శాతం వాటాను దక్కించుకోనుంది. బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం (బిఐఎఫ్) రూపొందించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. బిఐఎఫ్ తరపున ఐసిఆర్ఐఇఆర్ సీనియర్ విజిటింగ్ ప్రొఫెసర్ రేఖా జైన్, ఐఐఎం అహ్మదాబాద్ ప్రొఫెసర్లు విశ్వనాథ్ పింగళి, అంకుర్ సిన్హా దీన్ని తయారు చేశారు. మొబైల్ అప్లికేషన్ల చుట్టూ తిరిగే యాప్‌ల అభివృద్ధి, ఇన్-యాప్ కొనుగోళ్లు, సబ్‌స్క్రిప్షన్లు, ప్రకటనలు మొదలైన వాటి వ్యవస్థను యాప్ ఎకానమీగా నివేదిక వివరించింది. దీని ప్రకారం ప్రస్తుతం జిడిపి 3,820 బిలియన్ డాలర్లుగా ఉండగా యాప్ ఎకానమీ 145 బిలియన్ డాలర్లుగా ఉంది. జిడిపి 6,590 బిలియన్ డాలర్లకు చేరినప్పుడు ఇది 791.98 బిలియన్ డాలర్లకు చేరనుంది. జిడిపి వృద్ధి కన్నా నాలుగు రెట్లు అధికంగా యాప్ ఎకానమీ 32శాతం స్థాయిలో వృద్ధి చెందనుందని జైన్ తెలిపారు. స్మార్ట్‌ఫోన్ యూజర్ల పెరుగుదల, ఎకానమీ వృద్ధి ఇందుకు దోహదపడగలదని వివరించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.